జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528

రంగారెడ్డి | శనివారం 16 ఆగస్టు 2025 | సంపుటి : 15 | సంచిక : 264 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్నిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## దేశానికి రక్షణగా.. శ్రీకృష్ణుడి స్ఫూర్తితో

# 'మిషన్ సుదర్శన్ చక్ర'



- భారత్‌ను రక్షించేందుకు సుదర్శన్ చక్ర సిద్ధం
- వచ్చే పదేళ్లలో దేశీయ సాంకేతికతతో అభివృద్ధి చేయనున్న ఈ వ్యవస్థ కీలక ప్రదేశాలను కాపాడనుంది
- ప్రతి పౌరుడు దీని కింద సురక్షితంగా ఉన్నట్లు భావిస్తారని ప్రధాని భరోసా
- ప్రస్తుత కాలంలో దేశంలోని కీలకమైన మౌలిక వసతులను ముప్పు నుంచి రక్షించాల్సిన అవసరం ఉంది
- దేశంలో సాంకేతికత అభివృద్ధి విదేశాలపై ఆధారపడటాన్ని గణనీయంగా తగ్గిస్తోంది
- మహాభారతంలోని శ్రీ కృష్ణుడి స్ఫూర్తితో ఈ నిర్ణయం
- జీఎస్టీలో కొత్త తరం సంస్కరణలు
- త్వరలో మేడ్ ఇన్ ఇండియా చిప్‌లు
- ఒకప్పుడు తిండిగింజల కోసం..
- అణు ఇంధనంలో ప్రైవేటు పెట్టుబడులు

మహాభారతంలో శ్రీకృష్ణుడి స్ఫూర్తితో ఎలాంటి ముప్పునుంచైనా దేశాన్ని రక్షించేందుకు వీలుగా మిషన్ సుదర్శన్ చక్రను అనే ఆధునిక ఆయుధ వ్యవస్థను అందుబాటులోకి తెస్తున్నట్లు ప్రధాని మోదీ ప్రకటించారు. 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్ని పురస్కరించుకుని ప్రధాని మోదీ ఎర్రకోట వేదికగా 103 నిమిషాల పాటు సుదీర్ఘ ప్రసంగం చేశారు. ఈ ప్రసంగంలో .. రాబోయే పదేళ్లలో అంటే 2035 నాటికి, దేశ భద్రత కోసం రక్షణా కవచాన్ని అందుబాటులోకి తేనున్నాం. అందుకే శ్రీకృష్ణుడి స్ఫూర్తితో సుదర్శన చక్ర మార్గాన్ని ఎంచుకున్నట్లు చెప్పారు. ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు సుదర్శన్ చక్ర ఆయుధ వ్యవస్థ 2035 నాటికి అభివృద్ధి అవుతుంది. మిషన్ సుదర్శన్ చక్ర దేశ రక్షణలో కీలక పాత్ర పోషించనుంది. రైల్వే స్టేషన్లు, ఆసుపత్రులు ప్రార్ధనా స్థలాలు సహా దేశవ్యాప్తంగా ఉన్న అన్ని కీలక ప్రదేశాలను సురక్షితంగా ఉంచేలా మిషన్ సుదర్శన చక్ర కీలక పాత్ర పోషించనున్నట్లు తెలిపారు.

2



## ఏపీ రాజ్‌భవన్‌లో ఆహ్లాదకరంగా

# ఎట్ హోం

### హాజరైన చంద్రబాబు, మంత్రులు



**విజయవాడ**

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం సాయంత్రం విజయవాడలోని ఏపీ రాజ్‌భవన్‌లో ఎట్ హోం కార్యక్రమం ఆహ్లాదకర వాతావరణంలో జరిగింది. గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ తేనీటి విందు ఇచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఆయన సతీమణి భువనేశ్వరి సహా పలువురు ప్రముఖులు హాజరయ్యారు. రాష్ట్ర హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ధీరజ్‌సింగ్ ఠాకుర్, హైకోర్టు న్యాయమూర్తులు, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, పలువురు మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, సీఎస్ విజయానంద్, డీజీపీ హరీశ్ కుమార్ గుప్తా, ఇతర సీనియర్ అధికారులు, 'పద్మ' పురస్కార గ్రహీతలు, వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సులో మహిళలకు

# ఉచిత ప్రయాణం



- ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- సీఎంతో సహా పవన్ కళ్యాణ్, లోకేష్ బస్సులో ప్రయాణం
- మహిళలతో మాటా మంతి

**అమరావతి**

ఎన్నికల హామీలో భాగంగా మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ పథకాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎంతో సహా డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేష్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు పై.వి. ఎన్. - మిగతా3లో



## మేఘ విస్ఫోటం.. శిథిలాల కింద 500 మందికి పైనే

- "కిశ్త్వాడ్‌లో చోటుచేసుకున్న క్లౌడ్ బరస్ట్‌లో 500 మందికి పైగా శిథిలాల కింద చిక్కుకున్నట్లు భావిస్తున్నా
- కొందరు అధికారులు ఈ సంఖ్య 1000 దాటొచ్చని చెబుతున్నారు.
- ఎంతో విలువైన ప్రాణాలను కాపాడేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయి
- అధికార నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ అధినేత ఫరూక్ అబ్దుల్లా

## సూపర్ సిక్స్..

# సూపర్ హిట్

- ఏపీ బ్రాండ్‌ను పునరుద్ధరించటమే ప్రభుత్వ ఆశయం
- కూటమి ప్రభుత్వంలో సంక్షేమానికి సాటి లేదు
- అభివృద్ధికి అడ్డులేదు... సుపరిపాలనకు పోటీ లేదు
- 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించిన సీఎం



**అమరావతి**

ఏపీ బ్రాండ్‌ను పునరుద్ధరించటమే కూటమి ప్రభుత్వ ఆశయం అని సీఎం చంద్రబాబు నాయుడు వెల్లడించారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా శుక్రవారం విజయవాడ ఇందిరాగాంధీ స్టేడియంలో సీఎం చంద్రబాబు జాతీయ జెండాను ఎగురవేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. 79వ స్వాతంత్ర్య వేడుకలు జరుపుకుంటున్న శుభ సందర్భంగా భారతీయులకు, ప్రపంచంలోని తెలుగు వారికి, రాష్ట్ర ప్రజలకు శుభాకాంక్షలు. స్వాతంత్ర్యం పొందిన 8 దశాబ్దాల కాలంలో దేశంలో అనేక మార్పులు జరిగాయి. ఇదే సమయంలో ఆంధ్రప్రదేశ్ కూడా అనేక ఎత్తుపల్లాలను చూసింది. 2014లో రాష్ట్ర విభజనతో రెండు తెలుగు రాష్ట్రాలు ఏర్పడ్డాయి. ఇలా ప్రతిసారీ కొత్త సవాళ్లతో రాష్ట్ర ప్రయాణం సాగింది. 2024 ఎన్నికల్లో 'ప్రజలు గెలవాలి- రాష్ట్రం నిలవాలి' అనే ఎన్డీయే నినాదాన్ని ప్రజలు నమ్మి చారిత్రాత్మకమైన - మిగతా3లో



## ధర్మస్థళ పుణ్యక్షేత్ర ప్రతిష్టను దెబ్బతీసేందుకు కుట్ర

- ధర్మస్థళ తవ్వకాలపై శివకుమార్ సంచలన వ్యాఖ్యలు
- త్వరలోనే నిజం నిలకడ మీద తెలుస్తుంది
- "నేను ఇప్పటికీ ధర్మస్థళ మంజునాథస్వామి భక్తుడినే
- ధర్మస్థల వీరేంద్రహెగ్డే చేసిన సేవలను గౌరవిస్తాం

## ప్రజాస్వామ్యాన్ని న్యాయవ్యవస్థే రక్షిస్తుందని

# జగన్ నమ్ముతున్నారు

- చాలా రాజకీయ పార్టీల్లో జవాబుదారీతనం తగ్గుతోంది
- జగన్ విలువలు విశ్వసనీయత కలిగిన వ్యక్తి
- ప్రజల కోసం పరితపించే వ్యక్తి.
- ఈవీఎంలతో మోసం చేసి గెలుపు సాధించారు
- గత ఎన్నికల్లో 12.5 శాతం ఓట్లు ఎలా పెరిగాయో ఎవరూ సమాధానం చెప్పటం లేదు.



**తాడేపల్లి**

వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జాతీయ జెండాను పార్టీస్టేట్ కో ఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డి ఎగురవేశారు. ఈ వేడుకల్లో వైఎస్సార్‌సీపీ నేతలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సజ్జల రామకష్ణారెడ్డి మాట్లాడుతూ.. చాలా రాజకీయ పార్టీల్లో జవాబుదారీతనం తగ్గుతోంది. జగన్ విలువలు విశ్వసనీయత కలిగిన వ్యక్తి. ప్రజల కోసం పరితపించే వ్యక్తి. కానీ, ఇచ్చిన హామీలను పట్టించుకోకుండా ప్రజలను మోసం చేయటం కొన్ని పార్టీలకు అలవాటుగా మారింది. ఈవీఎంలతో మోసం చేసి గెలుపు - మిగతా3లో




## 2019 లోక్‌సభ ఎన్నికల్లోనూ ఓట్ల చోరీ?!

- లోక్‌సభలో విపక్ష నేత మరింత స్వరం పెంచి 'ఈ చోరీ ఒక్క నియోజకవర్గానికే పరిమితం కాలేదని.. చాలా చోట్ల జరిగింది"
- 2019 లోక్‌సభ ఎన్నికల్లో అనుమానాస్పద రీతిలో అధికార పార్టీ కొన్ని సీట్లు గెల్చుకుందనేది ఆ ప్రొఫెసర్ వాదన.
- ఆ లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ అనూహ్య విజయాలు చాలానే సాధించింది.

## ఘోర రోడ్డు ప్రమాదం

### 10 మంది యాత్రికులు దుర్మరణం



**బరద్వాన్**

పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. యాత్రికులతో బిహార్ వెళుతున్న బస్సు.. రోడ్డు ప్రమాదానికి గురౌవడంతో 10 మంది దుర్మరణం చెందారు. ఈ ఘటనలో 35 మందికి గాయాలు కాగా, పలువురి పరిస్థితి విషమంగా ఉంది. యాత్రికులతో బిహార్ వెళుతున్న బస్సు పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో బరద్వాన్ జిల్లాలో ఆగి ఉన్న ట్రక్కును ఢీకొట్టింది. నేషనల్ హైవే 19పై రోడ్డు ప్రక్కన ఆపి ఉంచిన ట్రక్కును బస్సు డ్రైవర్ గమనించకపోవడంతో ఈ ప్రమాదం జరిగింది. నాలా ఫెర్రీ ఘాట్ వద్ద వేగంగా వెళ్తున్న బస్సు ఒక్కసారి ట్రక్కును ఢికొట్టడంతో 10 మంది అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. గాయపడిన వారిని స్థానిక ఆస్పత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# సూపర్ సిక్స్.. సూపర్ హిట్

-మొదటిపేజీ తరువాయి

తీర్పునిచ్చారు. నిశబ్ద విప్లవాన్ని సృష్టించారు. రాష్ట్రాన్ని పునర్నిర్మించాలనే ఏకైక లక్ష్యంతో పాలన ప్రారంభించాం. మేం అధికారం చేపట్టిన ఈ ఏడాది కాలంలో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టేలా, భవిష్యత్‌కు బాటలు వేసేలా తొలి రోజు నుంచి పనిచేస్తున్నాం.సంక్షేమం-అభివృద్ధి-సుపరిపాలనతో సాగిన ఏడాది పాలన ఎంతో సంతృప్తిని ఇచ్చింది. నేను ఈ రోజు సవినయంగా, సగర్వంగా చెబుతున్నా...కూటమి ప్రభుత్వంలో సంక్షేమానికి సాటి లేదు...అభివృద్ధికి అడ్డులేదు... సుపరిపాలనకు పోటీ లేదు. ఇది రికార్డ్. ఇదే ఆల్ టైం రికార్డ్. దేశంలో మరే రాష్ట్రంలో అమలు కాని స్థాయిలో రెట్టింపు సంక్షేమం ప్రజలకు అందుతోంది. ప్రధాన ఎన్నికల హామీలుగా ఉన్న సూపర్ సిక్స్‌ను సూపర్ హిట్ చేశాం. 'పేదల సేవలో' కార్యక్రమంలో 64 లక్షల మందికి ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఇంటివద్దే పంపిణీ చేస్తూ సంక్షేమ రాజ్యానికి కొత్త అర్థాన్ని ఇచ్చాం. తన బిడ్డ చదువుకోవాలని కలలుకనే పేదింటి తల్లులకు ఆర్థిక భరోసా ఇచ్చేందుకు 'తల్లికి వందనం' పథకాన్ని తీసుకువచ్చాం. రూ.10 వేల కోట్లతో పథకాన్ని అమలు చేశాం. అన్నదాత సుఖీభవ పథకం లో మొదటి విడతగా రాష్ట్ర ప్రభుత్వం రూ.5 వేలు, కేంద్రం రూ.2 వేలు కలిపి మొత్తం రూ.7 వేలు రైతుల ఖాతాల్లో వేశాం. 47 లక్షల మంది రైతులకు రూ.3,173 కోట్లు అందించాం. దీపం పథకం కింద ఏడాదికి 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. ఏటా రూ.2,684 కోట్లు ఖర్చు చేస్తున్నాం. ఇప్పటికి 2 కోట్ల రాయితీ సిలిండర్లు ఇచ్చాం. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఆర్టీసీ బస్సుల్లో ఆడబిడ్డలకు 'స్త్రీ శక్తి' పేరుతో ఉచిత ప్రయాణాన్ని కానుకగా ఇస్తున్నాం. 16,347 పోస్టులతో మెగా డీఎస్సీ నిర్వహించాం. ఈ నెలఖరుకు నియామకాలు పూర్తి చేస్తాం. ప్రజలకు నాడు కునుకు లేకుండా చేసిన 'ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్'ను రద్దు చేశాం. పేద ప్రజల ఆకలి తీర్చేందుకు అన్నా క్యాంటీన్లు తిరిగి తీసుకువచ్చాం. 204 అన్నా క్యాంటిన్లలో 5.16 కోట్ల మందికి రూ.5 లకే కడుపునింపాం. దేవాలయాల్లో పనిచేస్తున్న నాయీ బ్రాహ్మణుల కనీస వేతనం రూ.25 వేలకు పెంచాం. దేవాలయ ట్రస్ట్ బోర్డుల్లో చోటు కల్పించాం. 40 వేల సెలూన్లకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ఇస్తున్నాం.



మేనిఫెస్టోలో చెప్పినట్లు కల్లు గీత కార్మికులకు 10 శాతం మద్యం దుకాణాలు, బార్‌లు కేటాయించాం. మత్స్యకారులకు వేట విరామ సమయంలో రూ.20 వేలు ఆర్థిక సాయాన్ని ఇస్తున్నాం. మత్స్యకారుల సేవలో పథకం ద్వారా 1,29,178 మందికి రూ.259 కోట్లు అందించాం.

చేనేతకు అండగా హ్యాండ్లూమ్స్‌కు నెలకు 200 యూనిట్లు, పవర్‌లూమ్స్‌కు 500 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం. ఎస్సీ సామాజిక వర్గాల్లో అంతరాలు తగ్గించేలా...ఏ వర్గాన్ని నొప్పించకుండా, ఏ ఒక్కరూ నష్టపోకుండా ఎస్సీ వర్గీకరణతో వారి దశాబ్దాల ఆకాంక్ష నెరవేర్చాం.'అడవితల్లి బాటలో' కార్యక్రమం ద్వారా రూ.1,000 కోట్లతో రోడ్ల నిర్మాణం చేపట్టాం. మారుమూల గిరిజన ప్రాంతాలను ప్రధాన రహదారులతో కనెక్ట్ చేస్తున్నాం. ఇమామ్‌లకు రూ.10,000, మౌజన్లకు రూ.5,000 చొప్పున గౌరవవేతనం ఇస్తున్నాం.

భావ ప్రకటనా స్వేచ్ఛ పేరుతో సోషల్ మీడియాలో మహిళలపై అసభ్యకర పోస్టులు పెడితే కఠినంగా వ్యవహరిస్తున్నాం. మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడుతున్నాం. 2027 డిసెంబర్ నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తి చేస్తాం. కేంద్ర ప్రభుత్వం రూ.12,157 కోట్ల నిధులు విడుదల చేసి సకాలంలో పనులు జరిగేందుకు సహకరించింది.

ప్రకాశం జిల్లాను కరువు నుంచి బయటపడేసే వెలుగొండ ప్రాజెక్టుకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నాం. వచ్చే ఏడాది జూలై కల్లా సాగునీరు ఇచ్చేలా ప్రాజెక్టు పనులు చేస్తున్నాం. రాయలసీమను సస్యశ్యామలం చేసేందుకు గోదావరి వృధా జలాలను పోలవరం నుంచి బనకచర్లకు మళ్లించాలని నిర్ణయించాం. సముద్రంలోకి వృధాగాపోయే నీటినే వినియోగిస్తాం.ఈ ప్రాజెక్టుతో ఏ రాష్ట్ర నీటి ప్రయోజనాలకు నష్టం వాటిల్లదు. ఎవరూ అభ్యంతరం చెప్పాల్సిన అవసరం లేదు. వరదలు వచ్చినప్పుడు ఎగువ రాష్ట్రాలు నీటిని విడుదల చేస్తే దిగువ రాష్ట్రంగా ఆ నష్టాలను, కష్టాలను భరిస్తున్నాం. దిగువ రాష్ట్రంగా అదే వరద నీటిని వాడుకుంటామంటే అభ్యంతరాలు ఎందుకు?

వరదను భరించాలి కానీ, వరద నీటితో ప్రయోజనం పొందకూడదంటే ఎలా కుదురుతుంది? గ్రామీణ ప్రాంతాల్లో 4,000 కిలోమీటర్ల సీసీ రోడ్లు, 250 కిలోమీటర్ల బీటీ రోడ్లు నిర్మించాం. 2028 నాటికి 'జల జీవన్ మిషన్' కింద ప్రతి పల్లెకు, ప్రతి గడపకు సురక్షిత తాగునీరు అందిస్తాం.

ఆరోగ్యాంధ్రప్రదేశ్ అనేది మా విధానం. ప్రివెంటివ్, క్యూరేటివ్, కాస్ట్ ఎఫెక్టివ్, రియల్ టైమ్ మానిటరింగ్ విధానాలతో ప్రజారోగ్యానికి సంజీవనిగా వైద్యశాఖను తీర్చిదిద్దాం. మానవత్వంతో స్పందించి సీఎం సహాయ నిధి నుంచి ఇప్పటివరకూ రూ.552 కోట్లు అందించాం.రాష్ట్రానికి గ్రోత్ ఇంజిన్లుగా నగరాలు, పట్టణ ప్రాంతాలను అభివృద్ధి చేస్తున్నాం. భవన నిర్మాణాలకు అనుమతులు సులభతరం చేశాం. 100 గజాల్లోపు స్థలాల్లో ఎటువంటి బిల్డింగ్ ప్లాన్ లేకుండానే ఇంటిని నిర్మించుకునే అవకాశాన్ని కల్పించాం. ఏపీ బ్రాండ్‌ను పునరుద్ధరించటమే కూటమి ప్రభుత్వ ఆశయం. పారిశ్రామికవేత్తలకు నమ్మకాన్ని కలిగించి తిరిగి రాష్ట్రానికి పెట్టుబడులు వచ్చేలా కృషి చేస్తున్నాం. ఇప్పటి వరకు 9 స్టేట్ ఇన్వెస్టిమెంట్ ప్రమోషన్ బోర్డు సమావేశాలు నిర్వహించాం.113 ప్రాజెక్టులకు సంబంధించి రూ.5.94 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపాం. వీటి ద్వారా 5.56 లక్షల ఉద్యోగాలు వస్తాయి. దేవాలయాలు సంస్కృతికి చిహ్నాలు, ఆధ్యాత్మిక కేంద్రాలు...6 వేలకు పైగా ఆలయాల్లో నిత్యం ధూపదీప నైవేద్యాలకు రూ.10 వేల చొప్పున నిధులు విడుదల చేస్తున్నాం. అర్చకుల వేతనాల్ని రూ.15 వేలకు పెంచాం. ఆలయాల్లో అన్యమతస్తులు లేకుండా చూస్తున్నాం. ఉచిత ఇసుకు విధానం అమలు చేసి... భవన నిర్మాణ రంగాన్ని నిలబెట్టాం. ఇప్పటివరకు 1.5 కోట్ల మెట్రిక్ టన్నుల ఇసుక అందించాం అని పేర్కొన్నారు.

# టీడీపీ పుట్టిన తర్వాత ఫస్ట్ టైమ్

**కడప :** పులివెందులలో వైసీపీకి డిపాజిట్ గల్లంతు.. అసలు వినడానికి ఏమాత్రం నమ్మశక్యంగా లేని ఈ పరిణామం నిజంగానే జరిగింది. పులివెందులలో పసుపు జెండా ఎగిరింది. పూల అంగళ్లలో తెలుగుదేశం సంబరం చేసింది. జగన్ ప్రెస్‌మీట్ సాక్షిగా తెలుగుదేశం విజయం నిన్ననే ఖరారు అయిపోయినా.. ఇవాళ అధికారిక ఫలితాల్లో టీడీపీ జగన్ పార్టీని చిత్తు చిత్తు చేసింది. పులివెందుల జెడ్పీటీసీ ఉప ఎన్నికలో తెలుగుదేశం పార్టీ 6033 ఓట్ల మెజార్టీతో గెలుపొందింది. తెలుగుదేశం అభ్యర్థి బీటెక్ రవి భార్య, మారెడ్డి లతారెడ్డి 6716ఓట్లు పొందగా.. వైసీపీ అభ్యర్థి హేమంత్ రెడ్డి 683 ఓట్లు సాధించారు.1978 నుంచి పులివెందుల నియోజకవర్గం వైఎస్ ఫ్యామిలీ అడ్డా. 78లో వైఎస్ రాజశేఖరరెడ్డి.. రెడ్డి కాంగ్రెస్ తరపున గెలిచినప్పటి నుంచి ఇప్పుటి వరకూ 12 సార్లు పులివెందులకు అసెంబ్లీ ఎన్నికలు జరిగితే అన్నిసార్లూ వైఎస్ కుటుంబ సభ్యులే గెలిచారు. వైఎస్, ఆయన భార్య విజయమ్మ, ఆయన సోదరుడు వివేకానందరెడ్డి, ఆయన కుమారుడు , మాజీ సీఎం జగన్ మోహనరెడ్డి గెలిచారు. 2019లో అక్కడ జగన్ మెజార్టీ 90వేల మార్క్‌ను కూడా దాటింది. దీనిని బట్టే ఆ కుటుంబానికి పులివెందులలో ఉన్న పట్టు అర్థం చేసుకోవచ్చు. 1983లో తెలుగుదేశం పుట్టిన దగ్గర నుంచి అక్కడ జెడ్పీ ఎన్నికల్లో టీడీపీ గెలవలేదు. 30ఏళ్లుగా పులివెందుల మండలంలో అసలు ఎన్నికలే జరగలేదు. వైసీపీ ఏకగ్రీవంగా గెలుస్తోంది. అలాంటి చోట వైసీపీని తెలుగుదేశం మట్టికరిపించింది.అసలు ఇవి ఎన్నికలే కాదు.. జరిగింది రిగ్గింగ్? అని వైఎస్సార్సీపీ ముందే రిజల్ట్ తేల్చేసింది. స్థానిక ఎన్నికల్లో అధికార పార్టీకి అనుకూలంగా ఉండటం కొత్త విషయమేం కాదు. మంత్రాంగంలో మందుంటారు. యంత్రాంగం వాళ్ల కంట్రోల్‌లో ఉంటుంది. ఇప్పుడూ అదే జరిగింది. ఏదైనా రిజల్ట్ అనేదే ఫైనల్ కాబట్టి ఈ ఎన్నికలో వైఎస్సార్సీపీని తెలుగుదేశం చావుదెబ్బ కొట్టినట్టే.. ఫస్ట్ టైమ్ జగన్ ఇలాకాలో ఆయన పార్టీని దెబ్బతీయడం నిజంగా టీడీపీకి పొలిటికల్‌గా పెద్ద మైలేజ్.పులివెందుల ఎన్నికలను టీడీపీ చాలా సీరియస్‌గా తీసుకుంది. మరో ఏడాదిలో జెడ్పీ పదవీకాలం పూర్తవుతుంది. మామూలుగా పదవి పూర్తైతేనే స్థానిక ఎన్నికలు చంద్రబాబు అంత తొందరగా నిర్వహించరు అనే పేరుంది. అలాంటిది తప్పుకుండా గెలిచి తీరతామన్న నమ్మకంతోనే? ఈ సారి వీళ్లు రంగంలోకి దిగారు. పులివెందుల నియోజకవర్గ ఇన్‌చార్జ్ బీటెక్ రవి భార్య



లతారెడ్డినే అభ్యర్థిగా రంగంలోకి దించారు. జమ్మలమడగు నుంచి ఆదినారాయణ రెడ్డి మొత్తం ఎన్నిక బాధ్యతను తనపై ఉంచుకుని పనిచేశారు. మంత్రి సవిత కూడా నియోజకవర్గం లోనే ఉండి గెలుపుకోసం ప్రయత్నాలు చేశారు.జగన్‌పై అగ్రెసివ్‌గా వెళ్లడం ద్వారా బీటెక్ రవి పులివెందులలో కొద్ది కొద్దిగా ఆదరణ పెంచుకుంటున్నారు. 2017 స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీటెక్ రవి.. వైఎస్ వివేకానందరెడ్డిపై గెలుపొందడం మొదటి మలుపు.. 2024లో రవి జగన్ మెజార్టీ తగ్గించడంలో సక్సెక్ అయ్యారు. 2024 ఎన్నికల్లో జగన్ మెహనరెడ్డి మెజార్టీ ఏకంగా 30వేలకు పైగా తగ్గింది. ఇప్పుడు తన భార్యను నించోబెట్టి ? తానే అభ్యర్థిగా మండలంలో తిరిగారు..వైనాట్ 175 పేరుతో కుప్పంను కూడా కొట్టేస్తామంటూ సాధారణ ఎన్నికలకు ముందు వైసీపీ చూపించిన అత్యుత్సాహం కూడా టీడీపీ శ్రేణులు ఈ ఎన్నికలను సీరియస్‌గా తీసుకోవడానికి ఓ కారణం. అప్పట్లో కుప్పంలో నాలుగు జెడ్పీటీసీలు, ఎంపీపీలు, మునిసిపాలిటీల ను కూడా గెలుచుకున్న ఊపులో వైసీపీ కుప్పం అసెంబ్లీ స్థానాన్ని కొడతామని చెప్పింది. దానికి పోటీగా చంద్రబాబు పులివెందుల వచ్చి వైనాట్ పులివెందుల అన్నారు. రెండు అసెంబ్లీల్లో రిజల్ట్ మారలేదు కానీ.. కుప్పం స్థానిక ఎన్నికల్లో జరిగిన పరాభవానికి టీడీపీ ప్రతీకారం తీర్చుకుంది. అది కూడా డిపాజిట్ రానంత రేంజ్‌లో వైసీపీని ఓడించింది. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు తానే ఎమ్మెల్సీగా గెలిచిన బీటెక్ రవి.. ఇప్పుడు మరోసారి తన భార్యను గెలిపించుకున్నారు.

# నిన్న ఎమ్మార్వో... ఇవాళ ఎస్ ఐ

**నీ అందం మత్తెక్కిస్తోంది... న్యూడ్ కాల్ మాట్లాడు**

**బరి తెగిస్తున్న అధికారం**

**అనంతపురం :** ''నీ అందం నన్ను కవ్విస్తోంది. నీ వయసు నన్ను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ఏం చేస్తే నువ్వు నా సొంత మవ్వుతావు.. రోజు నీతో వీడియో కాల్ మాట్లాడుతున్న కదా.. నువ్వు కూడా నాతో నగ్నంగా మాట్లాడొచ్చు కదా.. నేను చూస్తుండగా నువ్వు బట్టలు విప్పేయచ్చు కదా.. ప్లీజ్ నన్ను సుఖపెట" ఇదీ ఓ కేసు నిమిత్తం పోలీస్ స్టేషన్ కు వచ్చిన మహిళతో ఓ ఎస్సై మాట్లాడిన మాటలు.అతడి పేరు రాజ శేఖర్. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సత్యసాయి జిల్లా ముదిగిబ్బ మండలంలోని పట్నం పోలీస్ స్టేషన్లో ఎస్ఐగా పనిచేస్తున్నారు. ఈ పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ మహిళ తన భర్త నుంచి విడాకులు తీసుకుంది. ఈ కేసులో భరణం ఇప్పించాలని ఆమె తరపున గిరిజన మహిళ పోలీస్ స్టేషన్ కు వెళ్ళింది. ఆ గిరిజన మహిళ చూసేందుకు అందంగా ఉండడంతో.. దీనిని అదునుగా తీసుకున్న రాజశేఖర్ ఆమెను ఇబ్బంది పెట్టడం మొదలుపెట్టాడు. తన కోరిక తీర్చాలని.. అప్పుడే న్యాయం చేస్తానని .. ఆలా చేయకపోతే తన నుంచి ఇబ్బందులు తప్పవని ఆమెను వేధింపులకు గురిచేసాడు. ఆమె నంబరు తీసుకుని రాత్రిపూట పదేపదే కాల్స్ చేసి ఇబ్బంది పెట్టేవాడు. అతడు నగ్నంగా మారి.. ఆమెను కూడా అలానే మారిపోవాలని ఒత్తిడికి గురి చేసేవాడు. తన భార్యను వదిలిపెట్టాలని ఆ గిరిజన మహిళ భర్త వేడుకున్నప్పటికీ ఎస్సై వినిపించుకునేవాడు కాదు. ఓసారి ఆమె అనంతపురం వెళ్ళింది. ఆమెను ఎస్ఐ వెంబడించాడు. తన వాహనంలో ఎక్కాలని ఒత్తిడికి గురిచేసాడు.రాజశేఖర్ వేధింపులు అంతకంతకు పెరిగిపోవడంతో ఆ మహిళ తనకు వీడియో కాల్ చేసినప్పుడు.. దానిని రికార్డ్ చేసింది. ఆ వీడియోలో ఎస్ఐ రాజశేఖర్ టవల్ తో ఉన్నాడు. ఆ మహిళతో అత్యంత అసభ్యకరంగా మాట్లాడాడు. అంతేకాదు తన ప్రైవేట్ పార్ట్స్ బయటికి తీసి అసభ్యంగా ప్రవర్తించాడు. ఈ వీడియో బయటికి రావడంతో ఎస్ఐ బాగోతం బయటకు వచ్చింది. ఈ విషయం ఉన్నతాధికారులు దృష్టికి వచ్చింది. దీంతో అతని వేకెన్సీ రిజర్వ్ కు బదిలీ చేస్తూ ఎస్పీ నిర్ణయం తీసుకున్నారు. అతని వ్యవహారంపై విచారణ నిర్వహించాలని సంబంధిత అధికారులను ఎస్పీ ఆదేశాలు జారీ చేశారు.

## ప్రజాస్వామ్యాన్ని న్యాయవ్యవస్థే రక్షిస్తుందని జగన్ నమ్ముతున్నారు

-మొదటిపేజీ తరువాయి

సాధించారు. గత ఎన్నికల్లో 12.5 శాతం ఓట్లు ఎలా పెరిగాయో ఎవరూ సమాధానం చెప్పటం లేదు. జెడ్పీటీసీ ఉప ఎన్నికలలో వ్యవస్థలను నిర్వీర్యం చేసారు. ఎన్నికల్లో జగన్ సంయమనంతో వ్యవహరించారు. ఎన్నికల వ్యవస్థ గుడ్డిగా వ్యవహరించింది. సీసీ పుటేజీ, వెబ్ కాస్టింగ్ ఇవ్వమంటే ఇవ్వలేదు. ఎన్నికలు పారదర్శకంగా జరిగితే ఎందుకు భయపడతారు.?. వీటన్నిటిపై న్యాయస్థానాల్లో పోరాటం చేస్తాం. వ్యవస్థలు యాంత్రికంగా పనిచేస్తే ప్రజాస్వామ్యం ఏం అవుతుంది?. తటస్థంగా ఉండేవారు ఎవరైనా ఆ 15 గ్రామాలకు వెళ్లి విచారణ జరపాలి. ఓట్లు వేస్తే వాళ్ల చేతి వేళ్లకు చుక్కలు ఉన్నాయో లేదో చూడాలి. దాన్ని బట్టే పోలింగ్ ఎలా జరిగిందో అర్థం చేసుకోవచ్చు స్వేచ్ఛ, స్వాతంత్ర్యం నిలపడాలని కోరుకునే వారు ఎవరైనా రావొచ్చు. పులివెందుల చరిత్రలో వైసీపీ ఓడిపోలేదు. ఎన్నికలు శాంతి యుతంగా జరగాలని జగన్ మోహన్ రెడ్డి సూచించారు. మేము కూడా వారితో గొడవపడి ఉంటే ఎన్నికలు ఫలితం ఎలా ఉండేదో?. కానీ ప్రజల ప్రాణాలకు ప్రమాదం రాకూడదని భావించాం. పోలింగ్ బూతుల్లో వైసీపీ ఏజెంట్లు లేకుండా పోలింగ్ నిర్వహించారు. పదిహేను పోలింగ్ బూతులకు రెండు వేల మంది పోలీసులను పెట్టారు. జడ్పీటీసీ ఎన్నికల అక్రమాలపై మా పోరాటం కొనసాగుతుంది. న్యాయ వ్యవస్థ రక్షిస్తుందని జగన్ నమ్ముతున్నారు. ఎవరు వచ్చినా మేము అక్కడ జరిగిన విషయాలను చూపిస్తాం. మన ప్రజా స్వామ్యాన్ని మనం రక్షించుకుందాం అని అన్నారు.

## ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం

-మొదటిపేజీ తరువాయి

మాధవ్ ఉండవల్లిలోని సీఎం ఇంటి నుంచి ఆర్టీసీ బస్టాండ్ వరకు బస్సులో ప్రయాణించారు. ఈ సందర్భంగా వారు ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తూ మహిళా ప్రయాణికుల నుంచి వారి రోజు వారి ప్రయాణ అవసరాలు, వారి కుటుంబ జీవనోపాధికి సంబధించిన అంశాలు తెలుసుకున్నారు. ఉండవల్లి సెంటర్ నుంచి తాడేపల్లిలోని భారత మాత విగ్రహం, వారధి మీదుగా విజయవాడ ఆర్టీసీ బస్టాండ్ వరకూ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేష్, మాధవ్ ప్రయాణం. ప్రయాణిస్తున్నంత సేపూ మహిళతో మాట్లాడుతూ వారి కష్ట సుఖాలు తెలుసుకుంటున్న సీఎం. వారివారి బస్టాప్‌లలో సీఎం చంద్రబాబు ప్రయాణిస్తున్న బస్సు ఎక్కిదిగుతున్న మహిళా ప్రయాణికులతో మాట్లాడారు.

## పాశర్లపూడిలో మళ్లీ గ్యాస్ ఉత్పత్తి .

**కాకినాడ :** ఓఎన్జీసీ అంటే భారీ యంత్రాలు, భారీ వాహనాలు, ఎత్తైన రిగ్‌లు.. భూమి నుంచి ఆయిల్ , గ్యాస్ తవ్వి తీస్తాయట.. అనేంతవరకు తెలుసు. కానీ కోనసీమ ప్రాంతంలో జరిగిన ఓ ఘటనతో నేటికి అక్కడి ప్రజలను భయకంపితులను చేస్తుంది. అంతవరకు అసలు పాశర్లపూడి అనే ఊరు ఎక్కడ ఉందో తెలియని వారికి సైతం దేశ వ్యాప్తంగా చర్చనీయాంశమైంది. కనీవినీ ఎరుగని భయాన్ని కోనసీమ ప్రాంత ప్రజలు ప్రత్యక్షంగా చవి చూశారు. ఓఎన్జీసీ పేరు చెబితేనే నేటికీ వణికిపోతారు. 80 దశకంలో పుట్టిన వారిని, పెద్దలను ఎవ్వరినైనా అడిగితే ఇట్టే కళ్లల్లో భయం కనిపిస్తుంది. నాడు పాశర్లపూడిలో జరిగిన దుర్ఘటన గురించి చెబుతారు. ఓఎన్జీసీ చాలా ఆపరేషన్లు నిర్వహించినప్పటికీ పాశర్లపూడి బ్లో అవుట్ మాత్రం ఓఎన్జీసీ చరిత్రలో అతిపెద్ద రెండో ప్రమాదంగా చెబుతారు.. అటువంటి సంచలనానికి కేంద్రంగా మారిన అంబేద్కర్ కోనసీమ జిల్లా పరిధిలోని పాశర్లపూడిలో ఇప్పుడు మళ్లీ ఓఎన్జీసీ కార్యకలాపాలు విస్తృతంగా నిర్వహిస్తుండగా గ్యాస్ నిక్షేపాల వెలికితీతలో సక్సెస్ అయినట్లు తెలుస్తోంది..కృష్ణా గోదావరి బేసిన్ పరిధిలో ఆన్‌షోర్ కార్యకలాపాలను ఓఎన్జీసీ మళ్లీ విస్తృతంగా నిర్వహిస్తోంది. గతంలో చేపట్టిన సిస్మిక్ సర్వేలో లభించిన సోర్స్ ఆధారంగా ఇందులో కొత్త ప్రాంతాల్లో చమురు, సహజవాయు నిక్షేపాల వెలికితీత కోసం రిగ్ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. పాశర్లపూడి ఓఎన్జీసీ క్షేత్రం శ్రీరామపేట సమీపంలో డ్రిల్లింగ్ నిర్వహిస్తున్న బావిలో ఆశాజనకంగా సహజ వాయువుతో కూడిన చమురు నిక్షేపాలు లభ్యమయ్యాయి. దీంతో ఉత్పత్తి పరీక్షలకు పాసర్లపూడి సెక్టార్‌లో ఓఎన్జిసి సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.. గత నెల 9న డ్రిల్లింగ్ 2,860 మీటర్లకు చేరుకున్న చివరి సమయంలో ఒక్కసారిగా గ్యాస్ పైకి రావడంతో అప్రమత్తమైన సాంకేతిక సిబ్బంది గ్యాస్‌ను అదువు చేశారు. గ్యాస్ లీకేజీ అవ్వడంతో స్థానిక ప్రజలు భయాందోళనలకు గురై నిరసనలు వ్యక్తం చేయడంతో ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ, అమలాపురం ఆర్డీవో మాదవి, రెవెన్యూ అధికారులు సంబంధిత ఓఎన్జీసీ అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించి తాత్కాలికంగా నిలిపివేశారు. దీంతో స్థానిక ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు..1995 జనవరి 8న సాయంత్రం సుమారు 6:50 గంటల సమయం.. అంతా ప్రశాంతంగా ఉన్న సమయంలో ఒక్కసారిగా భారీ శబ్ధంతో ఆకాశాన్ని తాకేలా అగ్ని జ్వాలలు సుమారు 100 మీటర్లు మేరకు పైకి ఎగదన్నాయి. చుట్టుపక్కల కొబ్బరి చెట్లన్నీ మాడి మసైపోయాయి. అక్కడున్నవారు ఏమయ్యారో తెలియదు. అసలు ఏం జరుగుతుందో, ఏం జరిగిందో తెలియదు. 50 కిలో మీటర్లు దూరం వరకు ఆకాశం ఎర్రగా మారింది. కాసేపటికి అధికారులు ద్వారా అసలు విషయం వెల్లడైంది. ఓఎన్జీసీ గ్యాస్ నిక్షేపాల వెలికితీత ప్రయత్నంలో ఉండగా ఒక్కసారిగా బ్లోఅవుట్ అయ్యిందని. బోడసకుర్రు గ్రామ పరిధిలో ఉండే ఆయిల్ అండ్ నాచురల్ గ్యాస్ కార్పొరేషన్ (ాఔఉఅ)కు చెందిన ఈ పాశర్లపూడి గ్యాస్ వెల్ నంబర్ 19లో ఈ ప్రమాదం సంభవించిందని తెలిసింది.పాసర్లపూడి బ్లో అవుట్ అనేది భారతదేశంలోని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరిగిన ఒక ప్రధాన పారిశ్రామిక ప్రమాదంగా చెబుతుంటారు. నాటి తూర్పు గోదావరి జిల్లాలోని అమలాపురం సమీపంలోని పాసర్లపూడి గ్రామంలో చోటుచేసుకోగా సుమారు 62-65 రోజుల పాటు అగ్నకీలలు ఎగసిపడ్డాయి.బ్లో అవుట్ సంభవించిన తర్వాత మిగిలిన పైపులు గ్యాస్ బయటికి పంపేశాయి. డ్రిల్లింగ్ టవర్లు అగ్నిజ్వాలలకు మైనంలా కరిగిపోయాయి. చుట్టుపక్కల సామగ్రి నాశనమైంది. బ్లో అవుట్ వల్ల రోజుకు 1 మిలియన్ క్యూబిక్ మీటర్ల గ్యాస్ బయటికి వెలువడింది. మంటలు 10 కి.మీ.దూరం నుంచి కనిపించాయి. భారీ శబ్దం రెండు కిలోమీటర్ల దూరం వరకు వినిపించింది. ఉష్ణోగ్రత 50ళీఅకు మించి పెరిగింది. సమీప గ్రామాల నుంచి సుమారు 6000 కుటుంబాలను ఖాళీ చేయించి రిలీఫ్ క్యాంపులను ఏర్పాటు చేశారు. చివరకు 65 రోజుల అనంతరం విదేశీ నిపుణుల సహకారంతో మంటలను అదుపు చేసి గ్యాస్ ను కంట్రోల్ చేసి క్యాప్ ఏర్పాటు చేయగలిగారు. అలాంటి ప్రాంతంలో ఇప్పుడు మళ్లీ గ్యాస్ తీసే ప్రయత్నాలు జరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది.

## ఏం చేయాలి...

## పాపం... రేణుకా.. కలిసి రాని కాలం

**కర్నూలు :** ఆర్థికంగా బలమైన ఫ్యామిలీ. సామాజికవర్గం పరంగా కూడా జిల్లాలో పట్టున్న కుటుంబం. అయినా సరే ఒకే ఒక చిన్న తప్పు రాజకీయ జీవితాన్ని ఇబ్బందుల పాలు చేసింది. ఆమె బుట్టా రేణుక. 2014 ఎన్నికలకు ముందు బుట్టా రేణుక ఎవరో తెలియదు. ఆ ప్రాంతంలో కొందరికే పరిచయం. అయితే వైసీపీ అధినేత వైఎస్ జగన్ 2014లో కర్నూలు ఎంపీ టిక్కెట్ ఇచ్చారు. దీంతో ఆమె తొలిసారి పార్లమెంటు గడప తొక్కారు. అయితే ఆ ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి రాకపోవడంతో మనసు టీడీపీ వైపునకు మళ్లింది. దీంతో బుట్టా రేణుక వైసీపీ ఎంపీ పదవికి రాజీనామా చేయకుండానే టీడీపీ మద్దతుదారుగా కొనసాగారు. దీంతో పార్టీ ఆమెను 2019 ఎన్నికల్లో పక్కన పెట్టింది. కానీ తాను పార్టీ మారిన టీడీపీ 2019 ఎన్నికల్లో టిక్కెట్ ఇవ్వలేదు. అదే సమయంలో రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి రావడంతో బుట్టా రేణుక మరోసారి మనసు మార్చుకున్నారు. తిరిగి వైసీపీలో చేరారు. అయితే ఈసారి ఎమ్మిగనూరు అసెంబ్లీ టిక్కెట్ ను ఆశించారు. అనుకున్నట్లుగానే బుట్టారేణుకకు 2024 ఎన్నికల్లో ఎమ్మిగనూరు టిక్కెట్ లభించింది. కానీ ఈసారి జనం ఆదరించలేదు. గత ఎన్నికలలో వైసీపీ అభ్యర్థులందరూ ఓడిపోవడంతో ఆమె కూడా ఓటమి పాలయ్యారు. మరోసారి తన అదృష్టాన్ని పరీక్షించుకునేందుకు బుట్టా రేణుక రెడీ అవుతున్నారు. ఈసారి ఎన్నికల్లోనూ ఎమ్మిగనూరు నుంచి పోటీ చేయాలని భావించి అక్కడే ఎక్కువగా తిరుగుతూ ప్రజల్లో ఉంటూ మమేకమై వారి సమస్యలను అడ్రెస్ చేస్తున్నారు.. బుట్టా రేణుక కుర్మి సామాజికవర్గానికి చెందిన . ఆమె మొత్తం 300 కోట్లకు పైగా ఆస్తులు కలిగి ఉన్నారు. మొన్నటి ఎన్నికల్లో ఓటమి పాలయి జనం ఆదరణను పొందలేకపోయారు. కానీ కూటమి ప్రభుత్వంపై ప్రస్తుతం అసంతృప్తి ఎక్కువగా ఉందని భావించి బుట్టారేణుక తిరిగి నియోజకవర్గంలోనే కాదు పార్టీలోనూ యాక్టివ్ గా మారారు. ఈసారి కూడా ఎమ్మిగనూరు నియోజకవర్గం టిక్కెట్ తనకే ఇవ్వాలని గట్టిగా ప్రయత్నిస్తున్నారు.

# స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో సురేష్ కి ఘన సత్కారం

**అన్నవరం ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** కాకినాడ జిల్లా, తొండంగి మండలం,తొండంగి జెడ్.పి.హెచ్ పాఠశాలలో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ వేడుకల్లో ఇటీవలలో మధర్ థెరిస్సా జాతీయ పురస్కారం అందుకున్న గ్రామీణ వైద్యుడు సురేష్ కి అభినందనలు తెలియజేస్తూ ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ వైద్యులు ఇందుగపల్లి సూరిబాబు (సురేష్) మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులను లను ఉద్దేశించి స్వాతంత్ర దినోత్సవ యొక్క విలువలు తెలియపరుస్తూ విద్యార్థుల అందరూ బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని చెడు అలవాట్లకు లోనవ్వకుండా టీవీ సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలని తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు గౌరవించాలని మంచి మార్గంలో వెళ్లాలని కోరారు. నా సేవలను గుర్తించి నన్ను సత్కరించిన జెడ్.పి.హెచ్ పాఠశాలల ప్రధాన ఉపాధ్యాయుల వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో తొండంగి సర్పంచ్ సోమాల ప్రసాద్, శృంగవృక్షం గ్రామ తెలుగుదేశం అధ్యక్షుడు దూలం అప్పారావు, హైస్కూల్ చైర్మన్ ఉండ్రాసపు గంగాధర్ గారు, మండల తెలుగు యువత అధ్యక్షుడు బంటుమల్లి అన్వేష్ గారు జనసేన నాయకులు సుంకర చక్రవర్తి రెండు గ్రామాల ప్రజా




ప్రతినిధులు, పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు మరియు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు, యువత పాల్గొన్నారు.

# అత్యుత్తమ సేవలకు పతకాలు ప్రశంసాపత్రాలు అందజేసిన మంత్రి గొట్టిపాటి రవికుమార్

**బాపట్ల, ఆగస్టు 15 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి):** 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు బాపట్ల మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ముఖ్య అతిథిగా, జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి, జిల్లా ఎస్పీ తుషార్ డూడి ప్రత్యేక అతిథులుగా హాజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ పోలీస్ శాఖలో విశేష సేవలందించిన వారికి రాష్ట్ర ప్రభుత్వం పతకాలు ప్రకటించింది. బాపట్ల జిల్లా నుండి 1 మహోన్నత సేవా పతకం 2 ఉత్తమ సేవా పతకాలు 9 సేవా పతకాలు 9 అతి ఉత్తమ సేవా పతకాలు 16 ఉత్తమ సేవా పతకాలు లభించాయి. అలాగే, జిల్లాలో ప్రతిభ కనబరిచిన 95 మంది పోలీస్ అధికారులు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేశారు.మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ, ప్రజా భద్రత కోసం రాత్రింబవళ్లు కష్టపడుతున్న పోలీస్ సిబ్బంది త్యాగం అభినందనీయం అన్నారు. జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి మాట్లాడుతూ, ఈ గుర్తింపు భవిష్యత్ సేవలకు ప్రేరణ కావాలని సూచించారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడి మాట్లాడుతూ, పతకాలు, ప్రశంసాపత్రాలు సిబ్బందిలో కొత్త ఉత్సాహం నింపుతాయని పేర్కొన్నారు.ప్రశంసాపత్రాలు అందుకున్న



**ముఖ్యుల వివరాలు:**
జి. రామాంజనేయులు (డీఎస్పీ, బాపట్ల) మహోన్నత సేవా పతకం, జగదీష్ నాయక్ (డీఎస్పీ, సీసీఎస్) సేవా పతకం, షేక్ మౌలుద్దీన్ (ఆర్ఐ, అడ్మిన్) సేవా పతకం, ఆర్. రాంబాబు (సిఐ, బాపట్ల టౌన్), బి. హరికృష్ణ (సిఐ, బాపట్ల రూరల్ సర్కిల్), కె. శ్రీనివాసరావు (సిఐ, బాపట్ల రూరల్), పి. ప్రేమయ్య (సిఐ, సీసీఎస్), అరుణ (జిల్లా ఆర్ అండ్ బి అధికారి), షలీమా (బాపట్ల తహసీల్దార్), జి. రఘునాథరెడ్డి (మున్సిపల్ కమిషనర్), జబ్బర్ (మున్సిపల్ రెవెన్యూ అధికారి) తదితరులు.కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, పోలీసులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ధర్మస్థళ పుణ్యక్షేత్ర ప్రతిష్టను దెబ్బతీసేందుకు కుట్ర

దేశవ్యాప్తంగా తీవ్రచర్చనీయాంశంగా మారిన సామూహిక ఖననం కేసుపై కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ సంచలన వ్యాఖ్యలు చేశారు. విపక్షాల తీవ్ర విమర్శల నేపథ్యంలో ఆయన స్పందించారు. ధర్మస్థళ పుణ్యక్షేత్ర ప్రతిష్టను దెబ్బతీసేందుకు కుట్ర జరుగుతోందని, త్వరలోనే నిజం నిలకడ మీద తెలుస్తుందని అన్నారాయన. ధర్మస్థళలో రెండు దశాబ్దాల కిందట.. హత్యలు, అత్యాచారాలు జరిగాయని, వందల సంఖ్యలో మృతదేహాలను గుట్టుచప్పుడు కాకుండా ఖననం చేశారని ఓ వ్యక్తి ముందుకు వచ్చిన సంగతి తెలిసిందే. ఆ క్షేత్రంలో మాజీ పారిశుద్ధ్య కార్మికుడిగా చెబుతున్న ఆ 61 ఏళ్ల వ్యక్తి ఆరోపణల నేపథ్యంలో.. ప్రభుత్వం సిట్‌ను ఏర్పాటు చేయించి అతను చూపించిన చోటల్లా తవ్వకాలు జరిపిస్తోంది. అయితే.. ఈ వ్యవహారంపై ప్రతిపక్ష బీజేపీ తీవ్ర విమర్శలు, ఆరోపణలకు దిగడంతో.. డిప్యూటీ సీఎం శివకుమార్ స్పందించారు. సిట్ దర్యాప్తుపై తనకు నమ్మకం ఉందని, త్వరలోనే ధర్మస్థళపై జరుగుతున్న కుట్ర బయటకు వస్తుందని, ఆ ఆరోపణలు రుజువుకాని పక్షంలో కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కూడా తనతో ఇదే విషయాన్ని స్పష్టం చేశారని శివకుమార్ వెల్లడించారు. అయితే.. "నేను ఇప్పటికీ ధర్మస్థళ మంజునాథస్వామి భక్తుడినే. ధర్మస్థల వీరేంద్రహెగ్డే చేసిన సేవలను గౌరవిస్తాం. భక్తునికి-దేవునికి ఉన్న సంబంధానికి మనం భంగం కలిగించరాదు. అలాగని నేనేం ధర్మస్థళకు అనుకూలంగానో, వ్యతిరేకంగానో మాట్లాడడం లేదు. చట్టానికి ఎవరూ అతీతులు కారని.. చట్టం తన పని తాను చేసుకుపోతుందనే విషయాన్ని గుర్తు చేస్తున్నా. ఒకవేళ ధర్మస్థళపై నిజంగా కుట్ర జరిగి ఉంటే విచారణలో బయటపడుతుంది. తప్పు ఎవరు చేసినా శిక్ష అనుభవించక తప్పదు. ప్రతిపక్షాల ఆరోపణల నేపథ్యంలో.. ఈ అంశంపై



హోం మంత్రి పరమేశ్వర సోమవారం కర్ణాటక అసెంబ్లీలో స్పష్టమైన ప్రకటన చేస్తారు" అని శివకుమార్ వెల్లడించారు. గురువారం ధర్మస్థళ తవ్వకాలపై అసెంబ్లీలో హోంమంత్రి పరమేశ్వర్ మాట్లాడారు. "ఫిర్యాదు ప్రకారం పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు, ఆ ప్రాంత ప్రజల డిమాండ్ మేరకు జూన్ 19 సిట్ ను ఏర్పాటుచేసి విచారణకు ఆదేశించాం. ఇది పూర్తి కావడానికి కాలపరిమితి ఉంటుంది. ఈలోపు సిట్ దర్యాప్తునకు భంగం కలిగించేలా వ్యవహరించకూడదని భావిస్తున్నాం" అని అన్నారాయన. 1995-2014 మధ్య తాను పని చేస్తున్న సమయంలో ధర్మస్థళ ఆలయ నిర్వాహకుల ఆదేశాల మేరకు తానే స్వయంగా ఆ మృతదేహాలను పాతిపెట్టినట్లు సదరు వ్యక్తి చెబుతున్నాడు. అందులో మహిళలు, మైనర్ బాలికల మృతదేహాలు అధికంగా ఉన్నాయని, కొందరిపై లైంగిక దాడి జరిగినట్లు ఆనవాళ్లు కూడా ఉన్నాయని మెజిస్ట్రేట్ ముందు వాంగ్మూలం కూడా ఇచ్చాడు. ముసుగు ధరించిన ఆ వేగు ను.. 'భీమా'.. 'చిన్నయ్య'.. అని కర్ణాటక మీడియా వ్యవహ రిస్తోంది. విక్టిమ్ ప్రొటెక్షన్ కింద సిట్ అతనికి రక్షణ కల్పి స్తోంది కూడా. ఇప్పటిదాకా నేత్రావతి నదీ తీరం వెంబడి అతను చూపించిన చోట్లలో సిట్ తవ్వకాలు జరిపింది. అం దులో రెండు చోట్ల మాత్రమే అస్తిపంజరాలు బయటపడినట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో తాజాగా ఓ జాతీయ మీడియాతో మాట్లాడుతూ.. ఆసక్తికరమైన విషయాలను వెల్లడించాడు ఆ వ్యక్తి. ఇదిలా ఉంటే.. తీవ్ర చర్చకు దారితీసిన ధర్మస్థలలో మృతదేహాల కోసం తవ్వకాల కేసులో గురువారం విధానసభ దద్దరిల్లింది. ధర్మస్థల మీద అసత్య ప్రచారం చేస్తున్న ప్రభుత్వం కూకటి వేళ్లతో కూలిపోతుందని బీజేపీ, జేడీఎస్ నాయకులు శాపాలు పెట్టారు. బీజేపీ ఎమ్మెల్యే సునీల్‌కుమార్ మాట్లాడుతూ.. "ఇటీవల గుర్తుతెలియని వ్యక్తి 10, 15 ఏళ్ల క్రితం ధర్మస్థల లో వందలాది మృతదేహాలను పూడ్చిపెట్టానని చెప్పడం ద్వారా పవిత్ర ధర్మక్షేత్రానికి చెడ్డపేరు తెచ్చేవిధంగా కుట్ర జరుగుతోంది. అస్థికల కోసం తవ్వకాలంటూ హిందూ ధార్మిక కేంద్రాలపై జరుగుతున్న అసత్య ప్రచారం సహించడం సాధ్యం కాదు. ప్రభుత్వం ఈ విషయంలో జాగ్రత్త వహించాలి. ప్రజలు ఆవేశం చెంది పోరాటం చేసే స్థితి తీసుకురాకూడదు. ప్రభుత్వం ఏం చేస్తోంది? ఇది దర్యాప్తా, హిందూ పుణ్యక్షేత్రంపై జరుగుతున్న కుట్రలో అసత్య ప్రచారంలో కాంగ్రెస్ యూట్యూబర్లు, ఇతర మతస్తుల చేతిలో కీలుబొమ్మగా మారుతోందా?" అని ధ్వజమెత్తారు. ఈ క్రమంలో సిట్ దర్యాప్తు చేయడంపై తమకు ఎలాంటి అభ్యంతరం లేదని.. అలాగని ధర్మస్థళను టార్గెట్ చేయడం సరికాదన్నారు. గుర్తుతెలియని వ్యక్తి మాటలు విని గుంతలు తవ్వే పనిచేస్తున్నారని, ధర్మస్థల పవిత్రతను కాపాడటానికి చర్యలు తీసుకోవాలన్నారు. ఇన్ని రోజులు ఎన్ని గుంతలు తవ్వారు, ఎన్ని అస్థిపంజరాలు దొరికాయి అనేది చెప్పాలని సునీల్‌కుమార్ డిమాండ్ చేశారు. ఈ నేపథ్యంలో సోమవారం ఈ అంశంపై ప్రభుత్వం స్పష్టమైన ప్రకటన చేసే అవకాశం కనిపిస్తోంది.

# మేఘ విస్ఫోటం.. శిథిలాల కింద 500 మందికి పైనే

**ఇంటర్నెట్ డెస్క్:** జమ్మూకశ్మీర్‌లోని కిశ్త్వాడ్‌లో మేఘ విస్ఫోటం (క్లౌడ్ బరస్ట్) విలయం సృష్టించిన విషయం తెలిసిందే. అక్కడ సహాయక చర్యలు యుద్ధప్రాతిపదికన కొనసాగుతున్నాయి. ఆకస్మిక వరదలతో 60 మంది ప్రాణాలు కోల్పోగా.. 100 మందికి పైగా గాయపడ్డారు. ఈ ఘటనలో 500 మందికి పైగా గల్లంతైనట్లు అధికార నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ అధినేత ఫరూక్ అబ్దుల్లా వెల్లడించారు. "కిశ్త్వాడ్‌లో చోటుచేసుకున్న క్లౌడ్ బరస్ట్ లో 500 మందికి పైగా శిథిలాల కింద చిక్కుకున్నట్లు భావిస్తున్నా. కొందరు అధికారులు ఈ సంఖ్య 1000 దాటొచ్చని చెబుతున్నారు. ఇది తీవ్ర విషాదకరమైన క్షణం" అన్నారు. గతేడాది అక్టోబర్‌లో జమ్మూకశ్మీర్ సీఎంగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలిసారి జరుగుతున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఒమర్ అబ్దుల్లా ప్రసంగించారు. ఈ విపత్తులో ఆత్మీయులను కోల్పోయిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఎంతో విలువైన ప్రాణాలను కాపాడేందుకు సహాయక చర్యలు కొనసాగుతున్నాయని చెప్పారు. జమ్మూకశ్మీర్ కొండల్లో మేఘ విస్ఫోటం (క్లౌడ్ బరస్ట్) బీభత్సం సృష్టించింది. మచైల్ మాతా దేవి దర్శనానికి వెళ్తున్న యాత్రికులపై విరుచుకుపడింది. ఒక్కసారిగా వచ్చి పడిన ఆకస్మిక వరదతో 60 మంది ప్రాణాలు కోల్పోయారు. చాలామంది గల్లంతయ్యారు. చనిపోయిన వారిలో ఇద్దరు సీఐఎస్ఎఫ్ సిబ్బంది ఉన్నారు. ఈ ఘటన నేపథ్యంలో ప్రధాని నరేంద్ర మోదీ ఫోన్ చేసి తనతో మాట్లాడారని, ఘటనా స్థలంలో పరిస్థితులు, కొనసాగుతోన్న సహాయక చర్యల గురించి ఆయనకు వివరించానని సీఎం ఒమర్ అబ్దుల్లా తెలిపారు. ఈ క్లౌడ్ బరస్ట్‌తో నష్టపోయిన వారికి సహకారం అందించిన కేంద్ర ప్రభుత్వానికి ఆయన కృతజ్ఞతలు చెప్పారు. మరోవైపు, ఘటనా స్థలంలో పెద్ద ఎత్తున సహాయక ఆపరేషన్ కొనసాగుతోంది. ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్, పోలీసులు, సైన్యం, స్థానిక వాలంటీర్లు సైతం ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ మంత్రివర్యులు టీజీ భరత్ గారు జిల్లా కలెక్టర్ రంజిత్ భాష గారు, ఎఫ్ఎం రేడియె నిరంతరం ప్రసారం ఉత్తమ ప్రశంస పత్రం అందజేత

**(ప్రజా జ్యోతి న్యూస్) ఆగస్టు 15** కర్నూల్లోని రేడియో స్ఫూర్తి 89.6 ఎఫ్ఎం రేడియోను నిరంతరం ప్రసారం చేస్తున్నందుకుగాను, ప్రభుత్వం తరఫున ఉత్తమ ప్రశంసా పత్రాన్ని, ఆంధ్రప్రదేశ్ మంత్రివర్యులు గౌరవ శ్రీ టీజీ భరత్ గారు, కర్నూలు జిల్లా కలెక్టర్ రంజిత్ భాష గారు, కర్నూల్ పోలీసు సూపరింటెండెంట్ విక్రాంత్ పాటిల్ గార్ల చేతుల మీదుగా ఉత్తమ ప్రశంస పత్రాన్ని అందజేసినందుకు వారికి ధన్యవాదాలు, భారత 79 వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు



## గుంతకల్లు పులపాలక సంఘం ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలు

**గుంతకల్లు ఆగస్టు 15 (ప్రజా జ్యోతి):**గుంతకల్లు పులపాలక సంఘం ఆధ్వర్యంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలకు శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం మరియు గుంతకల్లు మున్సిపల్ చైర్ పర్సన్ భవాని వారి చేతులు మీదుగా జాతీయ పతాక ఆవిష్కరణ చేయడం జరిగింది.ఈ సందర్భంగా శాసనసభ్యులు వారు ప్రసంగిస్తూ ఆగస్టు 15వ తేదీ భారతదేశంలో 200 సంవత్సరాలకు పైగా బ్రిటిష్ వలస పాలనకు ముగింపు పలికిందని, ఇది భారతదేశం స్వతంత్ర దేశంగా కొత్త యుగం ప్రారంభానికి ప్రతీక అని దేశ స్వాతంత్రం కోసం ఎందరో మహానుభావులు ప్రాణ త్యాగాలు గావించారని వారిని స్మరించుకున్నారు.అనంతరం పారిశుద్ధ కార్మికులకు వారి విధుల పట్ల ప్రతిభ కనబరిచిన వారికి ఘనంగా సన్మానించి ప్రశంస పత్రాలు మరియు నగదును అందజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహ్మద్, గుంతకల్లు పట్టణ ఇంచార్జ్ నారాయణస్వామి,కౌన్సిల్ సభ్యులు మరియు ఇతర ప్రజా ప్రతినిధులు మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



## రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలు..

**మెలియాపుట్టి ఆగస్టు 15 ప్రజా జ్యోతి న్యూస్ :** శ్రీకాకుళం జిల్లా మెలియాపుట్టి మండలంలోని కోసమాల గ్రామానికి చెందిన డోల శేఖర్ (30) వ్యక్తిగత అవసరాల నిమిత్తం ద్విచక్ర వాహనం మీద వెళుతుండగా వసుంధర గ్రామం వద్ద ద్విచక్ర వాహనానికి కుక్కలు అడ్డురావడం తో ద్విచక్ర వాహనం అదుపు తప్పి కాలుకు తీవ్ర గాయమైనది వెంటనే చికిత్స నిమిత్తం టెక్కలి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లడం జరిగింది. అనంతరం మెరుగైన చికిత్స కోసం శ్రీకాకుళం ప్రవేట్ ఆసుపత్రికి తరలించడం జరిగింది.



## ఏలేశ్వరం మున్సిపల్ కార్యాలయంలో జెండా ఆవిష్కరణ

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ



**కాకినాడ ఆగస్ట్ 15 ప్రజాజ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్** ప్రత్తిపాడు నియోజకవర్గంలోని ఏలేశ్వరం మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా, మున్సిపల్ చైర్‌పర్సన్ అలమండ సత్యవతి చలమయ్య, స్థానిక నాయకులతో కలిసి జాతీయ జెండా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్య ప్రభ మాట్లాడుతూ స్వేచ్ఛ, స్వాతంత్ర్యం కోసం ప్రాణత్యాగం చేసిన అమర వీరుల త్యాగాలను మరవలేమన్నారు. ప్రజాస్వామ్యం, స్వేచ్ఛలు మహనీయుల పోరాటాల ఫలమని, వికసిత్ భారత్ నిర్మాణానికి ప్రతి పౌరుడు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఎమ్మెల్యే స్వీట్స్ పంపిణీ చేశారు.

## కర్ణాటకపై కేంద్రం వివక్ష: సీఎం సిద్ధరామయ్య

**ఇంటర్నెట్ డెస్క్:** కర్ణాటకపై కేంద్రం వివక్ష ప్రదర్శిస్తోందని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి సిద్ధరామయ్య ఆరోపించారు. 79వ స్వాతంత్ర్య దినోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నిధుల పంపిణీలో చిన్నచూపు చూస్తోందన్నారు. అందుకే తమ ప్రభుత్వం సొంతగా అభివృద్ధి మోడళ్లను అనుసరిస్తోందన్నారు. అంతేకాదు కాంగ్రెస్ ప్రభుత్వ గ్యారంటీ స్కీమ్‌లు ప్రపంచం దృష్టిని ఆకర్షించాయన్నారు. ఐరాస జనరల్ అసెంబ్లీ అధ్యక్షుడు ఫిలేమన్ యాంగ్ స్వయంగా ఇక్కడకు వచ్చి పథకాలను పరిశీలించారని గుర్తు చేశారు. కేంద్ర సంస్థలైన ఇన్‌కమ్ ట్యాక్స్ విభాగం, ఈడీ, సీబీఐ ప్రజాస్వామ్య విలువలకు అనుగుణంగా పనిచేయడంలేదని సిద్ధరామయ్య విమర్శించారు. ఈ విషయంపై బాధ్యతగల ప్రతి పౌరుడు తమ గొంతుక వినిపించాలన్నారు. దేశంలో 80 శాతం సంపద కేవలం 10 శాతం వ్యక్తుల గుప్పిటే ఉందని చాలా సంస్థల సర్వేలు వెల్లడిస్తున్నాయని సిద్ధరామయ్య గుర్తు చేశారు. వారు సమష్టిగా జీఎస్టీకి అందిస్తున్న మొత్తం 3 శాతం మాత్రమేనని విమర్శించారు. సాధారణ ప్రజలు 97 శాతం సమకూరుస్తున్నట్లు వెల్లడించారు. తమ గ్యారంటీ పథకాలు రాష్ట్ర ప్రజల ఆర్థిక చిత్రపటాన్ని మార్చేశాయన్నారు. కర్ణాటక నక్సల్ రహిత రాష్ట్రమని పేర్కొన్నారు. మాదక ద్రవ్యాల రహిత రాష్ట్రంగా చేసేందుకు సమష్టిగా పనిచేయాలని పిలుపునిచ్చారు.



# స్త్రీ శక్తి ఉచిత బస్సు పథకాన్ని జెండా ఊపి ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, టిడిపి ఇంచార్జ్ రితేష్ రెడ్డి

**బద్వేల్ ఆగస్టు 15 (ప్రజా జ్యోతి న్యూస్)** మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించే స్త్రీ శక్తి పథకం అమలు ద్వారా మహిళా స్వావలంబన దిశగా కూటమి ప్రభుత్వ ప్రయాణం కొనసాగుతుందని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ యువనేత రితేష్ రెడ్డి అన్నారు. శుక్రవారం బద్వేల్ ఆర్టీసీ బస్టాండ్ లో స్త్రీ శక్తి పథకాన్ని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ యువనేత రితేష్ రెడ్డి ఆర్డీవో చంద్రమోహన్ డిసిసి చైర్మన్ సూర్యనారాయణ రెడ్డి మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి ఆర్టీసీ డిఎం నిరంజన్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విజయమ్మ టిడిపి ఇన్చార్జ్ యువనేత రితేష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నప్పటికీ ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నెరవేస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా స్త్రీ శక్తి పథకం అమలు ద్వారా 1900 కోట్ల వ్యయం అవుతుందని, అయినప్పటికీ ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీ మేరకు అమలు చేస్తున్నామన్నారు. సంక్షేమంతో పాటు అపార అనుభవం కలిగిన ముఖ్యమంత్రి నేతృత్వంలో అభివృద్ధి దిశగా రాష్ట్రం పయనిస్తుందన్నారు. ముఖ్యమంత్రి ఢిల్లీకి వెళ్లిన ప్రతిసారి కేంద్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల మంత్రులను కలసి రాష్ట్రానికి మేలు చేసే వివిధ పథకాలను అందించవలసిందిగా కోరుతుంటారని వారు తెలిపారు. ఈరోజు మహిళలకు పండుగ రోజన్నారు. సూపర్ సిక్స్ హామీలను సూపర్ హిట్ చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు మహిళలు హారతులు పడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బొజ్జ రోషన్న, టిడిపి పట్టణ అధ్యక్షులు వెంగల్ రెడ్డి, జనసేన నాయకులు బసవి రమేష్, తుడిమెళ్ళ మురళి, టిడిపి నాయకులు బిగ్ బాస్, జహంగీర్ భాష, డిష్ ప్రతాప్, కాంట్రాక్ట్ రైస్ మిల్ ప్రసాద్, శివయ్య స్వామి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# బాపట్లలో స్వాతంత్ర్య వేడుకలు అంబరాన్నంటాయి

**జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన మంత్రి గొట్టిపాటి రవికుమార్**

**బాపట్ల ఆగస్టు 15 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల మహిళా ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అధ్యక్షతనలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ముఖ్య అతిథిగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. పోలీసుల కవాతు, విద్యార్థుల దేశభక్తి గీతాలు, నృత్యాలు, శకటాల ప్రదర్శన ఆకట్టుకున్నాయి. స్వాతంత్ర్య సమరయోధుల కుటుంబ సభ్యులు మరుప్రోలు శ్రీనివాస్ రెడ్డి వెంకటేశ్వరమ్మ, యర్రం అన్నమ్మ, పింగళి వెంకయ్య వారసురాలు పింగళి రమాదేవిని మంత్రి సత్కరించారు. అమర జవాన్ల కుటుంబ సభ్యులు షర్మిల బేగం, షేక్ అత్తరున్నీసా, సింగంశెట్టి నాగ సుజాత, రబియా బీబి లకు నివాస స్థల పత్రాలను అందజేశారు. జిల్లా అభివృద్ధికి అందరూ కృషి చేయాలని, పేదరిక నిర్మూలన, చేనేత అభివృద్ధి, పర్యాటక ప్రోత్సాహానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ పోతుల సునీత, ఎమ్మెల్యేలు వేగేశన నరేంద్ర వర్మ, ఎం.ఎం.కొండయ్య, చేనేత కార్పొరేషన్ చైర్మన్ డా. సజ్జల హేమలత, జిల్లా ఎస్పీ తుషార్ డూడి, అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.




# మహిళలకు ఉచితంగా రైట్ రైట్








**స్త్రీ శక్తి పథకాన్ని ప్రారంభించిన చమర్తి, రాజంపేట లో బస్సుల ప్రారంభం మహిళ పక్షపాతి టిడిపి ప్రభుత్వం**

**రాజంపేట ఆగస్టు 15 ప్రజా జ్యోతి** రాజంపేట ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచితంగా బస్సు ప్రయాణం కల్పిస్తూ రైట్ రైట్ అంటూ మాట నిలబెట్టుకున్న ముఖ్యమంత్రి చంద్రబాబు మహిళా పక్షపాతి గా నిలిచారని రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. సూపర్ సిక్స్ పథకాల హామీల అమలులో భాగంగా శుక్రవారం నాడు రాజంపేట బస్టాండులో ఆయన మహిళలకు ఉచిత బస్సుల ప్రయాణం ప్రారంభించారు. ఇందు కోసం పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, ఎక్స్ప్రెస్ బస్సులను ప్రారంభించారు. ఈ సందర్భంగా బస్టాండులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో చమర్తి మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా స్త్రీ శక్తి పథకం కింద 8500 బస్సులను కేటాయించినట్లు ఆయన తెలిపారు. తెలుగు దేశం ప్రభుత్వం మహిళ పక్షపాతి అని కొని యాడారు. మహిళలకు ఎన్నో సంక్షేమ పథకాలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రవేశ పెట్టారని గుర్తు చేశారు. గత 20 సంవత్సరాల కింద చంద్రబాబు నాయుడు దీపం పథకాన్ని ప్రవేశ పెట్టారని గుర్తు చేశారు. ప్రస్తుతం చంద్రబాబు ముఖ్యమంత్రి అయిన తర్వాత మళ్లీ దీపం 2 పథకాన్ని ప్రవేశ పెట్టి సంవత్సరానికి మూడు సిలిండర్లు ఇచ్చిన ఘనత చంద్రబాబుకు దక్కుతుందన్నారు. ప్రతి మహిళను లక్షలాదికారులు చేయాలని డ్వాక్రా సంఘాలను బలోపేతం చేశారన్నారు. గత ప్రభుత్వంలో పింఛన్ 3 వేలు ఉండేదని కానీ తెలుగు దేశం ప్రభుతం 4వేలు ఫింఛన్ ఇవ్వడం జరిగిందన్నారు. మహిళా పక్షపాత ప్రభుత్వానికి ప్రతి ఒక్కరు ఉండగా ఉండాలని ఆయన సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ భావన, ఆర్టీసీ డిపో మేనేజర్, కూటమి ప్రభుత్వ ముఖ్య నాయకులు కార్యకర్తలు మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

# సెప్టెంబర్ 7, 8 తేదీల్లో ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం జిల్లా మహాసభలు

**పోడూరు, ఆగస్టు 15,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** కౌలురైతుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం పశ్చిమగోదావరి జిల్లా 4 వ మహాసభలను జయప్రదం చేయాలని కౌలురైతుల సంఘం జిల్లా కమిటీ విజ్ఞప్తి చేసింది. సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం పోడూరు మండల కేంద్రంలో సంఘం జిల్లా అధ్యక్షులు కూసంపూడి సుబ్బరాజు అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కేతా గోపాలన్, జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడిశెట్టి రామాంజనేయులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం జిల్లా 4 మహాసభలు సెప్టెంబర్ 7,8 తేదీల్లో పోడూరు మండలం కవిటం లోని మేడపాటి పరశురామరెడ్డి కళ్యాణ మండపంలో జరుగుతున్నాయని తెలిపారు. జిల్లాలో ఆరుగాలం కష్టపడి పంటలు పండించి, ప్రజలకు ఆహార ధాన్యాలు అందిస్తున్న కౌలురైతుల సంక్షేమం రక్షణ కోసం ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల పంఘం నిరంతరం కృషి చేస్తుందన్నారు. కౌలురైతులకు గుర్తింపు కార్డులు, బ్యాంకు రుణాలు వంటి సమస్యలతో పాటు రైతాంగానికి ధాన్యం డబ్బులు వెంటనే ఇవ్వాలని,సాగునీరు ఇవ్వాలని, కాలువల ఆదునీకరణ వంటి సమస్యలపై నిరంతరం పోరాడుతుందన్నారు. రైతాంగ సంక్షేమం కోసం పోరాడే ఆంధ్రప్రదేశ్ కౌలురైతుల సంఘం జిల్లా మహాసభల జయప్రదానికి మిత్రులు, శ్రేయోభిలాషులు ఉద్యోగులు, వ్యాపారులు అందరూ సహాయ సహకారాన్ని అందించాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈసమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు పెచ్చెట్టి నర్సింహమూర్తి,ఆదిరెడ్డి సన్యాసిరావు, ఇంజేటి శేఖర్, బొంతు శ్రీనివాసరావు పాల్గొన్నారు.




## జాతీయ గ్రామీణ ఉపాధి, హౌసింగ్ ఆఫీస్ లలో మువ్వన్నెల జెండా ఎగరలేదు





**ప్రజా జ్యోతి న్యూస్ ఆగస్టు 15 వెల్దుర్తి** మండలంలో ప్రవేట్ ప్రభుత్వ పాఠశాలలో ఆఫీసులలో స్వాతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించినారు, మండలంలో మాత్మ గాంధీ, జాతీయ ఉపాధి పథకం ఆఫీస్ లో జెండా ఎగరలేదు మరియు హౌసింగ్ ఆఫీసులో జెండా ఎగరలేదు వారికి స్వాతంత్రం రాలేదా అని చుట్టుపక్కల వారు ఎద్దేవా చేస్తున్నారు. ఉపాధి పథకం మండలానికి 42గ్రామాలు టి ఏ లు, కంప్యూటర్ ఆపరేటర్లు మండలానికి అంత పెద్ద ఆఫీసర్ ఏపీవో, లక్ష్మన్న అధికారి ఉన్నారు. అంతమంది ఉన్నా జెండా ఎగర లేదు. వారు గవర్నమెంట్ ఉద్యోగులు కాదా గవర్నమెంట్ నుంచి ఆర్థికంగా కూలీలలు అనేక రకాలుగా లబ్ధి పొందుతున్నారు. మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి పథకం అని పేరు కూడా ఉన్నది. కానీ గాంధీ ఆగస్టు 15 స్వతంత్రం తెచ్చినాడు ఆఫీస్ లో జెండా ఎగరలేదు అని ప్రశ్నిస్తున్నారు. హౌసింగ్ ఆఫీస్ లో కూడా కూడా జెండా ఎగరవేయలేదని చుట్టుపక్కల వారు చూసి చెబుతున్నారు గవర్నమెంట్ ఆఫీస్ లో జెండా ఎగర వేయలేదని అధికారులు ఎంత నిర్లక్ష్యంగా ఉన్నారు ఆగస్టు 15 జండా ఎగర వేయలేదు. ప్రైవేట్ స్కూల్లో వారు చిన్న చిన్న ఆఫీసుల లో జెండా ఎగరవేస్తున్నారు గవర్నమెంట్ ఉద్యోగాలు చేస్తున్న జెండా ఎగురవేయలేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు

## బెస్ట్ సర్వీస్ అవార్డు అందుకున్న తహసీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్.

**వరసుగా నాలుగు అవార్డులు అందుకున్న తహసీల్దార్.**



**పోడూరు, ఆగస్టు 15,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** తహసీల్దారుగా ఉత్తమ సేవ ( బెస్ట్ సర్వీసెస్ ) అవార్డును వరుసగా 4 వ సారిఅందుకున్నట్లు పోడూరు తహసీల్దార్ సయ్యద్ మౌలానా ఫాజిల్ తెలిపారు. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, జిల్లా కలెక్టర్ నాగ రాణి చేతుల మీదుగా శుక్రవారం బెస్ట్ అవార్డు అందుకొన్నట్లు అయన తెలిపారు. విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించినందుకు గాను, మరియు రెడ్ క్రాస్ సొసైటీకి రెండు లక్షలు విరాళాలు సేకరించినందుకుగాను ఈ అవార్డు లభించిందన్నారు. ఇంతకు ముందు నర్సాపురం తహసిల్దారుగా 2 సార్లు గత సంవత్సరం ఆగస్టుకు ఏ ఎస్ ఆర్ జిల్లా వి ఆర్ పురం తహసీల్దారుగా ఒక సారి అవార్డులు అందుకొన్నాన న్నారు. విధి నిర్వహణలో సహకరించిన నాపై అధికారులకు, సిబ్బందికి, వీఆర్వోలకు, ప్రజా ప్రతినిధులకు, పార్టీ నాయకులకు, ముఖ్యంగా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా మిత్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

## బాపట్ల మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఎగ్ కార్ట్‌ల పంపిణీ

**మహిళల ఆర్థిక స్వావలంబనకు రాష్ట్ర ప్రభుత్వం కృషి ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు**




**బాపట్ల ఆగస్టు 15 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి)** స్వతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా బాపట్ల మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో ఘనంగా కార్యక్రమాలు నిర్వహించారు. బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు చేతుల మీదుగా, డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ కే. శ్రీనివాసరావు ఆధ్వర్యంలో 4 లక్షల రూపాయల విలువైన ఎగ్ కార్ట్‌లు మరియు వంటసామాన్లు ఎనిమిది మంది మహిళా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, డ్వాక్రా మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్త పథకాన్ని ప్రారంభించిందని తెలిపారు. ఈ పథకం కింద మహిళలు నెలకు రూ.20వేలు నుంచి రూ.30వేలు ఆదాయం పొందేలా 50,000 ఎగ్ కార్ట్‌లను ఉచితంగా అందజేస్తున్నారని చెప్పారు. తొలి విడతలో 250 ఎగ్ కార్ట్‌లు మంజూరు చేయగా, అందులో భాగంగా బాపట్ల జిల్లాకు 8 యూనిట్ల పంపిణీ ఈ రోజు జరిగిందని వివరించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, మహిళా సంఘాల ప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

## రాజుపేటలో స్వాతంత్ర్య వేడుకలు

**త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించిన డా. మోహన్**



**అన్నవరం ప్రజా జ్యోతి రిపోర్టర్ బి ఎస్ వి ప్రసాద్** తుని మండలం రాజుపేట గ్రామంలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. డాక్టర్ మోహన్ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. హ్యూమన్ రైట్స్ స్టేట్ ప్రెసిడెంట్ చల్లా రమేష్ స్వాతంత్ర్య సమరంలో అమరులైన దేశనాయకుల సేవలను స్మరించారు. కార్యక్రమంలో స్టేట్ లీగల్ సెల్ ప్రెసిడెంట్ బత్తుల రవికుమార్, స్టేట్ ఆంటీ కరప్షన్ వైస్ ప్రెసిడెంట్ బద్దరావు, స్టేట్ సోషల్ సర్వీస్ ప్రెసిడెంట్ పల్లా లోవ రాజు, గ్రామ పెద్దలు, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

# తుగ్గలి మండలంలోని జడ్పీహెచ్ఎస్ స్కూల్లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి





ముఖ్య అతిథులుగా రాష్ట్ర టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి తుగ్గలి నాగేంద్ర , మాజీ జెడ్పిటిసి కె ,వరలక్ష్మి

**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి మండలంలోని జడ్పీహెచ్ఎస్ స్కూల్లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.తుగ్గలి సచివాలయంలో మరియు ఎలిమెంటరీ స్కూల్ లో చాలా సంతోషంగా జరిగాయి స్వతంత్ర దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథులుగా.. తుగ్గలి నాగేంద్ర.. తెలుగుదేశం పార్టీ కార్య నిర్వహణ కార్యదర్శి.. వరలక్ష్మి.. మాజీ జెడ్పిటిసి తుగ్గలి.. మరియు తుగ్గలి గ్రామ సర్పంచ్.. సి రవి ప్రసాద్.. విద్యా కమిటీ చైర్మన్.. రంగస్వామి మరియు నాగేష్.. వల్లే వెంకటేష్.. మాజీ ఎంపీటీసీ తుగ్గలి.. తెలుగుదేశం పార్టీ నాయకులు.. కృష్ణయ్య.. మామిళ్ళకుంట తిమ్మప్ప మరియు తుగ్గలి గ్రామ ప్రజలు పాల్గొనడం జరిగినది..

# తిరుపతి క్లాత్ రెడీమేడ్స్ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు







**ఆగస్ట్ 15 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** తిరుపతి క్లాత్ రెడీమేడ్ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా అసోసియేషన్ అధ్యక్షులు ప్రభాకర్ స్వాతంత్ర్య సమరయోధుల చిత్రపటాలకు నివాళు లర్పించి పుష్పాంజలి ఘటించి జాతీయ జెండాను ఆవిష్కరించారు .కార్యక్రమం అనంతరం, స్టార్ డెంటల్ హాస్పిటల్ రూట్ కెనాల్ సెంటర్ డాక్టర్ వంశీకృష్ణ ఆర్ (ఎం.డి.ఎస్), ఇంప్లిమెంట్స్ రూట్ కెనాల్ స్పెషలిస్ట్ ఆధ్వర్యంలో ఉచిత దంత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ వంశీకృష్ణ రెడ్డి దంత ఆరోగ్యం కోసం పాటించాల్సిన జాగ్రత్తలపై వ్యాపారస్తులకు అవగాహన కల్పించారు. అదనంగా, ఈ నెల 15వ తేదీ నుంచి 31వ తేదీ వరకు హాస్పిటల్‌లో కన్సల్టింగ్ ఫీజు, స్కానింగ్ ఫీజు పూర్తిగా మాఫీ చేసి, వస్త్ర వ్యాపారస్తులు, వారి కుటుంబ సభ్యులకు ఉచిత సేవలు అందించనున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం దేశభక్తి ఉత్సాహంతో పాటు సామాజిక సేవకు వేదికైంది.ఈ కార్యక్రమంలో సెక్రటరీ సుబ్రహ్మణ్యం (మణి) , ట్రెజరర్ సాగర్ ప్రత్యేక అతిథిలు గా తిరుపతి క్లాత్ రెడిమేడ్స్ మర్చంట్ అసోసియేషన్,మాజీ అధ్యక్షులు ఆర్ఎస్, రామి రెడ్డి .సురక్ష డెవలపర్స్, వంశీకృష్ణ రెడ్డి, పట్టణంలోని వ్యాపారస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# తుడా కార్యాలయంలో వేడుకగా 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు...





అందరికీ 79 వ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు..
విద్య, వైద్యం, పారిశ్రామిక, వ్యవసాయ రంగాలకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత..
ఆర్థిక సంక్షోభం నుంచి అభివృద్ధి దిశగా తుడా పరుగులు...
తుడా ఆధ్వర్యంలో 10 లక్షల మొక్కలు ఉచితంగా పంపిణీ..
తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి..

**ఆగస్ట్ 15 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** తిరుపతి పట్టణ అభివృద్ధి సంస్థ కార్యాలయంలో శుక్రవారం 79 వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి.. ఈ వేడుకలకు తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై తుడ వైస్ చైర్మన్ శుభం బాన్సల్ తో కలసి మహాత్మా గాంధీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి జాతీయ జెండాను ఎగరవేసి వందనం చేశారు.. ఈ సందర్భంగా తుడా చైర్మన్ మాట్లాడుతూ అందరికీ 79 వ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. దేశ స్వాతంత్రం కోసం పోరాటం సాగించి అసువులు బాసిన ఎందరో త్యాగమూర్తులు వారి ప్రాణాలను అంకితం చేసి భారత జాతిని బ్రిటిష్ వారి బానిస సంకెళ్ల నుంచి విముక్తి కల్పించిన రోజును మనం గుర్తుంచుకోవాలని కోరారు. దేశ స్వతంత్ర పోరాటంలో మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్, జవహర్లాల్ నెహ్రూ, సర్దార్ వల్లభాయ్ పటేల్, భగత్ సింగ్, బాలగంగాధర్ తిలక్, లాల్ బహదూర్ శాస్త్రి, ఝాన్సీ లక్ష్మీబాయి, లాలా లజపతిరాయ్, చంద్రశేఖర్ ఆజాద్,సరోజినీ నాయుడు, అల్లూరి సీతారామరాజు వంటి ఎందరో మహనీయులు ప్రాణ త్యాగం నేటి మన స్వేచ్ఛ స్వతంత్రమని గుర్తు చేశారు. సమ సమాజ స్థాపనలో భాగంగా మన ప్రధాని నరేంద్ర మోడీగారు విజన్ భారత్ 2047 కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని భారతదేశం 100 వ స్వతంత్ర దినోత్సవం నాటికి పూర్తిగా అన్ని రంగాలలో అభివృద్ధి సాధించడం దీని ముఖ్య ఉద్దేశం అన్నారు. ప్రధానంగా దారిద్రరేఖ కు దిగువున వున్నా కుటుంబాలు, యువత, మహిళలు, రైతులు ఈ నాలుగు రంగాల వారు అనే రంగాలలో అభివృద్ధి సాధించి పేదరికన్ని పారదోలడమే లక్ష్యంతో ముందుకు వెళుతున్నామని మీకు మనవి చేసుకుంటున్నాము. అందులో భాగంగానే మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు గౌరవనీయులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు, మరియు యువ నాయకులు రాష్ట్ర మంత్రివర్యులు నారా లోకేష్ బాబు గారు పేదరిక నిర్మూలనక, విద్య, వైద్య, పారిశ్రామిక మరియు వ్యవసాయ రంగాలకు పెద్దపీట వేసి రాష్ట్రాన్ని పేదరికం లేని స్వర్ణాంధ్రప్రదేశ్ గా చేయడానికి అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. వారికి మనమందరం సహాయ సహకారాలు అందించవలసినదిగా మనవి చేసుకుంటున్నాను. గత పాలకుల అస్తవ్యస్త పాలన మూలంగా తుడా సంస్థ ఆర్థిక సంక్షోభంలోకి నెట్టివేయబడిందని ఇలాంటి తరుణంలో నన్ను సంస్థ అధ్యక్షులుగా నియమించి సుమారు మూడు నెలలు కావస్తోందన్నారు. ఈ సంస్థను ఆర్థిక సంక్షోభం నుంచి అభివృద్ధి దిశగా తీసుకెళ్లడానికి తుడా పరిధిలో అందరూ ప్రజాప్రతినిధుల సహాయ సహకారాలు తీసుకుంటూ ఇప్పటివరకు కొన్ని అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చేయడం జరిగిందని వివరించారు. మురుగునీటి పారుదల వ్యవస్థను మెరుగుపరచడం, రహదారుల మరమ్మత్తులు మరియు నిర్మాణం చేపట్టడం, తాగునీటి సరఫరాను మెరుగుపరచడం చేస్తున్నామన్నారు. తుడా చరిత్రలో మొదటిసారిగా తుడా పరిధిలోని పంచాయతీ సెక్రటరీలకు లేఅవుట్లు మరియు భవన నిర్మాణాలకు



సంబంధించిన రూల్స్ గురించి శిక్షణ ఇవ్వడం జరిగిందని చెప్పారు. ఏ డే విత్ తుడా చైర్మన్ కార్యక్రమాన్ని ప్రతి నియోజకవర్గంలో సంబంధిత శాసనసభ్యులతో కలిసి తొలిసారి శ్రీకాళహస్తి నియోజకవర్గం లో అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభించడం జరిగిందని పేర్కొన్నారు. విజన్ 2047 ద్వారా తుడా పరిధిలోని చెరువులు సుందరీకరణ చేస్తున్నామన్నారు. తుడా పరిధిలోని అన్ని గ్రామాలలో మొక్కలు పెంపకాన్ని ప్రోత్సహించడానికి తుడా 10 లక్షల మొక్కలను ఉచితంగా పంపిణీ చేస్తుందని తెలియజేశారు. ఇలాంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి తుడా సంస్థకు పూర్వైభావాన్ని తీసుకొచ్చే దిశగా సంస్థలోని అధికారులు అందరూ కష్టపడి పనిచేసే సంస్థను మరియు రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించాల్సిందిగా కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో తుడా అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ప్రతి ఇంటిపై వెన్నెల జెండా ఎగరాలి ఎంపీడీవో తేజోష్ణ



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** స్వాతంత్రోద్యమ స్ఫూర్తితో ప్రతి ఇంటి పై మండలంలోని ప్రతి కార్యాలయంలోనూ ఇప్పుడు రంగుల మూడువేల జెండా ఎగరవేసి వందనం సమర్పించాలని ఎంపీడీవో తేజస్విన పేర్కొన్నారు ఈ మేరకు హార్బర్ తీరంగా కార్యక్రమంలో భాగంగా ఎంపీడీవో తేజోష్ణ మాట్లాడుతూ అమృత్ మహోత్సవం లో భాగంగా స్వాతంత్ర దినోత్సవం సత్కరించుకొని ఇంటింటా జాతీయ పథకాన్ని ఎగరవేయాలని ఎంపీడీవోతెజేష్ణ అన్నారు ఈ కార్యక్రమంలో ద్వార తీరంగా ప్రతి ఇంట జండా ఉద్యమాన్ని బలోపేతం చేయాలని కోరారు 1947 జులై 22 సువర్ణ పథకాన్ని ఆమోదించిన విషయాన్ని ప్రస్తావించారు

## నగదు బహుమతిని అందజేసిన జొన్నగిరి హైస్కూల్ పాఠశాల మాజీ విద్యా కమీటి చైర్మన్ గుంత రఘు



**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి మండల పరిధిలోని జొన్నగిరి గ్రామంలో జడ్పీ పి హెచ్ హై స్కూల్లో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది,గత సంవత్సరం పదవ తరగతిలో పాఠశాలలో మొదటి స్థానం శిల్ప కు 2500/- , రెండవ బహుమతి మురళి నాయక్ :-1500/- మూడవ బహుమతి శివ శంకర్ నాయక్:-1000- రూపాయలు అందజేశారు. విద్యార్థులందరు బాగా చదివి, భవిష్యత్తు లో ఉన్నత స్థాయికి ఎదగాలి అని అభినందించారు. పాఠశాల హెడ్మాస్టర్ వెంకటలక్ష్మి, సీనియర్ ఉపాధ్యాయులు రాజమోహన్,రవి కిషోర్,నెలురప్ప, సి.ఆర్.పి నాగేష్.ఈ కార్యక్రమానికి విద్యార్థిని విద్యార్థులు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొనడం జరిగింది.

## ఉత్తమ ఆర్డీవో గా ప్రశంసా పత్రం అందుకున్న బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన్.



**గోపవరం ఆగస్టు 15( ప్రజా జ్యోతి న్యూస్)** 79 వ గణతంత్ర దినోత్సవ సందర్భంగా కడప రాష్ట్ర మైనార్టీ శాఖ మరియు న్యాయశాఖ మంత్రివర్యులు ఎన్.ఎం.డి.పారుక్ మరియు కడప జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ , కడప జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ చేతుల మీదుగా ఉత్తమ ఆర్డీవోగా ప్రశంషా పత్రం అందుకున్న బద్వేల్ ఆర్డీవో చంద్రమోహన్ అందువల్ల ఆయనకు బద్వేల్ రెవెన్యూ డివిజన్లో పనిచేస్తున్న రెవెన్యూ అధికారులు, పోలీసు అధికారులు, పంచాయతీరాజ్ అధికారులు, ఎన్జీవోలు, ప్రజలు ,రాజకీయ నాయకులు మీడియా మిత్రులు అందరూ ఆయనను అభినందిస్తున్నారు ఈ సందర్భంగా ఆర్డీవో చంద్రమోహన్ మాట్లాడుతూ నాకు ఉత్తమ ఆర్డిఓ గా ప్రశంసా పత్రం రావడం చాలా సంతోషదాయకం అని అంతేకాకుండా నాకు బాధ్యత గా ప్రజలకు సేవ చేయడం మరింత పెంచిందని ఆయన తెలిపారు ప్రతిరోజు ప్రజా సమస్యల పైన ప్రజలకు మేలు జరిగేలా చేస్తానని ఈ సందర్భంగా ఆయన మీడియాతో తెలిపారు ప్రశంసా పత్రం అందుకుంటున్న కార్యక్రమంలో కడప జిల్లా జాయింట్ కలెక్టర్ అతిథి సింగ్ తదితరలు అధికారులు పాల్గొన్నారు.

## కలెక్టర్ చేతులు మీదగా ఉత్తమ సేవ ప్రశంసా పత్రం అందుకున్న డిప్యూటీ రేంజ్ అధికారి ఓబులేష్



**ఒంటిమిట్ట ఆగస్టు15** సిద్ధవటం మండలం అటవీశాఖ కార్యాలయంలో డిప్యూటీ రేంజ్ అధికారిగా విధులు నిర్వహిస్తున్న ఓబులేసు కు ఆగస్టు 15 స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా కడప జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా ఉత్తమ సేవా ప్రశంసా పత్రం అందుకోవడం జరిగింది డిప్యూటీ రేంజ్ అధికారి ఓబులేసు అటవీ శాఖలో ఉత్తమ సేవలందించి లంకమళ్ళ అభయారణ్యం నుండి ఎర్రచందనం అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసి ఎర్రచందనం స్మగ్లర్ల ఏరువేతకు ఆయన చేసిన కృషి కృషికి ప్రభుత్వం ఉత్తమ సేవ ప్రశంసా పత్రాన్ని అందించి అభినందించడం జరిగింది ఈ సందర్భంగా డిప్యూటీ రేంజ్ అధికారి ఓబులేసు మాట్లాడుతూ నాకు ఈ ప్రశంసా పత్రం రావడం చాలా సంతోషంగా ఉందని అడవి సంపదను కాపాడడం నా బాధ్యతని అటవీ సంపదను తరలించకుండా జిల్లా ఫారెస్ట్ అధికారి ఆదేశాల మేరకు నిఘా ఉంచామన్నారు సిద్దోటం బద్వేల్ రహదారి అటవీ ప్రాంతంలో అడవి జంతువులకు ఎటువంటి ప్రమాదం జరగకుండా వాహన దారులు నెమ్మదిగా వెళ్లాలని సూచనలు చేస్తున్నమ న్నారు వన్యప్రాణులను కాపాడాల్సిన బాధ్యత ప్రజలందరి పైన కూడా ఉందన్నారు

# జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు







**ఆగస్ట్ 15 తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయం తిరుపతిలో ఈరోజు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ జిఎస్సార్ కృష్ణమూర్తి జాతీయ పతాకాన్ని ఎగరవేయడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశ్వవిద్యాలయంలో ఎన్నో అభివృద్ధి పనులు చేస్తూ, విద్యార్థుల సంక్షేమము, అదే విధంగా సంస్కృతభాష అభ్యున్నతే ధ్యేయంగా ముందుకు వెళ్తున్నామని సూచించారు. ప్రతి ఒక్కరు కూడా దేశభక్తి కలిగి ఉత్తమ మార్గంలో ముందుకు వెళ్లాలని దేశాభివృద్ధికి ముందుకు రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయం అకాడమిక్ డీన్ ప్రొఫెసర్ రజనీకాంత్ శుక్లా కార్యక్రమాన్ని దిగ్విజయంగా ముందుకు నడిపించడం జరిగినది. విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ .కె.వెంకటనారాయణ రావు ప్రత్యేక శుభాభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమానికి కూడా కోఆర్డినేటర్గా అసిస్టెంట్ ఫిజికల్ డైరెక్టర్ వి సేతురాం మరియు డా.సి.గిరి కుమార్ వ్యవహరించి కార్యక్రమాన్ని చక్కగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయంలోని విభిన్న విభాగాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొని జాతీయ పతాకానికి వందనం చేయడం జరిగినది.

# మాధవరం-1లో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**సిద్ధవటం ఆగస్టు 15 ప్రజా జ్యోతి న్యూస్** సిద్దవటం మండలం మాధవరం-1 బస్టాండు కూడలి నందు పార్వతీపురం యస్.పి.బి.వి.డి సభా హైస్కూలు విద్యార్థులు మరియు ఉపాధ్యాయులు, గ్రామస్థులు ఘనంగా 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. పార్వతీపురం యస్.పి.బి.వి.డి పాఠశాల నుండి విద్యార్దిని, విద్యార్దులు మాధవరం-1 బస్టాండు వరకు జాతీయ జెండాలతో పలు స్వాతంత్ర్య సమరయోధుల వేషధారణలతో ర్యాలీగా దేశభక్తి గీతాలను ఆలపిస్తూ చేరుకున్నారు అనంతరం ఒంటిమిట్ట జెడ్పిటిసి ముద్దుక్రిష్ణారెడ్డి చేతుల మీదుగా జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా పలువురు చిన్నారులు దేశభక్తి గేయాలకు నృత్యం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మేరువ మధు సూదన్, మేరువ జయరామయ్య మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో ఎంతోమంది ప్రాణ త్యాగాలు చేయడం వల్ల ఈరోజు మనం స్వేచ్ఛగా జీవిస్తున్నామని అలాగే వారిని




మరవకుండా వారిని స్ఫూర్తిదాయకంగా తీసుకుని ప్రతి ఏటా ఈ స్వాతంత్ర్య వేడుకలు జరుపుకుంటున్నామని అన్నారు ఈ కార్యక్రమంలో యన్.డి.ఏ కూటమి యువనాయకుడు దేరంగుల శ్రీకాంత్, అవ్వారు రవిశంకర్, పుత్తా సుధీర్ రాయల్, బిట్టా సాయి, వెంకటేశు, విద్యార్దిని, విద్యార్దులు, ఉపాద్యాయులు పాల్గొన్నారు.

# భారతదేశ క్షేమం కొరకు ప్రత్యేక ప్రార్థనలు...

పాస్టర్ పి.మహేష్

**సిద్ధవటం ఆగస్టు 15 ప్రజా జ్యోతి న్యూస్** కడప నగరం 48 డివిజన్ కృపా కాలనీ నందు శుక్రవారం న్యూ నేటివ్ కృపా మినిస్ట్రీస్ అధ్యక్షులు పాస్టర్ పి.మహేష్, సిస్టర్ శాంతమ్మ గార్ల అధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బుడగజంగం సంక్షేమ సంఘం జిల్లా నాయకులు డి.శ్రీరాములు, దుపం రాజు లు హాజరైయ్యారు. ఈ సందర్భంగా జెండా వందనం చేసిన అనంతరం పాస్టర్ పి.మహేష్ మాట్లాడుతూ మాట్లాడుతూ దేశం కోసం ప్రాణాలు కోల్పోయిన స్వాతంత్ర సమరయోధులను జ్ఞాపకం చేసుకున్నారు. అదే విధంగా ప్రతి ఒక్కరూ కుల మతాలకు అతీతంగా ఐక్యతగా జీవిస్తూ, ఆధ్యాత్మికంగా ఎదిగి స్వేచ్ఛగా జీవిస్తూ, ప్రేమ కలిగి కలిసి కట్టుగా వుండేదే స్వాతంత్ర్య దినోత్సవానికి నిదర్శనమని వర్ణించారు. అదే విధంగా యువతి యువకులు చెడు అలవాట్లను విడచి అందరూ దైవ భక్తిలో వుండి పిల్లలు తల్లి దండ్రులను గౌరవించి దేశ పౌరునిగా జీవించాలని, రాజుల కొరకు, అధికారుల కొరకు, రైతన్నల కొరకు ప్రతి ఒక్కరూ క్షేమంగా వుండాలని వచ్చిన భక్తులతో కలిసి ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ పెద్దలు పి.రవితేజ, శాంతిరాజు, రోజా, సుగుణమ్మ, రామంజినమ్మ,



నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

# తాడిపూడి గ్రామంలో ఘనంగా 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**తాళ్లపూడి, ఆగస్టు 15, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం తాడి పూడి గ్రామంలో విశాల సహకార పరపతి సంఘం నందు అధ్యక్షులు నామా. వెంకట సుబ్బారావు (కొండబాబు) చేతుల మీదగా జండా ఆవి ష్కరణ జరిగింది. గ్రామ పంచా యతీ నందు సర్పంచ్ నామా. శ్రీనివాస్ (గోపాలం) జాతీయ పతాకాన్ని ఎగురవేసి గ్రామస భను నిర్వహించారు. పాఠశా లల నందు పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో జెండా వందనం జరిగింది. అనంతరం సొసైటీ నందు ఏర్పాటుచేసిన సభలో అధ్యక్షులు నామా. కొండబాబు గ్రామంలో ఉన్న ఎం.పీ.పీ స్కూల్ విద్యార్థులకు పుస్త కాలు, పెన్నులు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ దేశస్వాతంత్ర్యం కోసంప్రాణత్యాగం చేసిన అమర వీరులను యొక్క గొప్ప తనాన్నివివరించారు ప్రజాస్వామ్యం, సమానత్వం, సార్వభౌ మత్వం అనే విలువలను మన హృదయాల్లో నిలుపుకొని, దేశ అభివృద్ధి





కోసం ప్రతి పౌరుడూ కృషి చేయాలన్నారు.దేశానికి రైతే రాజు ,రైతు బాగుంటే దేశం సుభిక్షంగా ఉంటుందని, గ్రామ రైతులకు ఏ సమస్య వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని రైతులకు తెలిపారుఅనంతరం సొసైటీలో నూతన లాకర్ ను ప్రారంభించారు ఈ లాకర్ గ్రామ రైతులకు ఉపయోగ పడేలా ఉంటుందని తెలిపారు ఈ లాకర్ కోసం 5000 రూపా యలు డిపాజిట్ చేస్తే తద్వారా వచ్చే వడ్డీ లాకర్ హోల్డర్ ఎకౌంటు లో జమవుతుంద న్నారు ఈ లాఖరుకు సంవత్స రానికి 1000 రూపా యలు అద్దె చెల్లించాల్సి ఉందన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లింగంపల్లి. సత్యనా రాయణ, తెలుగు యువత నాయకులు సిద్ధన రాధాకృష్ణ, సొసైటీ డైరెక్టర్లునామా. రంగనాయకులు, గొంతు. రమేష్ సొసైటీ సెక్రెటరీ, బొర్రా. రామ చంద్రం, సచివాలయ సిబ్బంది ఉపాధ్యాయులు, అంగన్వాడి సిబ్బంది, గ్రామ టిడిపి అధ్యక్షులు తిరుమల శెట్టి సత్యనారాయణ వీరిశెట్టిరాంబాబు ,కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## ఆటో యూనియన్ ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** పామిడి పట్టణంలో పంచాయతీ కార్యాలయం ఎదుట ఆటో యూనియన్ ఆధ్వర్యంలో 79వ స్వతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు ముఖ్యఅతిథిగా వచ్చినటువంటి ఎస్సై సురేష్ బాబు సిపిఐ రహీం చేతుల మీదుగా జెండా ఆవిష్కరించారు ఎస్సై సురేష్ బాబు రహీం మాట్లాడుతూ 79వ స్వతంత్ర వేడుకలు ఆటో యూనియన్ ఆధ్వర్యంలో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉంది ఎందుకంటే మనమందరం గత 79 సంవత్సరాల క్రితం ఏ పని చేయాలన్నా ఎక్కడికి పోవాలన్నా ఏ పని చేయాలన్నా బ్రిటిష్ వారి చేతులు ఉండేది కానీ మన స్వతంత్రం కోసం మహానుభావులు ఎందరో ప్రాణ త్యాగాలు చేసి స్వతంత్రం తెచ్చారు ఇప్పుడు మనమందరం స్వేచ్ఛగా జీవిస్తున్నామంటే స్వతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నాం మహానుభావులు చేసిన పుణ్యమైన అని చేసిన సేవలు కొనియాడారు ఈ కార్యక్రమంలో నాగరాజు, మూర్తి, రంగనాయకులు,టమోటా భాష, మసూద్ వలి, జనసేన పార్టీ నాయకులు కరూర్ జగదీష్,షేక్షావలి,వడ్డే రాము, జమీర్,ఖాజా,ఆటో యూనియన్, సభ్యులు మరియు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## దారుస్సలాం స్కూల్ లో ఘనంగా జరిగిన 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**సిద్ధవటం ఆగస్టు 15 ప్రజా జ్యోతి న్యూస్** కడప నగరంలోని బిల్టప్ సర్కిల్ దగ్గర ఉన్న దారుస్సలాం ఇస్లామిక్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను నిర్వహించారు. తొలుత స్కూల్ కరస్పాండెంట్ సయ్యద్ మొహమ్మద్ దస్తగీర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వాతంత్రం కోసం ఎందరో మహానుభావులు ఎన్నో పోరాటాలు చేసి భారతదేశం స్వాతంత్రం కోసం ఎన్నో త్యాగాలు చేసిన స్వాతంత్ర సమరయోధులు సేవలు మరువలేమన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ షేక్ మొహమ్మద్ రిజ్వాన్, ఆర్మీ మాజీ ఆఫీసర్ షేక్ నిజాముద్దీన్, పలువురు ప్రముఖులు, ఉపాధ్యాయులు, స్కూల్ స్టాఫ్, విద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఒంటిమిట్ట జడ్పీటీసీ ఎన్నికల్లో టీడీపీ విజయానికి తోడ్పడిన వారికి కృతజ్ఞతలు

టిడిపి నాగ మునిరెడ్డి



**సిద్ధవటం ఆగస్టు 15 ప్రజా జ్యోతి న్యూస్** ఒంటిమిట్ట జడ్పీటీసీ ఉపఎన్నికల్లో విజయపథంలో గెలిచేందుకు సహకరించిన మంత్రివర్యులు రామ ప్రసాద్ రెడ్డి మంత్రివర్యులు ఫరూక్ చిలకలూరిపేట ఎమ్మెల్యే పత్తిపాటి పుల్లారావు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటం రెడ్డి శ్రీధర్ రెడ్డి రాజంపేట పార్లమెంట్ అధ్యక్షులు చమ్మార్తి.జగన్ మోహన్ రాజు అబ్సర్వర్ చిట్టీ బాబు.రవినాయుడు రెడ్డి నారాయణ పార్లమెంట్ కార్యదర్శి నాగముని రెడ్డి వారికిహృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలే ఈరోజు జడ్పిటిసి ఉప ఎన్నిక లో టిడిపి అభ్యర్థులు విజయం సాధించడం జరిగిందని ఆగస్టు 15 న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నారా లోకేష్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభించడం జరిగిందని మహిళలు చాలా సంతోషంగా ఉన్నారు అన్నారు

## దీప్తి స్కూల్లో ఘనంగా 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్ జవహర్




**కొవ్వూరు/తాళ్లపూడి, ఆగస్టు 15, ప్రజాజ్యోతి న్యూస్** కొవ్వూరు మండలం వేము లూరు గ్రామం లోని దీప్తి స్కూల్ లో జరిగిన 79 వ స్వాత్రంత్ర దినోత్సవ వేడుకలో ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్క రించిన ఎస్సీ కమిషన్ చైర్మన్, మాజీ మంత్రి కె .ఎస్ .జవహర్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూదేశ స్వాతంత్రం కోసం పోరాటం సాగించి అసు వులు బాసిన ఎందరో త్యాగ మూర్తులు వారి ప్రాణాలను అంకితం చేసి భారత జాతిని బ్రిటిష్ వారి బానిస సంకెళ్లు నుంచి విముక్తి కల్పించిన రోజును స్వాతంత్ర్య దినో త్సవంగాజరుపుకుంటున్నామని తెలియజేశారు. విద్యార్థు లందరూ చక్కగా చదువు కునిభవిష్యత్తులో ఉన్నత స్థానంలో నిలిచి గ్రామా నికి ,తల్లిదండ్రులకు, ఉపాధ్యా యులకు మంచి పేరుప్రతిష్టలు తీసుకురావాలని ఆకాంక్షిం చారు చిన్నారులు స్వాతంత్ర్య సమరయోధుల వేష దారణలు ప్రత్యేకంగా నిలిచి అందరిని ఆకట్టుకు న్నాయి ఈ కార్యక్ర మంలో పాఠశాల ఉపాధ్యా యులు, జిల్లా తెలుగు యువత నాయ కులు నామా. సురేంద్ర కుమార్, పసలపూడి బోస్, ఆకుమర్తి చిన్న,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# తాళ్లపూడి మండలంలో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు








**తాళ్లపూడి ,ఆగస్టు15, ప్రజాజ్యోతి న్యూస్** స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా మండలంలోని తాసిల్దార్ కార్యాలయం, మండల పరిషత్, పోలీస్ స్టేషన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం , మండలంలోని ప్రతి గ్రామ సచివాలయం, సొసైటీ లు ప్రభుత్వ మరియు ప్రైవేటుపాఠశాలలలోస్వాతంత్ర్య సమరయోధుల చిత్ర పటాలకు నివాళులర్పించి పుష్పాంజలి ఘటించి జెండా ఆవిష్కరణ చేసి 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించి అనంతరం ఆయా శాఖల అధికారులు మాట్లాడుతూ దేశ స్వాతంత్రం కోసం ప్రాణాలు త్యాగం చేసిన అమరవీరుల యొక్క గొప్పతనాన్ని వివరించారు . ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు,ఆయా శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# పోడూరు పెద్ద పేటలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుక.

**ప్రధానోపాధ్యాయులు కర్ని కృపారావు ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన స్వతంత్ర దినోత్సవ వేడుక.**


**విద్యార్థిని విద్యార్థులకు మిఠాయిలు,బిస్కెట్లు అందించిన పెద్దపేట పెద్దలు, సంఘస్తులు.**

**పోడూరు ఆగస్టు 15 ప్రజాజ్యోతి ప్రతినిధి :** పోడూరు పెద్దపేట,ఎస్ డబ్ల్యూ పాఠశాల ఆవరణంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కర్ని కృపారావు ఆధ్వర్యంలో, పెద్దపేట పెద్దలు గెద్దం భాస్కరరావు, నందమూరి కన్నమరాజు,గంటా లాల్ బాబు,కాకర వెంకటేశ్వరరావు,అధ్యక్షతన 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుక ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు, మా తెలుగు తల్లికి మల్లెపూదండ, వందేమాతరం, జనగణమన వంటి దేశభక్తి గీతాలను ఆలపించారు,కాగా త్రివర్ణ పతాకాన్ని పాఠశాల ఎస్ఎంఎస్సీ చైర్మన్ మానుపాటి మునలయ్య ఆవిష్కరించారు. ఈ సందర్భంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా ప్రధానోపాధ్యాయులు కర్ని కృపారావు మాట్లాడుతూ, ఎందరో మహానుభావులు,మహోన్నత వ్యక్తులు చేసిన త్యాగాల ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వాతంత్ర్యమని తెలియజేశారు. తదనంతరం 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్య అతిథిగా పాల్గొన్న గంటా లాల కిషోర్ మాట్లాడుతూ మహాత్మా గాంధీ సుభాష్ చంద్రబోస్ జవహర్లాల్ నెహ్రూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, అల్లూరి సీతారామరాజు, వంటి మహోన్నతులు, స్వాతంత్ర సమరయోధులు అహర్నిశలు కష్టపడి పోరాడి సాధించుకున్న స్వాతంత్రం ఎంతో అమూల్యమైనదని పేర్కొన్నారు.కాబట్టి వారు త్యాగాల ఫలితాల్ని వృధా కాకుండా విద్యార్థినీ విద్యార్థులు క్రమశిక్షణతో కష్టపడి చదువుకుని దేశ భవిష్యత్తుకు పునాదులు వేయటానికి ఇంజనీర్లుగాను డాక్టర్లు గాను ఉపాధ్యాయులు గాను, మేధావులుగాను పండితులుగానూ స్థిరపడాలని పిలుపునిచ్చారు. మరీ ముఖ్యంగా చెడు వ్యసనాలకు బానిసలుగా కాకుండా కన్న తల్లిదండ్రులను గౌరవిస్తూ సన్మార్గంలో ప్రయాణిస్తూ దేశ ప్రగతిలో పాలుపంచుకుని దేశానికి ఉపయోగపడే వ్యక్తులుగా విద్యార్థిని విద్యార్థులు



తయారైనప్పుడే మన దేశానికి నిజమైన స్వాతంత్ర దినోత్సవం వచ్చిన రోజు అని అన్నారు.ఈ కార్యక్రమంలో గంటా నాగరాజు తాడిపర్తి వెంకటేశ్వరరావు, పుచ్చకాయల వసంత కుమార్, గుమ్మళ్ళ చంద్ర బాబు ఆంద్రు సతీష్, గంటా సూర్య ప్రకాష్,చెట్టుబత్తుల అర్జున్,అరిగేల వివేక్,తదితరులు పాల్గొన్నారు.

# పుట్టుకతోనే చెవిటి మూగి ఉన్న వారికి పింఛన్ ఎలా తొలగిస్తారు సారూ!



Government of Andhra Pradesh
CERTIFICATE FOR PERSON WITH DISABILITY
Kadapa District, is suffering from Permanent disability of the following category:-
Hearing Impairment (Profound).
Loss of 102(One Hundred Two ) decibels in the better ear in the conversational range of frequencies.
Cause of Disability : Congenital.
CONGENITAL DEAF AND DUMB .
Re-assessment of this case is not recommended.
Percentage of disability in his case is 100% [Hundred percent].
Identification Marks of Person with Disability:-
a)A Black Mole On The Eye .
b)A Black Mole On The .
Signature/Thumb impression of Person with Disability
Signature Dr. C H VENKATASUBBIAH Designation: ASSOCIATE PROFESSOR Regn.No : 16744
Signature Dr. G SRENIVASULU Designation: ASST PROFESSOR Regn.No : 56964
Signature Dr. T RAM SHARAN Designation: SUPERINTENDENT Regn.No : 10039



**బద్వేల్ ఆగస్టు 15( ప్రజా జ్యోతి న్యూస్)** రాష్ట్ర ప్రభుత్వం నకిలీ పింఛన్ ఏరివేత మొదలుపెట్టింది. ఈ నకిలీ పింఛన్ల ఏరివేతలో భాగంగా పుట్టుకతోనే చెవిటి,మూగి ఉన్న వారి పింఛన్ కూడా తొలగించింది. కాశినాయన మండలం గొంటువారిపల్లె గ్రామములో వేములకోట బాలయ్య కుమారుడు వేములకోట జమాలయ్యకు పింఛన్ తొలగిస్తున్నట్లు పంచాయతీ సెక్రటరీ శుక్రవారం నోటీస్ జారీ చేశారు. జమాలయ్య తల్లి అసానమ్మ మాట్లాడుతూ నా కొడుకు పుట్టుకతోనే చెవిటి, మూగవాడు సదరం లో 100 శాతం అంగవైకల్యం ఉంటే ఏవిధంగా పింఛన్ తొలగిస్తారని మండిపడ్డారు. 100% అంగవైకల్యం ఉంటే ఈరోజు 40 శాతం ఉందని పింఛన్ తొలగించడం దారుణమన్నారు. ఇప్పటికైనా అధికారులు ఎంక్వయిరీ చేసి మాకు న్యాయం చేయాలని కోరారు. అధికారులు నకిలీ పొందే వారిని గుర్తించి పెంచన్లను తొలగించండి అంతే కానీ అర్హులైన మాలాంటి నిరుపేదల వారి పింఛన్లు తొలగించ వద్దని జమాలయ్య తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు.

# గిరిజన బాలికల ఆశ్రమ పాఠశాల వన్ లో జాతీయ జెండాను ఎగరవేసిన విద్యా కమిటీ చైర్మన్ శిరీష

. వైస్ చైర్మన్ దేముడు.

**అనంతగిరి మండలం ఆగస్టు 15. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** మండల కేంద్రమైన అనంతగిరి గిరిజన బాలికల ఆశ్రమం పాఠశాల వన్ లో శుక్రవారం నాడు 79.వ స్వతంత్ర దినోత్సవం పురస్కరించుకొని పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ శిరీష. వైస్ చైర్మన్ దేముడు ముఖ్య అతిథులుగా పాల్గొని పాఠశాల ఉపాధ్యాయ. విద్యార్థుల సమక్షంలో జాతీయ జెండాను ఎగరవేశారు. అంతకుముందు విద్యార్థినిలు గౌరవ వందనం చేపట్టి జాతీయ గీతాలను ఆలపించారు. అనంతరం గిరిజన మండల విద్యాశాఖ అధికారి.పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. శ్యామ సుంద్రావులు మాట్లాడుతూ ఎందరోమహానుభావుల త్యాగాల ఫలితాల వలన భారతదేశానికి 1947.వ సంవత్సరం ఆగస్టు 15. న స్వతంత్రం ఏర్పడిందని అప్పటినుండి నేటి వరకు భారత ప్రజలు ప్రతి ఏడాది స్వతంత్ర దినోత్సవలు జరుపుకుంటున్నారని.ఈ ఏడాది 79.వ స్వతంత్ర దినోత్సవం పాఠశాల విద్యార్థిను లు ప్రజా ప్రతినిధులు. విద్యా కమిటీ చైర్మన్లు. తల్లిదండ్రులసమక్షంలో జరుపుకోవడం ఎంతో ఆనందకరమైన సమయమని అన్నారు. దేశ నాయకుల త్యాగాలను ఫలితాలను దృష్టిలో పెట్టుకొని విద్యార్థినిలు విద్యపై దృష్టి సారించి క్రమశిక్షణ తో కూడిన విద్యను పొందిన నాడే ఉన్నత శిఖరాలకు ఎదిగిసమసమాజ నిర్మాణానికి పునాదులుగా నిలుస్తారని విద్యార్థినులకు సూచించారు. అదేవిధంగా అనంతగిరిమండల జడ్పి.టి.సి సభ్యుడు గంగరాజు మాట్లాడుతూ స్వతంత్ర దినోత్సవం విలువలను ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు ఈ కార్యక్రమంలో



పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది పి.డి అప్పలరాజు సుబ్బారావు. నరాజిప్రసాద్. రాధిక.అప్పలరాజు.కమల.అనిత తదితరులు వేడుకల్లో పాల్గొన్నారు.

# ఆటో యూనియన్ ఆధ్వర్యంలో స్వతంత్ర దినోత్సవ వేడుకల..

**ప్రజా జ్యోతి రిపోర్టర్ మధు పామిడి...** పామిడి పట్టణంలో పంచాయతీ కార్యాలయం ఎదుట ఆటో యూనియన్ ఆధ్వర్యంలో 79వ స్వతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహించారు ముఖ్యఅతిథిగా వచ్చినటువంటి ఎస్సై సురేష్ బాబు సిపిఐ రహీం చేతుల మీదుగా జెండా ఆవిష్కరించారు ఎస్సై సురేష్ బాబు రహీం మాట్లాడుతూ 79వ స్వతంత్ర వేడుకలు ఆటో యూనియన్ ఆధ్వర్యంలో జరుపుకోవడం చాలా సంతోషంగా ఉంది ఎందుకంటే మనమందరం గత 79 సంవత్సరాల క్రితం ఏ పని చేయాలన్నా ఎక్కడికి పోవాలన్నా ఏ పని చేయాలన్నా బ్రిటిష్ వారి చేతులు ఉండేది కానీ మన స్వతంత్రం కోసం మహానుభావులు ఎందరో ప్రాణ త్యాగాలు చేసి స్వతంత్రం తెచ్చారు ఇప్పుడు మనమందరం స్వేచ్ఛగా జీవిస్తున్నామంటే స్వతంత్ర దినోత్సవం జరుపుకుంటున్నాం మహానుభావులు చేసిన పుణ్యమైన అని చేసిన సేవలు



కొనియాడారు ఈ కార్యక్రమంలో నాగరాజు, మూర్తి, రంగనాయకులు,టమోటా భాష,మసూద్ వలి, జనసేన పార్టీ నాయకులు కరూర్ జగదీష్,షేక్షావలి,వడ్డే రాము,



జమీర్,ఖాజా,ఆటో యూనియన్, సభ్యులు మరియు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## శ్రీ రాజరాజేశ్వరి టీ స్టాల్ ప్రారంభం

.ముఖ్య అతిథిగా హాజరైన ఎస్సీ కమిషన్ చైర్మన్ కె.ఎస్. జవహర్





**తాళ్లపూడి ఆగస్టు15, ప్రజాజ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం తాళ్లపూడి బస్టాండ్ నందిని బేకరీ ఎదురుగా కొప్పాక . నరసయ్య చే ఏర్పాటుచేసిన శ్రీ రాజరాజేశ్వరి టీ స్టాల్ నూతన వ్యాపారాన్ని ప్రారంభిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కమిషన్ చైర్మన్ కే.ఎస్ జవహర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నూతన వ్యాపారం అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. ఫాదర్ జాన్ ప్రార్థనలు చేసి దీవెనలు అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా తెలుగు యువత నాయకులు నామా. సురేంద్ర కుమార్, ఆత్కూరి. రాంబాబు, మల్లిపూడి.రాంబాబు, మెరిపో. వెంకట్రావు పసలపూడ .సుభాష్ చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు

## పాలకొల్లు ఎక్సైజ్ స్టేషన్ దాడులలో బెల్ట్ షాపు నిర్వాహకుడి అరెస్టు.

ఆరు మద్యం సీసాల స్వాధీనం.



**పాలకొల్లు ఆగస్టు 15 ప్రజాజ్యోతి ప్రతినిధి :** పాలకొల్లు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో శుక్రవారం నిర్వహించిన ఆకస్మిక దాడులలో పాలకొల్లు టౌన్ లో అక్రమంగా ప్రభుత్వ నిబంధనలకు వ్యతిరేకంగా మద్యాన్ని విక్రయిస్తున్న పి శ్రీనివాస్ అనే వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్దనుండి 6 మద్యం బాటిళ్ళను స్వాధీనం చేసుకోవడం జరిగిందని ప్రొహిబిషన్ ఎక్సైజ్ సిఐ మద్దాల శ్రీనివాస్ తెలియజేశారు.ఈ దాడులలో ఎస్ఐ పి.మహేష్, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ మద్దాల శ్రీనివాస్ మాట్లాడుతూ బెల్ట్ షాపులు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఘనంగా జిల్లా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పొందూరు మండల కేంద్రంలో పంచాయతీ ఈ.ఓ మోహన్ బాబు ఆధ్వర్యంలో జిల్లా 75 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్. ఐ సత్యన్నారాయణ ,ఎంపిడిఓ మన్మథ రావు స్థానిక నెహ్రూ పార్క్ ఆవరణం తో పాటు ఆంధ్రా ఫైన్ ఖాదీ కార్మికాభివృద్ధి సంఘం ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా ఏర్పడి నేటికి 75 సంవత్సరాలు పూర్తి అయిందన్నారు. జిల్లా ఏర్పాటును , చరిత్రను ప్రతీ ఒక్కరూ తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఉందని తెలిపారు. మన శ్రీకాకుళం జిల్లా మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ , టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయలక్ష్మీ ,స్థానిక సర్పంచ్ రేగిడి లక్ష్మీ , ఎంపిడిఓ మన్మథ రావు ,సూపరింటెంటెంట్ శ్రీధర్ ,ఈ. ఓ.పి.ఆర్.డి పొందూరు సింహాచలం , ఏ.ఎఫ్. కె. కె సంఘం అధ్యక్షులు గుంటుకు కామేశ్వర ప్రసాద్, కార్యదర్శి దండా వెంకట రమణ , దండా మురళీ దండా రవి,ఉప సర్పంచ్ అనకాపల్లి గోవింద్ , వార్డు మెంబర్లు ఆనేమ్ పాపారావు కాలేపు శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

## 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో గ్యారల శ్రీనివాస్ గౌడ్...

పలు కాలనీలలో జెండా ఆవిష్కరణ



**ఆగస్ట్ 15,పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ,(ప్రజాజ్యోతి)** పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని 1వ వార్డులో 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో తాజా మాజీ కౌన్సిలర్ గ్యారల శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్థానిక పలు కాలనీలలో నివాసుల సమక్షంలో జాతీయ జెండాను ఆవిష్కరించి, స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకున్నారు. దేశ అభివృద్ధిలో ప్రతి పౌరుడూ తన వంతు పాత్ర పోషించాలన్న ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానికులు, సంఘ ప్రతినిధులు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మంత్రి చేతులమీదుగాఉత్తమ సేవప్రశంసాపత్రం అందుకున్న ఎస్సైటి .రామకృష్ణ



**తాళ్లపూడి, ఆగస్టు15, ప్రజా జ్యోతి న్యూస్** తూర్పుగోదావరి జిల్లా రాజమ హేంద్రవరం కేంద్రంగా నిర్వహిం చిన 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక మరియు సినిమా టోగ్రఫీ శాఖ మంత్రి కందుల. దుర్గేష్ మరియు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ,జిల్లా ఎస్పీ డి నరసింహ కిషోర్ చేతుల మీదగా తాళ్లపూడి పోలీస్ స్టేషన్లో సబ్ ఇన్స్పెక్టర్ గా విధులను నిర్వహిస్తున్నతోట. రామకృష్ణ ఉత్తమసేవ ప్రశం సాపత్రాన్ని అందుకున్నారు ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఉత్తమ ప్రశంసాపత్రం రావడం చాలా సంతోషదా యకం అని అంతే కాకుండా ప్రజలకు సేవ చేయడం మరింత బాధ్యత పెంచిందని తెలిపారు ఈ సందర్భంగా ఎస్సై ను స్టేషన్ సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, మీడియా మిత్రులు అభినందించారు

# పొందూరు లో రెపరెపలాడిన మువ్వన్నెల జెండా




– పలు ప్రభుత్వ కార్యాలయాల్లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు మండల కేంద్రంలో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. దేశభక్తి తో ప్రతీ ఒక్క కార్యాలయం మారుమ్రోగింది. చిన్నారులు ,పెద్దలు అందరూ కలిసి ఉత్సాహంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను నిర్వహించారు. స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను స్మరించుకుంటూ వారి త్యాగధనులను కొనియాడారు

**తహసీల్దార్ కార్యాలయంలో :**
ఎందరో అమరువీరుల పోరాట ఫలితంగా దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించిందని సూపరిండింటెంట్ శ్రీధర్ అన్నారు. 79 వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలో స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య సమర యోధుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎందరో మహానుభావులు అందించిన స్వాతంత్ర్య ఫలాలను ప్రతీ ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు.. ప్రతీ ఒక్కరూ గాంధీజీ కలలు గన్నా స్వాతంత్ర్యాన్ని సాధించేందుకు కృషి చేయాలన్నారు.

**మండల పరిషత్ కార్యాలయంలో :**
మండల కేంద్రంలో 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఎంపిడిఓ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కిల్లి ఉషారాణి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు. దేశ స్వతంత్ర సంగ్రామంలో దేశ నేతలు తమ ప్రాణాల్ని పణంగా పెట్టి, స్వరాజ్యాన్ని సాధించి మన కందిస్తే మన దేశంలో 79 ఏళ్లలో



ఏం జరిగిందన్న విషయాలను ప్రతీ ఒక్కరూ గుర్తు పెట్టుకోవాలన్నారు.

**పోలీస్ స్టేషన్ పరిధిలో :**
భావితరాలకు స్వాతంత్ర్య స్ఫూర్తిని , త్యాగధనుల కీర్తిని చాటిచెప్పాలని స్థానిక ఎస్. ఐ సత్యన్నారాయణ అన్నారు. స్వాతంత్ర్య వేడుకలను పురస్కరించుకుని పోలీస్ స్టేషన్ ఆవరణంలో త్రివర్ణ జెండాను ఎగురవేశారు. ప్రతీ ఒక్కరికీ స్వాతంత్ర్య ఫలాలను అందించడమే లక్ష్యంగా శాంతి భద్రతల పరిరక్షణే దేశంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు.

**మేజర్ పంచాయతీ కార్యాలయంలో :**
స్థానిక సర్పంచ్ రేగిడి లక్ష్మీ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మువ్వన్నెల జెండాను ఆవిష్కరించి ఆమె మాట్లాడారు. ప్రతీ ఒక్కరూ దేశ సమైక్యత, సమగ్రత కు కృషి చేసి అభివృద్ధి దిశగా అడుగులు వేయాలని అన్నారు. స్వాతంత్ర్య స్ఫూర్తిని పెంపొందించేందుకోవాలని సూచించారు.

**ప్రభుత్వ సామాజిక ఆసుపత్రిలో :**
ఆకాశంలో స్వేచ్ఛగా ఎగిరే త్రివర్ణ పతాకపు రెపరెపలు ప్రతి భారతీయుడి గుండెల్లో ఒక అనిర్వచనీయమైన అనుభూతిని కలిగిస్తుందన్నారు. ఈ సందర్భంగా సి. హెచ్.సి ప్రాంగణంలో మువ్వన్నెల జెండాను ఎగురవేశారు.

**పలు ప్రభుత్వ కార్యాలయాలలో :**
మన దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 79 వసంతాలు పూర్తి చేసుకున్నా నేపథ్యంలో జూనియర్ సివిల్ కోర్టు ఆవరణంలో వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జూనియర్ సివిల్ కోర్టు జడ్జి బి జ్యోత్స్న మువ్వన్నెల జెండాను ఆవిష్కరించి మన దేశ అస్తిత్వాన్ని , ఆత్మ గౌరవాన్ని మువన్నల జెండా రూపంలో సగర్వంగా ఎగురవేస్తున్నామని అన్నారు. ప్రతీ ఒక్కరూ దేశ భక్తిని కలిగి ఉండి, దేశ అభివృద్ధికి కృషి చేయాలన్నారు పోలీస్ స్టేషన్ ఆవరణలో వేడుకలు



అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా జాతీయన జెండాను ఆవిష్కరించి స్వాతంత్ర్య సమర యోధుల త్యాగాలను స్మరించుకున్నారు. స్థానిక వ్యవసాయ పరపతి సంఘం ఆధ్వర్యంలో పి. ఏ.సి.ఎస్ అధ్యక్షులు వండాన మురళీ జాతీయ జెండాను ఎగురవేశారు. బ్రిటీష్ వారి పాలన నుండి భారతదేశానికి విముక్తి కలిగించేందుకు ఎందరో మహనీయులు త్యాగాలు చేశారని ,వారి స్ఫూర్తి ప్రతీ ఒక్క పౌరుడికి ఆదర్శమని తెలిపారు.వీటితో పాటు ఆర్టీసీ కాంప్లెక్స్ ఆవరణంలో ఉన్న ఆంధ్రా ఫైన్ ఖాదీ కార్మికాభివృద్ధి సంఘంలో అధ్యక్షులు గుంటుకు కామేశ్వర ప్రసాద్ త్రివర్ణ పతాకాన్ని ఎగురవేసి 79 వ స్వాతంత్ర్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ప్రధాన ఉపాధ్యాయులు వేడుకల్లో పాల్గొని విద్యార్థులకు స్వాతంత్ర్య దినోత్సవ విశిష్ఠతను వివరించారు. జాతీయ భావనతో విద్యార్థిని , విద్యార్థినులు దేశభక్తిని పెంపొందించుకుని , స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను అందించిన సమర యోధులను స్మరించుకోవాలన్నారు.స్థానిక పశు వైద్య శాల ఆవరణంలో ఏ.డి రఘునాథ్ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొని జాతీయ జెండాను ఎగురవేశారు . అనంతరం అమర వీరుల త్యాగాలను గుర్తుచేసుకున్నారు. అలాగే తాడివాలస ,కింతలి పి. హెచ్.సి లలో డాక్టర్ నవీన్ కుమార్ , డాక్టర్ శివ శంకర్ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా త్రివర్ణ జెండాను ఆవిష్కరించారు.

# స్వాతంత్ర్య సమర యోధులను ప్రతీ ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలి

– అమరవీరుల త్యాగఫలమే నేటి స్వాతంత్ర్యం
– ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు పిసిని చంద్రమోహన్

**శ్రీకాకుళం ,ప్రజా జ్యోతి న్యూస్ :** దేశానికి స్వాతంత్ర్యం తీసుకువచ్చిన స్వాతంత్ర్య సమర యోధులను ప్రతీ ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు,రాష్ట్ర కార్యదర్శి పిసిని చంద్రమోహన్ అన్నారు. శ్రీకాకుళం జిల్లా పార్టీ కార్యాలయంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఆయన పాల్గొని పాల్గొని జాతీయ జెండా ఎగురవేసి స్వాతంత్ర్య సమర యోధులకు నివాళులు అర్పించారు.ఈ నేపథ్యంలో చంద్రమోహన్ మాట్లాడుతూ ఎందరో మహానుభావుల ప్రాణ త్యాగాలతో నేడు స్వేచ్ఛ వాయువులు పీల్చుకుంటున్నమన్నారు. ప్రతీ ఒక్కరూ గాంధీజీ కలలు కన్నా స్వాతంత్ర్యాన్ని సాధించేందుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం నియోజక వర్గం పి. ఓ .సి కోరాడ సర్వేశ్వరరావు , శ్రీకాకుళం నియోజకవర్గం వీరమహిళా నాయకురాలు దారపు జ్యోత్స్న , శ్రీకాకుళం రూరల్ మండల అధ్యక్షులు టి.కూర్మారావు, జిల్లా సంయుక్త కార్యదర్శులు కొంద్ర వరప్రసాద్, మొహమ్మద్ రఫీ, జిల్లా , పట్టణ నాయకులు




మామిడి విష్ణు, వాడవలస సురేష్, ముంగి జగదీష్, పాంద్రంకి రాజేష్, బొట్ట శంకర్, అనిల్,మణి,గొట్టా సురేష్,సిద్దయ్య, బుద్ద ఎర్రయ్య,యశ్వంత్, కొల్ల అశోక్, సురేష్, పల్లి శ్రీనివాస్, మురళి, దండుపాటి రాజశేఖర్,వీర మహిళలు గొర్లె అనురాధ, ఎం లక్ష్మి , డోల లక్ష్మీ,కొయ్యాన రమ్య , జనసేనపార్టీ నాయకులు పాల్గొన్నారు.

# పాఠశాలకు రూ.30 వేలు ఖరీదు చేసే సేమియాన బహుకరణ

స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో అందజేసిన గంగాధర్ గౌడ్

గుంతకల్లు ఆగస్టు 15 (ప్రజాజ్యోతి):మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామం లోని జడ్పిహెచ్ఎస్ పాఠశాల కు ఆ గ్రామానికి చెందిన గంగాధర్ గౌడ్ రూ: 30 వేల విలువచేసే సేమియానాను బహుకరించాడు. పాఠశాల పరిధిలో చేసే కార్యక్రమాలకు వర్షం,ఎండ వల్ల అంతరాయా లు కలగకుండా పాఠశాలకు అవసరం ఉందన్న హెచ్ఎం నారాయణరెడ్డి కోరిక మేరకు గంగాధర్ గౌడ్ ఈ విరాళాన్ని అందించాడు.స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాఠశాల కు విరాళాన్ని అందించిన గంగాధర్ గౌడ్ ను పాఠశాల హెచ్ఎం నారాయణరెడ్డి, పాఠశాల కమిటీ చైర్మన్ బసప్ప,ఉపాధ్యాయ బృందం రామ్ పెద్దల ఆధ్వర్యంలో సత్కరించారు.ఈ సందర్భంగా హెచ్ఎం నారాయణరెడ్డి మాట్లాడుతూ పాఠశాలలో జరుపుకునే కార్యక్రమాలకు సేమ్యాన అంతరాయాలు కలుగకుండా ఉపయోగపడు తుందని తెలిపారు.తెలియజే సిన వెంటనే గంగాధర్ గౌడ్ ముందుకు వచ్చి పాఠశాలకు విరాళాన్ని అందించడం పట్ల ఆయనకున్న గొప్ప మనసును చాటుకున్నారని హెచ్ఎం కొనియాడారు.అంతకుముం దు అదే కుటుంబానికి చెందిన సురేష్ గౌడ్ పాఠశాలకు సౌండ్ బాక్స్ మైకు అందజేసిన విషయాన్ని ఈ సందర్భంగా హెచ్ఎం గుర్తు చేశారు. అన్నదమ్ములు ఇద్దరు వారికు న్న సంపాదనలో తిరిగి గ్రామానికి ఉపకారానికి తోడ్ప డడం వారి గొప్ప మనసుకు నిదర్శనమని వారు స్ఫూర్తిదా రులని కొనియాడారు.ఈ కార్యక్రమంలో నాగ పుల్లయ్య, నక్క ఓబుళపతి,నాగ ఆంజనేయులు,సర్పంచ్ నీలమ్మ తదితరులు పాల్గొన్నారు.

**ఎందరో వీరుల త్యాగఫలమే స్వాతంత్ర దినోత్సవం**
**– హెచ్ ఎమ్ నారాయణరెడ్డి**
**స్వాతంత్ర స్ఫూర్తితో నిండిన గ్రామ పాఠశాల**

79వ స్వాతంత్ర దినోత్సవ మండల పరిధిలోని తిమ్మాపురం గ్రామంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమానికి హెచ్ఎం నారాయణరెడ్డి గ్రామ సర్పంచ్ నక్క నీలమ్మ స్కూల్ చైర్మన్ బసప్ప ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో దేశభక్తిని, దేశ స్ఫూర్తిని పెంపొందించే విధంగా వక్తలు ప్రసంగించారు. హెచ్ఎం నారాయణరెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర దినోత్సవం కేవలం ఒక ఉత్సవం కాదని దేశం కోసం ప్రాణాలను త్యాగం చేసిన మహనీయులకు మనం ఇచ్చే గౌరవంగా పేర్కొన్నారు.అనంత రం విద్యార్థులు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా భావితరాలకు స్ఫూర్తిని కలిగించే ప్రసంగాలతో ఆకట్టుకున్నారు.సాంస్కృతిక కార్యక్రమాలు దేశభక్తి నృత్యా లతో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు అత్యంత



వైభవంగా నిర్వహించారు.

## ఘనంగా జిల్లా ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పొందూరు మండల కేంద్రంలో పంచాయతీ ఈ.ఓ మోహన్ బాబు ఆధ్వర్యంలో జిల్లా 75 వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక ఎస్. ఐ సత్యన్నారాయణ ,ఎంపిడిఓ మన్మథ రావు స్థానిక నెహ్రూ పార్క్ ఆవరణం తో పాటు ఆంధ్రా ఫైన్ ఖాదీ కార్మికాభివృద్ధి సంఘం ఆవరణంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా ఏర్పడి నేటికి 75 సంవత్సరాలు పూర్తి అయిందన్నారు. జిల్లా ఏర్పాటును చరిత్రను ప్రతీ ఒక్కరూ తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఉందని తెలిపారు. మన శ్రీకాకుళం జిల్లా మరింత అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ టిడిపి మండల మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయలక్ష్మీ స్థానిక సర్పంచ్ రేగిడి లక్ష్మీ ఎంపిడిఓ మన్మథ రావు ,సూపరిండెంటెంట్ శ్రీధర్ ఈ. ఓ.పి.ఆర్.డి పొందూరు సింహాచలం ఏ.ఎఫ్. కె. కె సంఘం అధ్యక్షులు గుంటుకు కామేశ్వర ప్రసాద్, కార్యదర్శి దండా వెంకట రమణ దండా మురళీ దండా రవి,ఉప సర్పంచ్ అనకాపల్లి గోవింద్ వార్డు మెంబర్లు ఆనేమ్ పాపారావు , కాలేపు శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.ద

## నారీశక్తి తో మహిళలకు రక్షణ


– ఆపద సమయంలో ప్రత్యేఒక్కరూ శక్తి యాప్ ను వినియోగించాలి
– వ్యక్తిగత ఖాతాల నుండి నగదు పోకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
– నారీశక్తి , సైబర్ నేరాలపై అవగాహన కల్పించిన ఎస్. ఐ సత్యన్నారాయణ




**పొందూరు ప్రజా జ్యోతి న్యూస్ :** మహిళల రక్షణ కొరకే శక్తి యాప్ రూపొందించడం జరిగిందని స్థానిక ఎస్. ఐ సత్యన్నారాయణ అన్నారు. పొందూరు భాష్యం స్కూల్ లో నారీ శక్తి కార్యక్రమాన్ని నిర్వహించి అవగాహన కల్పించారు.ఆపదలో ఉన్నప్పుడు శక్తి యాప్ ద్వారా కాల్ చేస్తే మీరున్న లొకేషన్ వీడియోతో సహా సమాచారం పోలీసులకు చేరుతుందని, తక్షణ సాయం లభిస్తుందని పెరకున్నారు. మాస్కుతో వున్నవారి పట్ల అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమంతంగా ఉండాలి. మాస్కులు ధరించి వాహనాలు నడిపిన వారి పట్ల జాగ్రత్తగా వుండాలని సూచించారు.బాల్య వివాహాలు జరగకుండా రక్షణ కల్పించేందుకు 1098కు ఫోన్ చేయాలని సూచించారు. ఫేసుబుక్, ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్ పట్ల అప్రమంతంగా వుండాలని చెప్పారు. వ్యక్తిగత ఖాతా నుండి నగదు పోతూ ఉంటే వెంటనే 1930కు ఫోన్ చేయాలని సూచించారు.ఖాతా నుండి లావాదేవీలు జరుగుతున్నప్పుడే ఫోన్ చేస్తే మీ నగదు కొంతవరకు తిరిగి దక్కించుకోవచ్చునని తెలిపారు. తప్పుడు వీడియోలకు బలి అయిపోకుండా రక్షణ కలుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీనివాస్ కుటుంబానికి పరామర్శ

– ప్రగాఢ సానుభూతి తెలిపిన తూర్పు కాపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మక్కా సాయిబాబు నాయుడు



**రాజాం, ప్రజా జ్యోతి న్యూస్ :** రాజాం మండలం కంచరా గ్రామ తూర్పు కాపు జాతి బిడ్డ పిల్లా శ్రీనివాస్ నాయుడు మాతృ మూర్తి పిల్లా అమ్మన్నమ్మ స్వర్గస్తులయ్యారు. ఈ విషయం తెలిసిన తూర్పు కాపు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మక్కా సాయిబాబు నాయుడు శ్రీనివాస్ మాతృమూర్తి చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈయన తో పాటు స్థానిక సర్పంచ్ గెడ్డపు అప్పల నాయుడు మాజీ జడ్పీటీసీ కాలిశెట్టి తవిటి నాయుడు ఉపాధ్యాయ సంఘ నాయకులు మజ్జి మదన్ మోహన్ అధ్యాపకులు.. బూడి. గోపి నాయుడు,పిల్లా. తిరుపతి నాయుడు ,ఏజ్జిపురపు సురేష్ నాయుడు మక్కా. రామగోవింద ,పోలీస్ సిబ్బంది చిరంజీవి, సూర్యనారాయణ,పి. రమణ, బైరెడ్డి శ్రీను నాయుడు, పప్పల శ్రీను నాయుడు. మక్కా రామకృష్ణ నాయుడు బైరెడ్డి. అప్పలనాయుడు పిల్లా. రామకృష్ణ నాయుడు తదితరులు ఉన్నారు.

## కలెక్టరేట్‌లో ఘనంగా పంద్రాగస్టు వేడుకలు



**ఆగస్టు 15 నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** 79వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని నెల్లూరు కలెక్టరేట్‌లో పంద్రాగస్టు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కలెక్టరేట్‌లోని జాతిపిత విగ్రహానికి జిల్లా కలెక్టర్ ఆనంద్, జాయింట్ కలెక్టర్ కార్తీక్, డిఆర్వో హుస్సేన్‌సాహెబ్, పలువురు అధికారులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం 100 అడుగుల స్థూపం వద్ద జాతీయ పతాకాన్ని కలెక్టర్ ఆవిష్కరించారు. అనంతరం చిన్నారులకు కలెక్టర్ మిఠాయిలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ ఏవో విజయకుమార్, డిఆర్‌డిఎ పిడి నాగరాజకుమారి, డిసివో గుర్రప్ప, సమాచార పౌరసంబంధాల అధికారి ఎ.శివశంకర్‌రావు, పౌర సరఫరాలశాఖ అధికారి విజయ్‌కుమార్, కలెక్టరేట్ కార్యాలయ అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించే స్త్రీ శక్తి పథకం అమలు ద్వారా మహిళా స్వావలంబన దిశగా కూటమి ప్రభుత్వ ప్రయాణం

పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు.

**ఆగస్టు 15: నెల్లూరు జిల్లా ప్రతినిధి (ప్రజా జ్యోతి )** శుక్రవారం నెల్లూరు ఆర్టీసీ బస్టాండ్ లో స్త్రీ శక్తి పథకాన్ని పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆనంద్ తోడు రాగా మంత్రి నారాయణ లాంఛనంగా ప్రారంభించారు. పండుగ వాతావరణంలో ప్రత్యేకంగా అలంకరించిన బస్సులను జెండా ఊపి ప్రారంభించిన మంత్రి అదే బస్సులలో ర్యాలీగా నవాబ్ పేట వరకు ప్రయాణించారు. ఆర్టీసీ బస్టాండ్ నుండి మద్రాస్ బస్టాండ్, వి ఆర్ సి సెంటర్, గాంధీ బొమ్మ సెంటర్, బోసు బొమ్మ సెంటర్, ఆత్మకూరు బస్టాండు, స్టోన్ హౌస్ పేట తదితర ప్రాంతాల మీదుగా కొనసాగిన ర్యాలీలో దారిపొడుగునా ప్రజలందరూ ముఖ్యంగా మహిళలు హర్షద్వానాలతో తమ సంతోషాన్ని వ్యక్తం చేశారు. జాయింట్ కలెక్టర్ కార్తీక్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, ఆర్ టి సి జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి, నాయకులు గిరిధర్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ నందన్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, ఆర్ టి సి ఈడీ నాగేంద్ర ప్రసాద్, జిల్లా ప్రజా రవాణా అధికారి షామీమ్ తదితరులు బస్ లో ప్రయాణించారు. అనంతరం ఆర్టీసీ బస్టాండ్ లో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశం లో మంత్రి నారాయణ మాట్లాడుతూ గత ప్రభుత్వం అందించిన 10 లక్షల కోట్ల అప్పుతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగానే ఉన్నప్పటికీ ఇచ్చిన ప్రతి హామీని కూటమి ప్రభుత్వం నెరవేస్తుందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా స్త్రీ శక్తి పథకం అమలు ద్వారా 1900 కోట్ల వ్యయం అవుతుందని, అయినప్పటికీ ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీ మేరకు అమలు చేస్తున్నామన్నారు. నెల్లూరు జిల్లాలో సరాసరిన ప్రతిరోజు 61 వేలమంది మహిళలు ప్రయాణాలు చేస్తుంటారని, ఈ పథకం అమలు ద్వారా మహిళా ప్రయాణికుల సంఖ్య లక్షకు చేరుతుందన్నారు. అయినప్పటికీ ప్రజలకు సంక్షేమం అందించే ప్రక్రియలో వెనుకాడేది లేదన్నారు. సంక్షేమంతో పాటు రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువ మంత్రివర్యులు లోకేష్ నాయకత్వంలో నిరంతరం శ్రమిస్తున్నామన్నారు. పరిశ్రమల స్థాపనతోనే అభివృద్ధి సాధ్యపడుతుందని, అందుకోసమే పరిశ్రమల స్థాపనకు కృషి చేస్తున్నామన్నారు. అదేవిధంగా నెల్లూరు జిల్లాకు సంబంధించి ఇచ్చిన ప్రతి హామీని తప్పనిసరిగా నెరవేరుస్తామని ఈ సందర్భంగా మంత్రి తెలిపారు.

**పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి** మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందిస్తున్నామని, మహిళల సంతోషాన్ని బస్సు ప్రయాణంలో స్వయంగా చూసామన్నారు. సంక్షేమంతో పాటు అపార అనుభవం కలిగిన ముఖ్యమంత్రి నేతృత్వంలో అభివృద్ధి దిశగా రాష్ట్రం పయనిస్తుందన్నారు. ముఖ్యమంత్రి ఢిల్లీకి వచ్చిన ప్రతిసారి కేంద్ర ప్రభుత్వంలోని వివిధ శాఖల మంత్రులను కలసి రాష్ట్రానికి మేలు చేసే వివిధ పథకాలను అందించవలసిందిగా కోరుతుంటారని తెలిపారు.

**నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి** మాట్లాడుతూ




ఈరోజు మహిళలకు పండుగ రోజన్నారు. సూపర్ సిక్స్ హామీలను సూపర్ హిట్ చేసిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పథకాలకు మహిళలు హారతులు పడుతున్నారని తెలిపారు.

**ఆర్టీసీ జోనల్ చైర్మన్ సురేష్ రెడ్డి** మాట్లాడుతూ మహిళలకు స్వేచ్ఛ, స్వాతంత్రం ఆత్మాభిమానం కోసం స్త్రీ శక్తి పథకాన్ని అమలు చేస్తున్నామని, ఈ పథకం అమలులో ఇతర రాష్ట్రాలలో వచ్చిన ఇబ్బందులను పరిశీలించి, వాటిని అధిగమించి రాష్ట్రంలో అమలు చేస్తున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోటంరెడ్డి గిరిధర్ రెడ్డి, మాజీ మేయర్ భాను శ్రీ, ఇతర కోటమి నాయకులు పాల్గొన్నారు.


# మహిళల ఆనందోత్సాహాల మధ్య అట్టహాసంగా ప్రారంభమైన ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం కల్పించే స్త్రీ శక్తి పథకం





**ఆగస్టు 15 నెల్లూరు జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి )** నెల్లూరు ప్రధాన ఆర్ టి సి బస్టాండ్ లో బస్సులను జెండా ఊపి ప్రారంభించిన రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ , పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి. ఆర్ టి సి బస్టాండ్ నుండి నవాబ్ పేట వరకు ర్యాలీ గా ప్రారంభమైన బస్సు ల్లో ప్రయాణించిన మంత్రి నారాయణ, యం పి వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆనంద్, జాయింట్ కలెక్టర్ కార్తీక్, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసుల రెడ్డి, నాయకులు గిరిధర్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ నందన్, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్, ఆర్ టి సి ఈడీ నాగేంద్ర ప్రసాద్, జిల్లా ప్రజా రవాణా అధికారి షామీమ్ నెల్లూరు నగరం లో మద్రాస్ బస్టాండ్, గాంధీ బొమ్మ సెంటర్, బోసు బొమ్మ సెంటర్, ఆత్మకూరు బస్టాండ్ తదితర ప్రాంతాల్లో కూటమి మహిళలు, ప్రజలు జయ జయ ద్వానాలతో తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్న పరిస్థితి సూపర్ సిక్స్...సూపర్ హిట్ నినాదాలతో మార్మోగిన ఆత్మకూరు బస్టాండ్ పరిసరాలు

# పరకాల ట్రస్ట్ ఆధ్వర్యంలో దివ్యాంగులకు రూ. 50 వేలు విలువ చేసే ఆట వస్తువులు బహుకరణ





**ప్రజాజ్యోతి (జిల్లా స్టాఫ్ రిపోర్టర్), పోడూరు, ఆగస్టు -15:** దివ్యాంగులు భగవత్ స్వరూపులు దివ్యాంగులకు ప్రతి ఒక్కరు అండగా నిలవాలని పరకాల ట్రస్ట్ చైర్మన్ పరకాల సూర్యమోహన్ అన్నారు. పోడూరు మండలం కవిటం పరకాల ట్రస్ట్ కార్యాలయంలో శుక్రవారం స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూర్య మోహన్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు దేశభక్తి భావం కలిగి ఉండాలని అన్నారు. దేశానికి స్వాతంత్ర్యం రావడం అంటే ఎందరో మహనీయుల ప్రాణత్యాగ ఫలితమని గుర్తించాలన్నారు. పోడూరులో భవిత కేంద్రానికి సాయం అందించడంలో కార్యదర్శి పరకాల రమేష్ బాబు, అనురాధ( రచయిత్రి విశ్రాంతి అధ్యాపకురాలు ) దంపతుల మనువలు పరకాల రేయాన్స్, పరకాల రిడాన్స్ కృషి ఫలితం అన్నారు. వారిద్దరూ అమెరికాలో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ ప్రత్యేక అవసరాలు గల పిల్లలకు వారి జీతం నుంచి 500 డాలర్లు అందించడం జరిగిందన్నారు. ఆ మొత్తాన్ని రూ.50 వేలు పోడూరులోని భవిత కేంద్రంలో చదువుతున్న దివ్యాంగులకు ప్రింటర్, రంగులరాట్నం ఉయ్యాలను అందించారు. దివ్యాంగుల పిల్లలకు మరి ప్రత్యేక అవసరాలు తీర్చేందుకు అవసరమైన వస్తువులు అందజేయడం ఆత్మసంతృప్తిని కలిగించింది అన్నారు. తౌలుత కవిటంలోని పరకాల ట్రస్ట్ కార్యాలయం వద్ద వైద్యులు పోడూరి కృష్ణమూర్తి, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ సతీష్ ముఖ్య అతిథులుగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జడ్పీ ఉన్నత పాఠశాల పిల్లలు రాత పుస్తకాలు, పెన్నులు బిస్కెట్లు చాక్లెట్లు అందించారు తెలిపారు. కార్యక్రమంలో పరకాల ట్రస్ట్ కార్యదర్శి పరకాల రమేష్ బాబు సభ్యురాలు పరకాల అనురాధ, పోడూరు భవిత కేంద్రం ఐఈఆర్పిలు ఏ. కళ్యాణి, ఎం. పార్వతి పాల్గొన్నారు.

## పలు ప్రభుత్వ కార్యాలయాల్లో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ఎంజీఆర్ ..

స్వాతంత్ర సమరయోధుల త్యాగాలను, తరతరాలకు పరిచయం చేయడం మనందరి బాధ్యతన్న ఎమ్మెల్యే ఎంజిఆర్

యువతలో దేశభక్తి, క్రమశిక్షణ,సామాజిక సేవాభావం, పెంపొందించడం సమాజ అభివృద్ధికి అత్యవసరమని సూచించిన శాసనసభ్యులు మామిడి గోవిందరావు..

**పాతపట్నం ఆగస్టు 15 ప్రజా జ్యోతి న్యూస్..** పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో ఘనంగా పాల్గొన్నారు.మొదటగా పాతపట్నం మేజర్ పంచాయతీ కార్యాలయం ఆవరణలో,మండల పరిషత్ కార్యాలయం మరియు తహసీల్దార్ కార్యాలయం వద్ద కూడా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి.స్వాతంత్ర సమరయోధులకు నివాళులర్పించారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ "స్వాతంత్ర్యం అనేది త్యాగం, తపన,త్యాగధనుల ఆత్మబలం ఫలితం.మనం



పొందిన ఈ స్వేచ్ఛను కాపాడుతూ, దేశ అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలి.యువత సమాజ మార్పుకు ప్రధాన శక్తి.విద్య, క్రమశిక్షణ, సేవాభావం ద్వారా దేశాన్ని మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలి" అని అన్నారు. ఈ వేడుకలలో స్థానిక ఎన్డీఏ కోటమి ప్రజాప్రతినిధులు అధికారులు పార్టీ నాయకులు కార్యకర్తలు పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్ట్ ఫోరమ్ ఐదవ వార్షికోత్సవం మరియు స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా అనురాగ వృద్ధాశ్రమంలో మొక్కలు నాటిన బిఎస్ కృష్ణారెడ్డి




**గుంతకల్లు ఆగస్ట్ 15 (ప్రజా జ్యోతి):** జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సమితి పట్టణ కమిటీఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవం, మరియు జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సమితి ఐదవ వార్షికోత్సవం సందర్భంగా పట్టణంలోని అనురాగ వృద్ధాశ్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్ట్ ఫోరం నేషనల్ వైస్ చైర్మన్ మరియు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు, డా.బి ఎస్ కృష్ణారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మొక్కలు,పూల మొక్కలు,నాటి వృద్ధుల సమక్షంలో కేక్ కోసి వార్షికోత్సవం స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు బిఎస్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ జాతీయ మానవ హక్కుల పరిరక్షణ సమితి ఏర్పడి ఐదు సంవత్సరాలయిందని, అప్పటినుండి మానవ హక్కుల కోసం,వారి శ్రేయస్సు కోసం కృషి చేయడం జరిగింది,భవిష్యత్తులో మానవ హక్కుల పరిరక్షణ కోసం కృషి చేస్తామని సందర్భంగా బిఎస్ కృష్ణారెడ్డి తెలపడం జరిగింది. ఈ కార్యక్రమం నందు రాయలసీమ జోనల్ అధ్యక్షుడు గుమ్మనూరు నాగార్జున,గుంతకల్లు పట్టణ అధ్యక్షుడు వెంకటేష్, గుంతకల్లు పట్టణ జనరల్ సెక్రెటరీ మనోహర్, కార్యదర్శి నూర్ మహ్మద్,ఐటిఐ కళాశాల ప్రిన్సిపల్ ఖాజా మొహిద్దీన్, అనురాగ వృద్ధాశ్రమ వృద్ధులు పాల్గొన్నారు.

## పాతపట్నం ఆర్ఐగా పెద్దబొంతు రమణమ్మ..



**పాతపట్నం ఆగస్టు 15ప్రజా జ్యోతి న్యూస్..** సాధారణ బదిలీల్లో భాగంగా తహాశీల్దార్ కార్యాలయం ఆర్ఐగా పెద్దబొంతు రమణమ్మ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు.ఈమె పలాస ఎలక్షన్ సీనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారు.ఇక్కడ పనిచేసిన ఆర్ఐ పండిత బాబి ఇదే తహాశీల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ గా బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా నూతన ఆర్ఐకు పాతపట్నం తహాశీల్దార్ నందిగాం ప్రసాదరావు,డిప్యూటీ తహాశీల్దార్ బగాది వెంకటరమణ,వీఆర్వోలు, కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అందరి సహకారంతో దరఖాస్తు దారులకు మెరుగైన సేవలందించేందుకు కృషి చేస్తానన్నారు.

## పాతపట్నం మండలంలో పలు ప్రభుత్వ పాఠశాలలకు 40,000/- ఆర్థిక సహాయం అందించిన ఎమ్మెల్యే ఎంజీఆర్ ..



**పాతపట్నం ఆగస్టు 15 ప్రజా జ్యోతి న్యూస్** పాతపట్నం మండలంలోని పెద్ద సీది,రొంపివలస, కొరసవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలకు,రౌతు లక్ష్మీపురం ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి గాను ?40,000/- వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన పాతపట్నం శాసనసభ్యులు, అసెంబ్లీ ప్రివిలైజ్ కమిటీ మెంబర్ గోవిందరావు గత 15 సంవత్సరాలుగా తన తండ్రి గారైన కీర్తిశేషులు మామిడి అప్పారావు చారిటబుల్ ట్రస్ట్ తరఫున ప్రతి సంవత్సరం ఆగస్టు 15వ తేదీన ఈ పాఠశాల అభివృద్ధిలకు ఆర్థిక సహాయం అందిస్తుండడం విశేషం..

## మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు



**బద్వేల్ ఆగస్టు 15 (ప్రజా జ్యోతి న్యూస్)** 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను స్థానిక మున్సిపల్ కార్యాలయ ఆవరణం నందు మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ దాసరి సుధా మున్సిపల్ చైర్మన్ వాకమల్ల రాజగోపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో మంది స్వాతంత్ర సమర యోధుల పోరాట ఫలితంగా మనకు స్వాతంత్రం వచ్చిందన్నారు స్వాతంత్ర పోరాటం లో సుభాష్ చంద్రబోస్, మహాత్మా గాంధీ, ఝాన్సీ లక్ష్మీ బాయి ఇలా ఎంతో మంది పోరాట,త్యాగాల ఫలితమే మన స్వాతంత్రం అని తెలిపారు భారత దేశంను నలు వైపులా శత్రు దేశాల నుండి మనలని కంటికి రెప్పల కాపాడుకునే సైనికుల త్యాగం కూడా వెలకట్టలేనిదని వారు తెలిపారు అదే విధంగా మన దేశం అన్ని రంగాలలో ఇతర దేశాలకు మార్గ దర్శంగా నిలిచిందన్నారు కావున అందరూ దేశ సేవ కోవకు పాటుపడాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ వైస్ చైర్మన్ గోపాల స్వామి, కౌన్సిలర్లు మెప్మా సిబ్బంది మున్సిపల్ సిబ్బంది ఎన్ సి సి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర 2047 లక్ష్య సాధనలో భాగంగా జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో విజన్ యాక్షన్ ప్లాన్ డాక్యుమెంట్లను తయారు చేశామని, దీనికనుగుణంగా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు కృషి

## పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ పేర్కొన్నారు.

**ఆగస్టు 15 నెల్లూరు జిల్లా ప్రతినిధి ప్రజా జ్యోతి** 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా నెల్లూరు పోలీసు కవాతు మైదానంలో అంగరంగ వైభవంగా జరిగిన వేడుకల్లో మంత్రి నారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, జిల్లా కలెక్టర్ ఒ. ఆనంద్, జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ వెంట రాగా పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. శాంతి కపోతాలను ఎగరవేశారు. ఈ వేడుకలకు రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు, జెడ్పి చైర్ పర్సన్ అనం అరుణమ్మ, నెల్లూరు నగరపాలక సంస్థ మేయర్ స్రవంతి, రాష్ట్ర వక్ఫ్‌బోర్డు చైర్మన్ అబ్దుల్ అజీజ్, రాష్ట్ర ఎన్విరాన్‌మెంటల్ మేనేజ్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ పోలంరెడ్డి దినేష్‌రెడ్డి, రాష్ట్ర కాలుష్య కాలుష్య నియంత్రణ మండి చైర్మన్ పి.కృష్ణయ్య, ఆర్టీసీ జోనల్ చైర్మన్ సన్నపరెడ్డి సురేష్‌రెడ్డి, నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, జాయింట్ కలెక్టర్ కార్తీక్, నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ ఓబులేసు నందన్, నెల్లూరు, ఆత్మకూరు ఆర్డీవోలు అనూష, పావని ముఖ్య అతిధులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలనుద్దేశించి మంత్రి నారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో పారదర్శకతతో కూడిన సుపరిపాలన అందిస్తూ, శాస్త్ర సాంకేతిక సహాయంతో నూతన విధానాలను అనుసరిస్తూ గ్రామాలు, పట్టణాల అభివృద్ధికి, అవినీతి రహిత సమాజాన్ని నెలకొల్పడమే లక్ష్యంగా మన ప్రభుత్వం అకుంఠిత దీక్షతో పనిచేస్తుందన్నారు. అన్ని నియోజకవర్గాల్లో విజన్ యాక్షన్ ప్లాన్ డాక్యుమెంట్ల మేరకు ప్రణాళిక బద్ధంగా అభివృద్ధిని సాధించేందుకు ముందుకు సాగుతున్నట్లు మంత్రి వివరించారు. అనంతరం శాఖల వారీగా ప్రగతి నివేదికను మంత్రి తన సందేశం ద్వారా ప్రజలకు వివరించారు. వ్యవసాయశాఖలో విప్లవాత్మకమైన మార్పులు తీసుకొచ్చి అన్నదాత సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నట్లు చెప్పారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో ఒక లక్షా 35వేల ఎకరముల పంటలు సాగుచేసినట్లు చెప్పారు. పిఎం కిసాన్ పథకం కింద అర్హులైన ఒక లక్షా 68వేల మంది రైతు కుటుంబాలకు 2వేల రూపాయల చొప్పున, అన్నదాత సుఖీభవ పథకం ద్వారా ఒక లక్షా 96వేల రైతు కుటుంబాలకు 132 కోట్ల రూపాయలను అందించినట్లు చెప్పారు. వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా 1454మంది రైతులకు 6.8 కోట్ల విలువైన యంత్ర పరికరాలను 2.83 కోట్ల సబ్సిడీతో అందించినట్లు చెప్పారు. 80శాతం సబ్సిడీతో 33 వ్యవసాయ డ్రోన్‌లను సరఫరా చేసినట్లు చెప్పారు. వ్యవసాయ అనుబంధ ఉద్యానవన, బిందు తుంపర్ల సేద్యం, సహకార శాఖల్లో ఘణనీమైన ప్రగతి సాధించినట్లు చెప్పారు. జలవనరులశాఖ ప్రగతిని మంత్రి వివరిస్తూ 78 టిఎంసిల నిల్వ సామర్థ్యం గల సోమశిల రిజర్వాయరు కింద 202526 ఖరీఫ్ పంటకు 40.44 టిఎంసిల నీటి వినియోగంతో 3 లక్షల 64వేల ఎకరముల ఆయకట్టుకు సాగునీరు, కండలేరు జలాశయం నుంచి 16టిఎంసిల నీటివినియోగంతో 1.60లక్షల ఎకరముల ఆయకట్టుకు జిల్లాలో సాగునీరు అందించేందుకు నిర్ణయించినట్లు చెప్పారు. మెట్టప్రాంత వరప్రసాదిని అయిన ఆనం సంజీవరెడ్డి హైలెవల్ కెనాల్, ఆనంసంజీవరెడ్డి



సోమశిల ఎత్తిపోతల పథకం పనులు జరుగుచున్నవని చెపాపరు. సోమశిల ప్రాజెక్టు మరమ్మతుల కోసం 3.87కోట్లు మంజూరై టెండరు దశలో వున్నట్లు చెప్పారు. రామాయపట్నం పోర్టు పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, సుమారు 30వేల మందికి ప్రత్యేక్షంగా ఉద్యోగాలు లభిస్తాయన్నారు. అనంతరం జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ, మెప్మా, నెల్లూరు నగరపాలకసంస్థ, వైద్యారోగ్యశాఖ, గృహనిర్మాణశాఖ తదితర శాఖల్లో అమలవుతున్న సంక్షేమ పథకాల పురోగతిని మంత్రి వివరించారు.

### ఆకట్టుకున్న శకటాల ప్రదర్శన

పోలీసు కవాతు మైదానంలో ప్రదర్శించిన ప్రభుత్వ శాఖల శకటాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. జిల్లా గ్రామీణాభివృద్ధిశాఖ, డ్వామా, నెల్లూరు నగరపాలక సంస్థ, గృహనిర్మాణశాఖ, జిల్లా వైద్యారోగ్యశాఖ, జిల్లా విద్యాశాఖ, వ్యవసాయశాఖ, జిల్లా అగ్నిమాపకశాఖ, స్త్రీ శిశు సంక్షేమశాఖ, రోడ్లు, భవనములశాఖలు చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను క్లుప్తంగా వివరించేలా రూపొందించిన శకటాలు అందరినీ ఆకట్టుకున్నాయి.

### విద్యాశాఖ శకటానికి ప్రథమ స్థానం

విద్యావ్యవస్థలో అమలు చేస్తున్న కార్యక్రమాలను తెలుపుతూ చక్కగా ప్రదర్శించిన విద్యాశాఖ, సమగ్రశిక్షశాఖకు ప్రథమస్థానం, నెల్లూరు నగరపాలకసంస్థకు ద్వితీయస్థానం, వ్యవసాయ అనుబంధశాఖలకు తృతీయ బహుమతులు లభించాయి. ఆయా శాఖల అధికారులకు, సిబ్బందికి మంత్రి నారాయణ, కలెక్టర్ ఆనంద్ జ్ఞాపికలను అందజేశారు.

### దేశభక్తి ఉప్పొంగేలా సాంస్కృతిక ప్రదర్శనలు

పోలీసు కవాతు మైదానంలో విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు దేశభక్తి ఉప్పొంగేలా సాగాయి. కోవూరు జిల్లా పరిషత్ బాలికల హైస్కూల్, నెల్లూరు ఎస్ఆర్‌కె నెక్ట్స్ జనరేషన్ హైస్కూల్, కావలి ట్రైబల్ వెల్ఫేర్ గురుకులపాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన దేశభక్తి గీతాల నృత్యప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. పహల్గాం ఉగ్రదాడిని కళ్లకు కట్టినట్లు చూపిస్తూ, భారత ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర్ విజయాన్ని గర్వంతో కొనియాడాతూ కోవూరు జడ్పీ హైస్కూల్‌కు చెందిన 70మంది విద్యార్థినులు ప్రదర్శించిన ప్రదర్శన చూపరుల చేత ఔరా అనిపించింది. అలాగే జయహో జయహో అంటూ త్రివర్ణ పతాకాలను రెపరెపలాడిస్తూ ప్రతిఒక్కరిలో దేశభక్తి స్ఫూర్తిని కలిగించిన కావలి ట్రైబల్ వెల్ఫేర్ విద్యార్థినిల ప్రదర్శన, ఎస్ఆర్‌కె స్కూల్ విద్యార్థుల హమ్ ఇండియావాల ప్రదర్శనలు అందరిని ఆకట్టుకున్నారు. మన దేశ గొప్పతనాన్ని చాటాయి. విద్యార్థిని,విద్యార్థులందరికీ మెమెంటోలను అందించి అభినందించారు.

### స్టాళ్లను సందర్శించిన మంత్రి, కలెక్టర్

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పోలీసు కవాతు



మైదానంలో వివిధ ప్రభుత్వశాఖలు ఏర్పాటుచేసిన స్టాళ్లను మంత్రి నారాయణ, కలెక్టర్ ఆనంద్, జేసీ కార్తీక్, మున్సిపల్ కమిషనర్ నందన్, జిల్లాస్థాయి అధికారులు పరిశీలించారు. జిల్లా పంచాయతీశాఖ, ఐసిడిఎస్, వ్యవసాయం, ఉద్యానవనశాఖ, మెప్మా, పాఠశాల విద్య, వైద్యారోగ్యశాఖ, పోలీసు, విద్యుత్ శాఖల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు వివరించేలా ఏర్పాటుచేసిన స్టాళ్లు అందరిని ఆకట్టుకున్నాయి. ఆయశాఖల ఆధ్వర్యంలో చేపడుతున్న కార్యక్రమాలను అధికారులు మంత్రి, కలెక్టర్‌కు వివరించారు.

### మాజీ సైనికుల భూ పట్టాల పంపిణీ

దేశ రక్షణ కోసం పనిచేసిన మాజీ సైనికులకు స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని మంత్రి నారాయణ చేతుల మీదుగా భూమి పట్టాలను పంపిణీ చేశారు. 55మంది మాజీ సైనికులకు 180 ఎకరాల భూములకు సంబంధించి అసైన్‌మెంటు పట్టాలను అందించారు.

### చిరు వ్యాపారులకు షెల్టర్లు పంపిణీ చేసిన డిఆర్‌డిఎ

డిఆర్‌డిఎ ఆధ్వర్యంలో పది మంది చిరు వ్యాపారులకు 5 లక్షల విలువ చేసే వ్యాపారానికి అనువైన షెల్టర్లను పంపిణీ చేసారు. ఒక్కొక్క షెల్టర్ విలువ 50వేలు. అలాగే ఐటిడిఎ ఆధ్వర్యంలో కుట్టుమిషన్లు అందించారు.

### విశిష్ట సేవలందించిన వారికి ప్రశంసాపత్రాలు పంపిణీ

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉత్తమ సేవలందించిన అధికారులు, సిబ్బందికి, వివిధ రంగాల్లో ప్రతిభచూపిన కళాకారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు మంత్రి నారాయణ, జిల్లా కలెక్టర్ ఆనంద్ చేతుల మీదుగా ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ వేడుకల్లో జిల్లాస్థాయి అధికారులు, వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# పాతకోట ఏకలవ్య గురుకుల పాఠశాల నిర్మాణపనుల పరిశీలన సెంట్రల్ ఇంజనీర్ సత్యనారాయణను మర్యాదపూర్వకంగకలిసిన బి.జె.పి నాయకుడు సింహాద్రి.

**అనంతగిరి మండలం. ఆగస్టు 15. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం. అనంతగిరి గ్రామపంచాయతీ పరిధి పాతకోట గ్రామంలో సుమారు 55. కోట్ల రూపాయలతో నిర్మాణం చేపడుతున్న ఏకలవ్య గురుకుల పాఠశాల పనుల పరిశీల నిమిత్తం శుక్రవారం నాడు విచ్చేసిన సెంట్రల్ ఇంజనీర్ సత్యనారాయణ ను మర్యాదపూర్వకంగా పాతకోట గ్రామంలో మండల బి.జె.పి నాయకుడుచిట్టం సింహాద్రి కలిసి పాఠశాల ఆవరణలో మద్ది చెట్టు మొక్క నాటాలని కోరి అందజేశారు.



# బదిలీపై వెళ్లిన ఉద్యోగులకు ఘన సన్మానం



**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్:** పొందూరు మండలం అచ్చి పోలవలస సచివాలయం లో విధులు నిర్వహించి ఇటీవల బదిలీపై వెళ్తున్న ఉద్యోగులకు ఘనంగా సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సర్పంచ్ పైడి సన్యాసి రావు పాల్గొని ఉద్యోగులను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భమగా వారి సేవలను కొనియాడారు. బదిలీపై వెళ్తున్న ప్రదేశంలో కూడా మరిన్ని సేవలు అందించి మరింత పేరు తెచ్చుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కూన సాయికుమార్ పైడి ఝాన్సీ రాణి పొన్నాడ అనురాధ భాగ్యశ్రీ ఆశా రత్నం రమణమ్మ భారతి పాల్గొన్నారు.

# బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలు

**జెండా ఆవిష్కరించి శుభాకాంక్షలు తెలిపిన ఎస్పీ తుషార్ దూడి**



**బాపట్ల ఆగస్టు 15 (ప్రజాజ్యోతి జిల్లా ప్రతినిధి)** బాపట్ల జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో శుక్రవారం 79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. జిల్లా ఎస్పీ తుషార్ దూడి ఐపీఎస్ జాతీయగీతాల నడుమ జెండా ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ప్రజలకు, పోలీస్ సిబ్బందికి శుభాకాంక్షలు తెలుపుతూ స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను స్మరించుకోవాలని, విధుల్లో క్రమశిక్షణ, అంకితభావం పాటించాలని సూచించారు. కార్యక్రమంలో విద్యార్థులు, పోలీస్ అధికారులు, సిబ్బందికి మిఠాయిలు అందజేశారు. ఏఓ బి.శ్రీనివాసరావు, సిసిఎస్ డిఎస్పి పి.జగదీష్ నాయక్, ఎఆర్ డిఎస్పీ పి.విజయసారది, ఎస్.బి ఇన్స్పెక్టర్ నారాయణ, ఆర్ఐలు షేక్ మౌలిద్దీన్, టి.శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పాతపట్నం ఆర్టీసీ బస్టాండ్ వద్ద మహిళలకు ఉచిత బస్సు ( స్త్రీ శక్తి ) పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ఎంజీఆర్ ..





**పాతపట్నం ఆగస్టు 15 ప్రజా జ్యోతి న్యూస్..** పాతపట్నం నియోజకవర్గం కేంద్రంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న " స్త్రీ శక్తి " పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కార్యక్రమాన్ని ఆర్టీసీ బస్టాండ్ వద్ద ప్రత్యేక పూజలు చేసిన అనంతరం జెండా ఊపి ప్రారంభించిన పాతపట్నం శాసనసభ్యులు మామిడి గోవిందరావు .ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సూపర్ సిక్స్ పథకాల అమలులో భాగంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు "స్త్రీ శక్తి" పథకాన్ని లాంఛనంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభిస్తున్న నేపథ్యంలో పాతపట్నం ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో జిల్లా యంత్రాంగం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయాన్ని అమలు చేయడం జరిగింది అని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మహిళా సంక్షేమం కోసం మరో కీలకమైన అడుగు వేసిందని, మహిళా సాధికారత లక్ష్యంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పించింది కూటమి ప్రభుత్వం అని అన్నారు.ఎన్నికల్లో ఇచ్చిన మరో హామీలు నెరవేర్చిన సీఎం నారా చంద్రబాబునాయుడు సారథ్యంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వమని కొనియాడారు .కూటమి ప్రభుత్వం మహిళలకు ప్రయాణభారం లేకుండా "స్త్రీ శక్తి" పథకాన్ని ప్రారంభించింది.ఈ సందర్భంగా ఉచిత బస్సు ప్రయాణాన్ని మహిళలు అందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రయాణికులను కోరారు. మహిళలకు జీరో టిక్కెట్ ఇచ్చి బస్సును లో మహిళలతో ప్రయాణించి మహిళా సాధికారిక కుటుంబం పట్టుబడి ఉందని తెలియజేశారు ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ఆర్టీసీ అధికారులు, మహిళలు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారు..

# శ్రీ శక్తి పథకాన్ని ప్రారంభించిన గుంతకల్లు శాసనసభ్యులు శ్రీ గుమ్మనూరు జయరాం



**గుంతకల్లు ఆగస్టు 15 (ప్రజాజ్యోతి):**రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి వర్యులు నారా చంద్రబాబునాయుడు ఎన్నికల ఇచ్చిన హామీలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పిస్తానని చెప్పడం జరిగింది.ఈ సందర్భంగా ఆగస్టు 15వ తేదీన గుంతకల్లు నియోజకవర్గం శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం మరియు ఆయన సోదరుడు గుమ్మనూరు నారాయణ స్వామి గుంతకల్లు పట్టణంలో ని ఆర్టిసి బస్టాండ్ నందు శ్రీ శక్తి పథకం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం పథకాన్ని ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మహిళలలతో కలిసి ఉచిత బస్సుకు హారతి పట్టి బస్సుని ప్రారంభించడం జరిగింది. ఎమ్మెల్యే మహిళలతో కలిసి బస్సులో ప్రయాణించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు సూపర్ సిక్స్ పథకాలలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం పథకాన్ని అమలు చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. ఇచ్చిన మాట ప్రకారం శుక్రవారం ఆగస్టు 15న మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం పథకం అమలు పరచడం జరిగింది.రాష్ట్ర వ్యాప్తంగా మహిళామణు లందరికీ ఈరోజు స్వాతంత్రం వచ్చిన రోజుగా ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం అభి వర్ణించడం జరిగింది,ఈ పథకం లో మహిళలు జిల్లాలో ఎక్కడినుండి ఎక్కడికైనా ఉచితం గా ప్రయాణించ వచ్చని ఈ పథకాన్ని రాష్ట్ర వ్యాప్తంగా మహిళలు అందరు ఉపయోగించుకోవచ్చని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తెలిపారు.ఈ కార్యక్రమంలో గుంతకల్లు పట్టణ మరియు మండల కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉత్తమ తహాసిల్దార్ గా సయ్యద్ మౌలానా ఫజిల్

## మంత్రి రామానాయుడు కలెక్టర్ నాగరాణి చేతుల మీదుగా ప్రశంసాపత్రం

## పోడూరు మండలంలో విధి నిర్వహణకు ఉత్తమ సేవలు, రెడ్ క్రాస్ సొసైటీకి రూ రెండు లక్షల విరాళం సేకరించిన తహాసిల్దార్ సయ్యద్

**ప్రజా జ్యోతి ( జిల్లా స్టాఫ్ రిపోర్టర్) న్యూస్, ఆగస్టు 15:** జిల్లా ఉత్తమ తహసీల్దారుగా సయ్యద్ మౌలానా ఫాజిల్ శుక్రవారం పురస్కారం అందుకున్నారు.79 వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా రాష్ట్ర జల వనరుల అభివృద్ధి శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి చేతులమీదుగా ఉత్తమ తహసిల్దార్ గా ప్రశంసా పత్రం అందుకున్నారు.విధి నిర్వహణలో ఉత్తమ సేవలందించినందుకు గాను మరియు రెడ్ క్రాస్ సొసైటీకి 2 లక్షలు విరాళాలు సేకరించినందుకుగాను ఉన్నత అధికారులు, ప్రభుత్వం గుర్తించి ఇచ్చిన పురస్కారానికి ఎప్పుడూ కృతజ్ఞుడను అన్నారు. గతంలో నర్సాపురం తహసిల్దారుగా 2 సార్లు, గత సంవత్సరం ఆగస్టు కు అల్లూరి సీతారామరాజు జిల్లా వీ. ఆర్. పురం తహసీల్దారుగా ఒకసారి పురస్కారాలు (అవార్డులు) అందుకొని సంతోషాన్నిస్తుంది అన్నారు.విధి నిర్వహణలో సహకరించిన నాపై అధికారులకు, సిబ్బందికి, వీఆర్వోలకు, ప్రజా ప్రతినిధులకు, పార్టీ నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నాను అన్నారు. ప్రజలకు సేవ చేయడం లభించిన పురస్కారం మరింత బాధ్యతలు పెంచిందన్నారు. ప్రతిరోజు ప్రజా సమస్యల పైన ప్రజలకు మేలు జరిగేలా చేస్తానని ఈ సందర్భంగా ఆయన మీడియాతో తెలిపారు.



# పేద విద్యార్థులకు విద్యను దూరం చేస్తున్న కేజీబీవి ప్రిన్సిపాల్

- మెరిట్ విద్యార్థుల సీట్లను , విద్యార్థులకు పెట్టాల్సిన తిండిలోనూ అవినీతి
- అవినీతిని ప్రశ్నించినందుకు లేనిపోని ఆరోపణలు తగదు
- అవినీతి ఆరోపణల మేరకే అధికారుల సమీక్షా సమావేశంలో విచారణ
- విచారణ చేపట్టమని ఆదేశించిన ఎమ్మెల్యే రవికుమార్ పై తప్పుడు ఆరోపణలు చేయడం మానుకోవాలి
- అవినీతి బయట పడగానే ఎమ్మెల్యే పై ఆరోపణలు గుర్తుకువచ్చాయా
- టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పేద విద్యార్థినుల కోసం ఎంతో ప్రతిష్టాత్మకంగా నడుపుతున్న కేజీబీవీ పాఠశాలల్లో ఒకటైన లోలుగు కేజీబీవీ పాఠశాలలో పేద మెరిట్ పిల్లలకు ఇవ్వాల్సిన సీట్లను అమ్ముకుంటూ భారీ అవినీతికి ప్రిన్సిపల్ సౌమ్య పాల్పడ్డారని టిడిపి మండల పార్టీ అధ్యక్షులు చిగిల పల్లి రామ్మోహన్,మాజీ ఎ .ఎం.సి చైర్మెన్ అన్నేపు రాము,జిల్లా పార్టీ కార్యదర్శి సీపాన శ్రీరంగ నాయకులు అన్నారు. మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద విద్యార్థులకు అందించే సీట్లను అమ్ముకుంటూ , విద్యార్థులకు పెట్టాల్సిన తిండి లోనూ అవినీతికి పాల్పడటాన్ని ప్రశ్నించినందుకు ప్రిన్సిపాల్ సౌమ్య తప్పుడు ఆరోపణలు చేస్తున్నారన్నారు. ప్రిన్సిపాల్ చేస్తున్న అవినీతి అక్రమాలపై వచ్చిన ఆరోపణలు మేరకే ఆమదాలవలస ఎమ్మెల్యే కూన రవికుమార్ రివ్యూ మీటింగ్ లో ప్రశ్నించి అధికారులు దృష్టికి తీసుకెళ్లి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని ఆదేశించారన్నారు. ఆదేశాల మేరకే విచారణ చేపట్టి చర్యలు తీసుకుంటే తప్పుడు ఆరోపణలకు దిగుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ప్రతిపక్ష నాయకులతో కలిసి పిల్లలకు విద్య చెప్పాల్సిన ఉపాధ్యాయురాలుగా ఉండాల్సింది పోయి వైసీపీ పార్టీ నాయకులతో కలిసి కుమ్మక్కైదళిత మహిళ కార్డును వాడుకొని రాజకీయ కుట్రలు చేస్తుందన్నారు.విచారణ తరువాతనే అధికారులు చర్యలు తీసుకున్న విషయాన్ని గుర్తు చేశారు. ఎమ్మెల్యే పై విచారణ ముందు లేని ఆరోపణలు విచారణ చేపట్టాక గుర్తుకు వచ్చాయా అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో కాలేపు శ్రీనివాస రావు ,తదితర నాయకులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఆర్థిక శాసనసభ వ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ చేతుల మీదుగా ఉత్తమ ప్రాసెసింగ్ అవార్డు అందుకున్న మెప్మా టిఎంసి' జి.కిరణ్



**గుంతకల్లు ఆగస్టు 15 (ప్రజా జ్యోతి):** 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించు కొని జాతీయ పర్వదినంగా సందర్భంగా రాష్ట్ర ఆర్థిక, శాసనసభ వ్యవహారాల మంత్రి పయ్యావుల కేశవ చేతుల మీదుగా ఉత్తమ ప్రాసెసింగ్ అవార్డు అందుకున్న మెప్మా టిఎంసి' జి.కిరణ్ కి మెప్మా సిబ్బంది,ఆర్ పి లు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గుంతకల్లు మున్సిపాలిటీ నందు ప్రభుత్వ ఆదేశాల మేరకు వాటిని సత్ఫలితంగా ఉపయోగించి సంఘ సభ్యుల డేటాను దిగ్విజయంగా ఎంటర్ చేపిస్తూ మెప్మా సెక్షన్ లో ఫీల్డ్ వర్క్ ను గుంతకల్లు మున్సిపాలిటీ నందు రిసోర్స్ పర్సన్ చేతుల మీదుగా దాదాపుగా 15 కు పైగే మొబైల్ యాప్ ప్రాసెసింగ్ లో ఉత్తమ ఫలితాలు సాధించి నటువంటి టిఎంసి కిరణ్ కి మా ప్రత్యేక ధన్యవాదములు గుంతకల్లుకి మంచి పేరు సంపాదించిన కిరణ్ రాబోయే కాలంలో అనేక బాధ్యతలు అధిరోహిస్తూ మరింత ముందుకు వెళ్లాలని ఆర్ పి లు కోరారు.

## 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న బీజేపీ మండల కన్వీనర్ గంప సుబ్బరాయుడు



**రామాపురం ఆగస్టు 15 ప్రజా జ్యోతి** రామాపురం మండలం నల్లగుట్టపల్లి గ్రామం బి సి కాలనీ ఎంపీపీ స్కూల్ కు గంప సుబ్బరాయుడు గారు ముఖ్యఅతిథిగా విచ్చేసి జాతీయ జెండాను ఆవిష్కరించి విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ దేవపట్ల నాగవేణి ,ప్రధానోపాధ్యాయులు ఆస్పత్రి నాయక్ గారు,దేవపట్ల శివ , ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారుద

# శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశాలలో పంద్రాగస్టు వేడుకలు





**అన్నమయ్య జిల్లా ఆగస్టు 15 ప్రజా జ్యోతి** అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి శ్రీ సాయి ఇంజినీరింగ్ కళాశాలలో శుక్రవారం నాడు 79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు ఈసందర్భంగా స్వాతంత్ర సమరయోధులైన మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటాలకు పూలమాలవేసి నమస్కరించారు .పంద్రాగస్టు వేడుకలలో భాగంగా కళాశాల ఆవరణలో కళాశాల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ ఎం. సుధాకర్ రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ వి. బాలాజీ జాతీయ పతాకాన్ని ఎగురవేశారు .ఈ సందర్భంగా డాక్టర్ ఎం.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూకళాశాల అధ్యాపకులకు ,విద్యార్థిని విద్యార్థులకు, సిబ్బందికి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ మహాత్మాగాంధీ, సుభాష్ చంద్రబోస్, భగత్సింగ్ ,ఝాన్సీ లక్ష్మీ బాయ్ వంటి ఎందరో ప్రాణత్యాగమే నేడు స్వేచ్ఛా వాయువుల స్వతంత్ర భారతదేశం అని అభిప్రాయపడ్డారు . స్వాతంత్ర్యానంతరం భారత దేశం విద్య, వైద్య, వ్యవసాయ, శాస్త్ర, సాంకేతిక మరియు అంతరిక్ష పరిశోధనలలో ప్రపంచంలోనే అగ్రస్థానానికి చేరుకుని పేదరికం, నిరక్షరాస్యత గణనీయంగా తగ్గి ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగుపడి తద్వారా ఆర్థిక అసమానతలు తొలగాయాని పేర్కొన్నారు . ప్రతి విద్యార్థి బాధ్యతలను స్వీకరించి అనుకున్న లక్ష్యాన్ని సాధించి ఉన్నత స్థానాలను అధిరోహించాలని తద్వారా ప్రతి కుటుంబం ఆర్థికంగా బలపడుతోందని తెలిపారు . పంద్రాగస్టు వేడుకల సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీలు యందు ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు జ్ఞాపికలను మరియు ప్రశంస పత్రాలను బహుకరించారు. స్వాతంత్ర దినోత్సవ కార్యక్రమంలో విద్యార్థినీ విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలను, విన్యాసాలను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ వి. వెంకటరమణ వివిధ విభాగాధిపతులు అధ్యాపకులు మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాల ఏకరి రాష్ట్ర చైర్మన్ కందూరి నాగేశ్వర నాయుడుని మర్యాదపూర్వకంగా కలిసిన :

టిడిపి మండల2 క్లస్టర్ ఇన్చార్జి కసినేని మహేంద్ర నాయుడు



**అన్నమయ్య జిల్లా ఆగస్టు 15 ప్రజా జ్యోతి** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పాల ఏకరి చైర్మన్ గా కందూరి నాగేశ్వర నాయుడు ని నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడంతో ఆయన నివాసంలో కసినేని మహేంద్ర నాయుడు మర్యాదపూర్వకంగా కలిసి దుశ్శాలతో సన్మానించి, స్వీట్స్ తినిపించి శుభాకాంక్షలు తెలియజేశారు. భవిష్యత్ కార్యచరణపై ఆయనతో మాట్లాడారు. ఆయన మాట్లాడుతూ నాగేశ్వర నాయుడు గారు పార్టీ ఆవిర్భావం నుంచి తెలుగుదేశం పార్టీలో, పార్టీ ఆదేశాల మేరకు పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటూ కార్యకర్తలకు భరోసాగా ఉన్నారని ఇలాంటి వారికి అవకాశం కల్పించడం ఆనందకరమైన విషమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాధవరం గ్రామ నాయకులు కసినేని వీరమల్లు నాయుడు, ముడి మనోహర్ నాయుడు, ఐటిడిపి బాబు, ఎర్రి మనోహర్ నాయుడు , నవీన్ కుమార్, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు...

# దేశం మనదే -జెండా మనదే

ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు







**(ప్రజా జ్యోతి న్యూస్) ఆగస్టు 15 వెల్దుర్తి** మండలంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినారు పోలీస్ స్టేషన్లో ఎస్సై అశోక్ కుమార్ మువ్వన్నెల జెండా ఎగురవేశారు. తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ చంద్రశేఖర్ వర్మ జండా ఎగరవేశారు ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో సువాసనమ్మ. జెడ్పిటిసి దాదె పోగు సుంకన్న జెండా ఎగరవేశారు సిఐ కార్యాలయంలో సిఐ జెండా ఎగరేశారు ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వ కార్యాలయాలలో "మువ్వన్నెల జెండా రెపరెపలాడినది " స్వతంత్రం కోసం పోరాడి ఎందరో మహానుభావులు ప్రాణాలర్పించి దేశానికి స్వతంత్రం తెచ్చారు అలాంటి స్వతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతి ఇంటి మీద జెండా ఎగురవేయాలి ప్రతి ప్రభుత్వ ఆఫీసులో ప్రైవేట్ సంస్థలో జెండా ఎగరవేయాలి. మనకు స్వతంత్రం వచ్చినది మనం స్వతంత్ర దినోత్సవాన్ని జరుపుకోవాలి అది అన్ని మతాలు అన్ని కులాలు మన దేశ మువ్వన్నెల జెండాకు విలువనిచ్చి అందరూ జెండా ఎగరవేయాలి. అదే దేశ పౌరుని బాధ్యత "దేశం మనదే' తేజం మనదే, ఎగురుతున్న జెండా మనదే" నీతి మనదే -నిజాయితీ మనదే " ప్రజల అండదండ మనదే మనకు ఎన్ని విభేదాలున్న ఎన్ని తేడాలున్న "దేశమంటే ఏకమవుదాం " ఇదే మన భారత జాతి ఐక్యత ప్రతి గ్రామంలో జెండా రేపరెపలాడినది. శ్రీ శారద విద్యానికేతనన్ లో శ్రీ విద్యానికేతన్ లో మొదలగు ప్రవేట్ పాఠశాలలో జెండా ఎగురవేశారు వివిధ వేషధారణలో పిల్లలు అలరించారు. ర్యాలీగా పాత బస్టాండ్ కి వెళ్లి తెలుగు తల్లి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు

## వినాయక విగ్రహాలు పెట్టే వారు వెల్దుర్తి పోలీస్ స్టేషన్ కు హాజరు కావాలి.



**(ప్రజా జ్యోతి న్యూస్) ఆగస్టు 15** వెల్దుర్తిలో వినాయక చవితి జరగబోయే సందర్భంగా విష్ కమిటీ సమావేశానికి శనివారం ఉదయం 11 గంటలకు వెల్దుర్తి ఎస్సై జి.అశోక్ గారిని పోలీసు స్టేషన్ లో మీటింగ్ ఉన్నది కావున వెల్దుర్తి టౌన్ లో విగ్రహాలు పెట్టే ప్రతి ఒక్కరు మరియు గ్రామ పెద్దలు అందరూ కలిసి హాజరు కావాలని వెల్దుర్తి ఎస్ఐ తెలియజేశారు

# బ్రిటిష్ బానిస సంకెళ్లు నుంచి విముక్తి చేసిన ఎంతోమంది మహానుభావుల త్యాగానికి ప్రతీక మన దేశ స్వాతంత్ర్యం

79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి గాజుల ఖాదర్బాషా గారు

దేశ స్వాతంత్రం కోసం తమ రక్తాన్ని సర్వస్వాన్ని ధారపో సిన మహనీయులను దేశంలోని ప్రతి ఒక్కరు స్మరించుకోవాలి

గాజుల ఖాదర్ బాషాతెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు



**రాయచోటి ఆగస్టు 15 ప్రజా జ్యోతి** మన దేశం కోసం ప్రాణాలు అర్పించిన మహనీయులను స్మరించుకుంటూ వాళ్ల త్యాగాల వల్ల మనం ఈరోజు స్వేచ్ఛగా జీవిస్తున్నామని గాజుల ఖాదర్బాషా పేర్కొన్నారు శుక్రవారం నాడు ఆయన స్థానిక డైట్ పాఠశాల నందు ముఖ్యఅతిథిగా పాల్గొని 79వ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాణ త్యాగం చేసిన మహానుభావుల త్యాగాలను స్మరించుకుంటూ ప్రతి పౌరుడు దేశ అభివృద్ధి ఐక్యత శాంతి కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు మనమందరం ఏకతా భావంతో ముందుకు సాగితేనే నిజమైన స్వాతంత్రం సార్థకం అవుతుందని చెప్పారు దేశభక్తి అంటే కేవలం మాటల్లో కాదు మన మనసుల్లోనూ నిజాయితీగా క్రమశిక్షణతో పరస్పర గౌరవంతో కొనసాగడమే అని తెలిపారు అటువంటి త్యాగమూర్తుల అడుగుజాడలలో గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు మరియు మన విద్య విలువలు తెలిసిన నాయకుడు మంత్రివర్యులు శ్రీ నారా లోకేష్ బాబు గారు అని మరియు మంత్రివర్యులు మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి గారు ప్రజాసేవ తన రాజకీయ యాత్ర అని వెళుతున్నారని కొనియాడారు విద్యార్థులు బాగా చదువుకోవాలన్నదే మంత్రివర్యులు నారా లోకేష్ బాబు గారి ఆశయమని విద్యార్థుల భావితరాలకు బంగారు భవిష్యత్తు అని తెలిపారు వైసిపి ఐదేళ్ల చీకటి పాలనలో మన రాష్ట్రం పూర్తిగా మాడి మసి అయిపోయిందని ఎన్ని కష్టాలున్నా కూడా గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు అన్నియు తన కష్టంగా భావించి నిరంతరం ప్రజా సేవకునిగా కష్టపడుతున్నారు అని తెలిపారు ఈ కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ ఉబేద్ జిల్లా అధికార ప్రతినిధి వ టన్ ని సార్ రఫీ తెలుగుదేశం పార్టీ యువ నాయకులు తబ్రేజ్ రోఫా అమీర్ పెంచలయ్య మరియు అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు

## స్వాతంత్ర్య ఫలాలు అందరికీ అందాలి కేరళ గౌతమ్ స్కూల్ యాజమాన్యం

**79వ స్వాతంత్ర్య దినోత్సవశుభాకాంక్షలు తెలిపిన గౌతమ్ స్కూల్ యాజమాన్యం మద్దిరేవుల రవి కుమార్ రెడ్డి**



**రామాపురం ఆగస్టు 15 ప్రజా జ్యోతి** రాయచోటి నియోజకవర్గం అన్నమయ్య జిల్లా రామాపురం మండలం రామాపురం లో గౌతమ్ స్కూల్ ఆధ్వర్యంలో వైభంగా స్వాతంత్ర దినోత్సవం కార్యక్రమం అత్యంత వైభవంగా గౌతమ్ కేరళ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఎస్ షఫీ మద్దిరేవులరవికుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ ఒక కార్యక్రమాన్ని జయప్రదం చేయడం జరిగింది పిల్లల వేషధారణ చూడడానికి ప్రజలు పలు గ్రామాల నుంచి తరలివచ్చారు గ్రామ నాయకులు సహకారంతో అడుగుజాడల్లో ప్రతి ఒక్కరమూ నడచి దేశాభివృద్ధికి కృషి చేద్దామని పిలుపునిచ్చారు. వీరుల ప్రాణ త్యాగాలతో నిర్మించబడిన మన భారత దేశం మహోజ్వలంగా ఎదగాలని ఆయన ఆకాంక్షించారు. అన్నమయ్య జిల్లా కేంద్రమైన రామాపురం మండలంలో వరుసగా ఏడాది స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుగుచుండడం తక్కువ కాలంలోనే తదితర అభివృద్ధి కార్యక్రమాలు రూపుదిద్దుకుని, స్వాతంత్ర్య వేడుకలు చక్కగా నిర్వహించాలన్న తన కల కొనసాగుతుండడం చాలాసంతోషదాయక మన్నారు. స్వాతంత్ర్య ఫలాలుఅందరికీ దక్కి,సామాజిక పరంగానూ, విద్యాపరంగాను అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. గాంధీజీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం కోసం కేరళ గౌతమ్ స్కూల్ స్టాఫ్ అందరు పాల్గొని జయప్రదం చేయడం జరిగింది.

# ఎందరో మహనీయుల త్యాగ ఫలితమే నేటి స్వతంత్ర దినోత్సవం వేడుకలు

బీరం శ్రీధర్ రెడ్డి అంతర్జాతీయ పాఠశాల

**లక్కిరెడ్డిపల్లి. ఆగస్టు 15 (ప్రజా జ్యోతి)** పురస్కరించుకొని పాఠశాల ప్రాంగణంలో వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీరం శ్రీధర్ రెడ్డి విద్యాసంస్థల కరస్పాండెంట్ సుబ్బారెడ్డి ,చైర్ పర్సన్ సరస్వతమ్మ , డైరెక్టర్ స్వాతిశ్రీకాంత్ ప్రిన్సిపల్ శ్వేతా హాజరయ్యారు. పాఠశాల ప్రాంగణమంతా కోలాహలంగా మారింది. మొదటగా కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించి అమరవీరులకు తమ నివాళులను అర్పించారు. రెపరెపలాడే మువ్వన్నెల జెండాను పాఠశాల ప్రాంగణంలో ఎగరవేసి దేశభక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా కరెస్పాండెంట్ సుబ్బారెడ్డి చైర్ పర్సన్ సరస్వతమ్మ స్వాతంత్ర సమరయోధుల వీర గాధలను విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులందరూ దేశభక్తిని పెంపొందించి వివిధ రకాల నృత్యాలతో విద్యార్థులను అలరించారు. స్వాతంత్ర దినోత్సవం యొక్క ప్రాముఖ్యతను ఆరోజు చేయవలసిన విధివిధులను, దేశ స్వాతంత్రం కోసం తమ ప్రాణాలను అర్పించిన ఎందరో వీరుల త్యాగాలను, వారి జీవితాల నుంచి నేర్చుకోదగిన అంశాలను వాటిని మన నిత్య జీవితంలో ఏ విధముగా అన్వయించుకొని, మనం ఎలా ఎదగాలి అన్న విషయాలను స్వాతి, శ్రీకాంత్ విద్యార్థులకు వివరించారు. దేశాన్ని ప్రగతి బాటలో నడిపించాలి అంటే విద్యార్థులే మూల స్తంభాలు అని, విద్యార్థులు దేశం పట్ల కలిగి ఉండవలసిన భావనలను, దేశాభివృద్ధిలో వారు చేయవలసిన కృషిని ప్రిన్సిపల్ శ్వేతా విద్యార్థులకు వివరించారు. విద్యార్థులందరూ వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు. పాఠశాలలో నిర్వహించిన వివిధ కార్యక్రమాల్లో విజేతలగా నిలిచిన వారికి బహుమతులను అందజేశారు.



పాఠశాల ప్రాంగణమంతా జాతీయ భావంతో వికసించి, విద్యార్థుల ముఖాలు చిరునవ్వులతో విరిసాయి. చివరగా జాతీయగీతంతో కార్యక్రమం ముగిసింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# భారత రాజ్యాంగ అవగాహన వేదిక ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**గుంతకల్లు ఆగస్టు 15 (ప్రజా జ్యోతి):** 79వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలను శుక్రవారం పట్టణంలోని అంబేద్కర్ నగర్ లో ఉన్నటువంటి అంబేద్కర్ వేల్యూ ఎడ్యుకేషన్ లైబ్రరీ నందు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ వేడుకల్లో గుంతకల్లు పట్టన డిప్యూటీ తాసిల్దారు సుబ్బలక్ష్మి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.అనంతరం డిప్యూటీ తాసిల్దార్ సుబ్బలక్ష్మి మాట్లాడుతూ 200 సంవత్సరాల కు పైగా బ్రిటిష్ వారు పరిపాలించిన వారి చేతుల్లో నుంచి బానిస సంకెల్లో తెంచుకోవడానికి అనేకమంది సాయత పోరాటాలు అనేక రకాలుగా చేసి మనల్ని విముక్తి చేసి భారతదేశాన్ని స్వేచ్ఛ వాయువులు పిలుచుకునేలా చేసినందుకే మనము ఈరోజు సగర్వంగా తిరుగుతూ సగర్వం గా బతుకుతున్నాం. బానిసల సంకెళ్లు తెంచి విముక్తిని చేసి మనకు స్వేచ్ఛ అందించిన స్వాతంత్ర సమరయోధులను ఎల్లవేళలా గుర్తించుకోవాలని ఆమె కొనియాడారు.అనంత రం భారత రాజ్యాంగ అవగాహన వేదిక మహిళా విభాగ అధ్యక్షురాలు జింకల సరస్వతి మాట్లాడుతూ స్వాతంత్ర సమరయోధుల ఒక్కొక్కరి త్యాగం ఒక్కొక్క రకంగా దేశానికి అర్పించారని వారి గురించి వివరించడం జరిగింది.అనంతరం దళిత ఐక్యవేదిక అధ్యక్షులు ఎల్లిపాయల.ఆనంద్ మాట్లాడుతూ స్వాతంత్రం భారతదేశం కోసం ఎందరో స్వాతంత్ర సమరయోధులు తమ ప్రాణాలను అర్పించి, భారతదేశాన్ని బ్రిటిష్ పాలన నుంచి విముక్తి కలిగించిన మహనీయులను స్మరించు కుంటూ జాతీయ సమైక్యత కోసం కలిసికట్టుగా నడవాలని అన్నారు. అనేది ప్రజలకు వచ్చింది కాబట్టి ఇటువంటి జాతీయ కార్యక్రమాలలో ప్రజల్ని భాగస్వాములు చేసి కార్యక్రమాలు పెద్ద ఎత్తున జరగాలని అన్నారు. అనంతరం మహిళా సభ్యులు వెంకటలక్ష్మి షాజాదీ బేగం డిప్యూటీ తాసిల్దార్ సుబ్బలక్ష్మి కి శాలువా కప్పి సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమానికి బ్రేవ్ ప్రతినిధులు ఐవాల చంద్రశేఖర్, చౌక్కా సునీల్ కుమార్, ప్రచార కార్యకర్త జింకల వేణుగోపాల్. అంపయ్య కాలనీ అభయ ఆంజనేయస్వామి దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షులు దేవాలయ అనుభవంశిక ధర్మకర్త అయినటువంటి బట్నపాడు శ్రీనివాసులు. నవ్యాంధ్ర టైలర్ అసోసియేషన్ రాష్ట్ర సహాయ కార్యదర్శి బట్నపాడు రామాంజనేయులు,పెద్ద నాగరాజు, తలారీ.ఆనంద్ రాజు కాలనీ ప్రజలు పాల్గొనడం జరిగింది.



# మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం (స్త్రీ శక్తి) హామీ అమలుకు శ్రీకారం

**తల్లికి వందనం, దీపం-2 తర్వాత మహిళలకు మూడో పథకం అమలు**

**రాష్ట్ర రవాణా, యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్**

**ప్రయాణికులకు ఇబ్బందులు కలిగించవద్దు**

**ఆర్టీసీ అధికారులను సూచించిన జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి**






**రాయచోటి, ఆగస్టు 15 ప్రజా జ్యోతి** "సూపర్ సిక్స్" హామీల్లో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం (స్త్రీ శక్తి) హామీ అమలుకు ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ అన్నారు. శుక్రవారం రాయచోటి బస్టాండ్ ప్రాంగణంలో మంత్రి జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్ లతో కలిసి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ కార్యక్రమాన్ని జ్యోతి వెలిగించి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీల్లో భాగంగా మహిళలకు ఉచిత ప్రయాణ కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి లాంఛనంగా ప్రారంభించారన్నారు. పల్లె వెలుగు, అల్ట్రా పల్లె వెలుగు, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్‌ప్రెస్, ఎక్స్‌ప్రెస్ బస్సుల్లో.. ఆధార్, రేషన్ కార్డు, ఓటర్ ఐడీలలో ఏదో ఒకటి చూపించి కండక్టర్ జారీ చేసే జీరో ఫేర్ టికెట్‌తో ప్రయాణించవచ్చున్నారు. ఆర్టీసీలోని మొత్తం 8,458 బస్సుల్లో మహిళలు, యువతులు రాష్ట్రవ్యాప్తంగా ప్రయాణం చేయవచ్చని మంత్రి తెలిపారు. మహిళలు ప్రయాణాలకు అయ్యే ఖర్చును ఇతరత్రా ఉపయోగాలకు వినియోగించుకోవచ్చున్నారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న బస్సులతో మొదలు పెట్టి, అవసరం మేరకు భవిష్యత్తులో పల్లె వెలుగు కొత్త ఎసి బస్సుల్లో కూడా ప్రయాణించేందుకు వీలుగా ముఖ్యమంత్రి ఆలోచిస్తున్నట్లు మంత్రి తెలిపారు. గత సంవత్సర కాలంలో ఇచ్చిన హామీల మేరకు ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ వస్తున్నామన్నారు. విద్యార్థుల తల్లులకు తల్లికి వందనంతో పాటు దీపం-2లో భాగంగా ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేసిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి దేనని తెలిపారు. ప్రభుత్వం మహిళల పక్షపాతి అని మహిళలు రథసారదులుగా ఉండాలన్న ఉద్దేశంతో మహిళల అభివృద్ధి కోసమే అనేక పథకాలు ప్రవేశ పెట్టడం జరుగుతోందన్నారు. ఎవరిపై ఆధారపడకుండా డ్వాక్రా సంఘాల మహిళలను బలోపేతం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఆనాడే నిర్ణయం తీసుకొని ఆర్థిక స్వాలంబన కల్పించారన్నారు. నెల నెలా 4,000 రూపాయలు పెన్షన్ మంజూరు చేసి నిరుపేదలకు మెరుగైన జీవనోపాదులు కల్పించామన్నారు. మహిళలకై ఉద్దేశించిన పథకాలను సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలని మంత్రి మహిళలను కోరారు. అనంతరం మంత్రి బస్సులకు పూజాది కార్యక్రమంలో పాల్గొని జెండా ఊపి ఉచిత బస్సు ప్రయాణ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మహిళలకు జీరో టికెట్ ఇచ్చి మహిళా మణులకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించి ర్యాలీగా బంగ్లా సర్కిల్ వరకు నడుచుకుంటూ వచ్చి బస్సులను కదిరి, కడప తదితర ప్రాంతాలకు ప్రయాణింప చేశారు.జిల్లా కలెక్టర్ శ్రీధర్ చామకూరి, మాట్లాడుతూ ఉచిత ప్రయాణ స్త్రీ శక్తి పథకాన్ని సమర్థవంతంగా అమలు చేసేందుకు పెద్ద ఎత్తున కృషి చేసిందన్నారు.ఈ పథక అమలు కోసం ఏడాదికి రూ.1,942 కోట్ల భారాన్ని ప్రభుత్వమే భరించనుందన్నారు. ప్రయాణికులకు ఏ విధమైన ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని ఆర్టీసీ అధికారులను సూచించారు. మహిళా ప్రయాణికుల పట్ల సంస్థ ఉద్యోగులు మర్యాద పూర్వకంగా నడుచుకోవాలన్నారు. జిల్లాలో ఎక్కడా ఏవిధమైన ఫిర్యాదులు రాకూడదని స్పష్టం చేశారు. ఆర్టీసీ సిబ్బందితో సమావేశాలు నిర్వహించి, జాగ్రత్తగా విధులు నిర్వహించేలా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చంద్రశేఖర్, డిపో మేనేజర్ రాము తదితరులు పాల్గొన్నారు.

# గాంధీనగర్ సచివాలయంలో 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**బద్వేల్ ఆగస్టు 15 (ప్రజా జ్యోతి న్యూస్)** స్థానిక పురపాలక సంఘము పరిధిలోని గాంధీనగర్ సచివాలయంలో 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బద్వేల్ నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు మాచుపల్లి లక్ష్మీదేవి హాజరయ్యారు. అనంతరం జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంతో మంది స్వాతంత్ర సమర యోధుల పోరాట ఫలితంగా మనకు స్వాతంత్రం వచ్చిందన్నారు స్వాతంత్ర పోరాటం లో సుభాష్ చంద్రబోస్, మహాత్మా గాంధీ, ఝాన్సీ లక్ష్మీ బాయి ఇలా ఎంతో మంది పోరాట,త్యాగాల ఫలితమే మన స్వాతంత్రం అని తెలిపారు భారత దేశంను నలు వైపులా శత్రు దేశాల నుండి మనలని కంటికి రెప్పల కాపాడుకునే సైనికుల త్యాగం కూడా వెలకట్టలేనిదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది, టిడిపి నాయకులు నబి సాహెబ్, సుభాన్, ఫకీరయ్య, కొండయ్య, ముక్తాదీర్, సిద్దు తదితరులు పాల్గొన్నారు.



## రైల్వే ఫేవరెట్ గ్రౌండ్లో ఘనంగా 79వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల



**గుంతకల్లు ఆగస్టు 15 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు రైల్వే జిల్లా పోలీస్ పరిధిలోని పెరేడ్ గ్రౌండ్‌లో 79వ స్వతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాహుల్ మీనా, ఐపీఎస్ విచ్చేసి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు.ఈ వేడుకలులో పోలీస్ విభాగం లో విశిష్ట సేవలు అందించిన వారికి రాష్ట్ర ప్రభుత్వం నుండి 14 సేవా మరియు ఉత్తమ సేవా పథకాలను ప్రదానం చేయడం జరిగింది.అదనంగా, ఈ సంవత్సరంలో విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన వందమంది సిబ్బందికి ముఖ్య అతిథి ప్రశంస పత్రాలు అందజేశారు. వేడుకల్లో గుంతకల్లు రైల్వే డీఎస్పీ వాసు ఆచారి,సర్కిల్ ఇన్‌స్పెక్టర్లు,రిజర్వ్ ఇన్‌స్పెక్టర్, సబ్ ఇన్‌స్పెక్టర్లు, రిజర్వ్ సబ్ ఇన్‌స్పెక్టర్లు,అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్, పరిపాలనా సిబ్బంది, మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కలెక్టర్ చేతుల మీదుగా ప్రశంస పత్రం అందుకున్న అనంతగిరి పోలీస్ స్టేషన్ కానిస్టేబుల్ కోర్రాడొంబు.



**అనంతగిరి మండలం. ఆగస్టు 15. ప్రజా జ్యోతి న్యూస్ రిపోర్టర్ శంకర్.** పోలీస్ శాఖలోవిధి నిర్వహణలో అంకితభావంతో పనిచేసిన వారిని గుర్తించి ప్రశంస పత్రాలు అందజేయడం ఆనందం ఆనందించ దగ్గవిషయం. అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరిమండలం. అనంతగిరి పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గావిధులు నిర్వహిస్తున్న కోర్రాడొంబుకు 79.వ స్వతంత్ర దినోత్సవం ను పురస్కరించుకొని కానిస్టేబుల్ సేవలనుగుర్తించి అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ శుక్రవారం నాడు జిల్లా కేంద్రంలో ప్రశంస పత్రం అందజేశారు. జిల్లా ఎస్పీ.పోలీస్ శాఖ అధికారులు పాల్గొన్నారు. కానిస్టేబుల్ డొంబు . ప్రజాజ్యోతితోమాట్లాడుతూ కలెక్టర్ చేతులమీదుగాప్రశంస పత్రం పొందడం చాలా ఆనందంగా ఉందని నా సేవలను గుర్తించి ప్రశంస పత్రం అందించిన జిల్లా కలెక్టర్కు. జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలిపారు.

## హౌసింగ్ ఏఈకి ప్రశంస పత్రం



**వీరబల్లి ఆగస్టు 15 ప్రజా జ్యోతి** వీరబల్లి మండలంలో హౌసింగ్ ఏఈ గా పనిచేస్తున్న వెంకటేశ్వర్లకు శుక్రవారం జరిగిన స్వాతంత్ర వేడుకలు సందర్భంగా రాష్ట్ర రవాణా శాఖ మరియు క్రీడల శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చేతుల మీదుగా ఆయన ప్రశంస పత్రాన్ని అందుకున్నారు ఈయన మండలంలో ప్రజలకు చేసిన తన విధి నిర్వహణలో సక్రమంగా నిర్వహిస్తూ తన సేవలను ప్రజలకు అందించినందుకు గుర్తింపుగా ఈ ప్రశంసా పత్రాన్నిఅందజేసినట్లు అధికారులు తెలిపారు.

## సుండుపల్లి ఎస్ఐకి మంత్రి చేతుల మీదుగా ప్రశంసా పత్రం



**అన్నమయ్య జిల్లా ఆగస్టు 15 ప్రజా జ్యోతి** స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఉత్తమ సేవలందించిన అధికారులకు ప్రశంసా పత్రాలు అందజేస్తారు అందులో భాగంగానే సుండుపల్లి ఎస్ఐ ముత్యాల శ్రీనివాసులకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి రాంప్రసాద్ రెడ్డి జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు చేతుల మీదుగా ఎస్ఐ ప్రశంసా పత్రాన్ని అందుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారుల చేత ప్రశంసా పత్రం అందుకోవడం సంతోషంగా ఉందని దీంతో బాధ్యత మరింత పెరిగిందని వృత్తిరీత్యా ప్రజలకు సేవలు అందిస్తానని తెలిపారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com